జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం, 20 మార్చి 2025 | సంపుటి: 18 | సంచిక: 12 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఫాల్గుణ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:29 AM , సూర్యాస్తమయం : 06:30 PM. దిన ఆనందాది యోగము : ధాత్రి యోగము, ఫలితము: కార్యజయం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## అనర్హులకే బీపీఎల్ ప్రయోజనాలు

- రేషన్‌కార్డు పాపులారిటీ కార్డుగా మారింది
- సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,మార్చి19(ప్రజాజ్యోతి): రేషన్ కార్డుల అంశంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. రేషన్ కార్డు పాపులారిటీ

మిగతా1 2లో..

## మరోమారు భారీగా పెరిగిన బంగారం ధర

**92వేల మార్క్‌కు చేరుకున్న తులం బంగారం**

న్యూఢిల్లీ,మార్చి19(ప్రజాజ్యోతి): దేశీయంగా బంగారం ధరలు అడ్డూ అదుపు లేకుండా పెరుగుతూనే ఉన్నాయి. అంతర్జాతీయంగా నెలకొన్న భారీ డిమాండ్ కారణంగా ఇటీవల రూ.90 వేల మార్కు దాటేసిన పసిడి.. తాజాగా దేశ రాజధాని దిల్లీలో రూ.92 వేల మార్కుకు చేరువైంది.

మిగతా 2లో..



# 3,04,965 కోట్ల బడ్జెట్

## తలసరి ఆదాయం రూ.3,79,751 కోట్లు

## రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు

## మూల వ్యయం రూ.36,504 కోట్లు

## బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి భట్టి

హైదరాబాద్,మార్చి19(ప్రజాజ్యోతి): 2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. మొత్తం రూ. 3,04,965 కోట్లతో బడ్జెట్‌ను రూపొందించారు. అలాగే 2024-25 తెలంగాణ తలసరి ఆదాయం రూ.3,79,751 కోట్లు కాగా.. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లుగా ఉంది. మూల వ్యయం రూ.36,504 కోట్లుగా ఉంది. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాది ఫిబ్రవరిలో తొలిసారిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. అయితే ఈ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసింది. అన్ని సంక్షేమమే తమ ధ్యేయంగా ముందుకు సాగింది. రాష్ట్రంలో రైతులకే కాకుండా ఇతర రంగాల వారికి కూడా అధిక బడ్జెట్‌ను కేటాయించినట్లు ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క

మిగతా 2లో..

## పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం

- ఆరు గ్యారెంటీలు లక్ష్యంగా బడ్జెట్
- అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టితో కేటాయింపులు
- బడ్జెట్ మొత్తంగా రూ.3,04,965 కోట్లు
- మూలధన వ్యయం రూ.36,504 కోట్లు
- రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు
- మహాలక్ష్మి పథకం కింద రూ.5,005 కోట్లు
- మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు
- మద్యం ఆదాయంతోనే చక్కబెట్టే యత్నాలు
- రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన భట్టి విక్రమార్క

హైదరాబాద్,మార్చి19(ప్రజాజ్యోతి): ఆరు గ్యారెంటీలకు భారీగా కేటాయింపులు చేస్తూనే....అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా భట్టి బడ్జెట్‌ను వండి వార్చారు. ఆయా రంగాలకు ఉన్నంతలో కేటాయింపులు చేశారు. ప్రధానంగా కేటాయింపుల్లో మహిళలకు పెద్దపీట వేశారు. రాష్ట్రాన్ని అగ్రగా మిగా నిలిపేందుకు మెగా మాస్టర్ ప్లాన్ 2050 రూపొందించాం. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా కార్యాచరణ చేపడుతున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించాలనుకుంటున్న ఫ్యూచర్ సిటీకి మాత్రం కేవలం వంద కోట్లే కేటాయిచడం విశేషం. దీంతో ఎలా ముందుకు పోతారో చెప్పలేక పోయారు. ఇకపోతే ఆదాయంలో ప్రధాన వనరు మద్యం అమ్మకాలే కావడం విశేషం. తెలంగాణ బడ్జెట్ రూ.3,04,965 కోట్లు- కాగా.. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు- ఉందన్నారు. ఇక, మూలధన

మిగతా 2లో..



## ఢిల్లీకి మూటలు మోసేలా బడ్జెట్

- నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయింది
- అంకెలు ఎందుకు ఆగమయ్యాయో చెప్పు?
- బడ్జెట్‌పై ఘాటు విమర్శలు చేసిన కేటీఆర్
- అబద్దాలతో నిండిన బడ్జెట్
- వాస్తవ విరుద్ధంగా కేటాయింపులు
- మాజీమంత్రి హరీష్‌రావు విమర్శలు

హైదరాబాద్,మార్చి19(ప్రజాజ్యోతి): ఒక్క మాటలో ఈ బడ్జెట్ గురించి చెప్పాలంటే.. ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్‌లా ఉందని అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు గుప్పించారు. నీ తెలివి తక్కువ తనం వల్ల,

మిగతా 2లో..

## పెనంలో నుంచి పొయ్యిలో పడ్డ జనం

- బడ్జెట్ ఆరు గ్యారెంటీలను విస్మరించింది
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు
- బడ్జెట్ పేరుతో ప్రజలను దారుణంగా మోసం
- పొంతన లేని కేటాయింపులతో గారడీ
- 6 గ్యారంటీలకు పాతరేసేలా బడ్జెట్ రూపం
- కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు



హైదరాబాద్,మార్చి19(ప్రజాజ్యోతి): అట్టహాసంగా ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలుపై ప్రజలు ఆశలు వదులుకునేలా పద్దుల రూపకల్పన జరిగిందని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్‌పై కిషన్‌రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంకెల

మిగతా 2లో..

## ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం

- సీఎం రేవంత్‌ను సన్మానించిన మాదిగ సంఘాలు
- సుప్రీంతీర్పును తొలిసారిగా అమలు చేసిన తెలంగాణ
- సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,మార్చి19(ప్రజాజ్యోతి): ఎస్సీ ఉపకులాల వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపిన నేపథ్యంలో అసెంబ్లీ కమిటీ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఎస్సీ సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపాయి. వర్గీకరణ పోరాటంలో అమరులైన వారికి నివాళిగా 2 నిముషాలు మౌనం పాటించారు సీఎం, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు. పెద్ద సంఖ్యలో తరలివచ్చి ముఖ్యమంత్రికి మాదిగ సంఘాల నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు చేసినందుకు అసెంబ్లీ కమిటీ హాల్ లో సీఎం రేవంత్ కి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. నన్ను ఒక్కడినే కాదు.. రాహుల్ గాంధీని... కేబినెట్ ని అభినందించాలి.. రాహుల్ గాంధీ నేనున్న అని చెప్పడంతో ధైర్యం వచ్చింది.. దామోదర రాజనర్సింహ కేబినెట్ సబ్ కమిటీ- ఛైర్మన్ తీసుకో అంటే నాకు వద్దు అన్నారు.. నా పనే నేను ఎక్కువ చేసుకున్న అనుకుంటారు అని వద్దన్నారు.. 199 పేజీల విశ్లేషణ ఇచ్చారు కమిషన్ ఛైర్మన్. ఇప్పటి వరకు ఉద్యోగాలు రాని.. వర్గాలను కూడా గుర్తించాం.. ఇప్పుడు తొమ్మిది కాదు..పావు తక్కువ పది మీ రిజర్వేషన్. ఇది ఎవరికి వ్యతిరేకం కాదు.. మీకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడం.. నేను ఉన్న కాబట్టి వేగంగా సుప్రీం కోర్టు తీర్పు అమలు చేశా.. నాకు మొదటి నుండి మాదిగ పిల్లలే నా వెంట ఉన్నారని అన్నారు. మీకు సహనం ఎక్కువ.. పదేళ్లు వేచి చూశారు.. నాకు అవకాశం ఇచ్చారు.. సుప్రీం కోర్టులో కేసులు వాయిదా పడుతున్నాయి.. అందుకే నేనే మంచి అడ్వకేట్ నీ పెట్టీ- పంపిన.. మందకృష్ణతో నాకేం విభేదం లేదు.. కానీ ఆయన నా కంటే... కిషన్ రెడ్డిని ఎక్కువ

మిగతా 12లో..

## హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్ గ్లోబల్ ఆఫీస్

**2వేల మంది ఉద్యోగులతో ప్రారంభించేందుకు నిర్ణయం**

**తెలంగాణ ప్రభుత్వంతో కీలక ఒప్పందం**

**సీఎం రేవంత్ సమక్షంలో కుదిరిన ఎంవోయూ**

హైదరాబాద్,మార్చి19(ప్రజాజ్యోతి): అమెరికాకు చెందిన మల్టీ నేషనల్ సంస్థ మెక్ డోనాల్డ్‌తో తెలంగాణ ప్రభుత్వం తో కీలక ఒప్పందం చేసుకుంది. సంస్థ విస్తరణలో భాగంగా మెక్ డోనాల్డ్స్ ఇండియా గ్లోబల్ ఆఫీస్ ను హైదరాబాద్ లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. త్వరలో 2,000 మంది ఉద్యోగులతో మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఇండియా ఆఫీసును నగరంలో ప్రారంభించనుంది. బుధవారం ఉదయం అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెక్ డోనాల్డ్ ఛైర్మన్, సీఈవో క్రిస్ కెంప్జెన్స్కీతో పాటు సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా తమ గ్లోబల్ ఆఫీస్ ఏర్పాటు-కు సంబంధించి మెక్ డోనాల్డ్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వ

మిగతా 12లో..



## పేదలవి కాదు.. పెద్దల ఇళ్లు కూల్చండి

**హైడ్రా తీరుపై హైకోర్టు ఆగ్రహం**

హైదరాబాద్,మార్చి19(ప్రజాజ్యోతి): హైడ్రాపై తెలంగాణ హైకోర్టు మరో సారి ఆగ్రహం వ్యక్తం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే కేవలం పేదల ఇళ్లే కాకుండా పెద్దలవి కూడా కూల్చాలని హైకోర్టు వ్యాఖ్యానించింది. పెద్దల

మిగతా 2లో..




## రాచకొండ పోలీసుల భారీ ఆపరేషన్

**చిన్ని పిల్లల విక్రయ ముఠా అరెస్ట్**

హైదరాబాద్,మార్చి19(ప్రజాజ్యోతి): చిన్నపిల్లల విక్రయాలకు సంబంధించి భారీ అంతరాష్ట్ర ముఠాను రాచకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్‌లో మొత్తం 9 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. అంతేకాకుండా, దత్తత తీసుకున్న 18 మంది పిల్లలను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ ముఠా పిల్లల అక్రమ విక్రయాల్లో కీలకంగా వ్యవహరించినట్లు

మిగతా 2లో..


## పాడిపరిశ్రమ ప్రోత్సాహానికి పెద్దపీట

**గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల కేటాయింపు**

**అసోంలో రూ. 10,601 కోట్ల పెట్టుబడితోయూరియా కాంప్లెక్స్**

**మహారాష్ట్రలో ఆరులేన్ల గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ నిర్మాణం**

## కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు



న్యూఢిల్లీ,మార్చి19(ప్రజాజ్యోతి): పాడి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దేశంలో పాల ఉత్పత్తిని, దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులను కేటాయించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటుగా మరి కొన్ని నిర్ణయాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. పాడి పరిశ్రమ, ఎరువుల పరిశ్రమలను బలోపేతం చేయడంతో పాటు- డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి రూ.16,000 కోట్లకు పైగా పెట్టుబడులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. దేశంలో పాల ఉత్పత్తిని పెంచడంతో పాటు- దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులు

మిగతా 12లో..

# సంపాదకీయం

## ప్రజల్లో తగ్గుతున్న కొనుగోలు శక్తి

పెరుగుతున్న ఆర్థిక మాంద్యం, ధరల పెరుగుదలకు తోడు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేకపోవడంతో నిరుద్యోగం తాండవిస్తోంది. దీనికితోడు ప్రజల కొను గోలు శక్తి పూర్తిగా సన్నగిల్లుతోంది. గ దశాబ్దంలో పేదలు బరీ పేదలుగా మారారు. పెద్దలు మరింత పెద్దపెద్ద భవంతులకు చేరుతున్నారు. వారికి డబ్బులు సమకూరుతోంది. ముఖ్యంగా దిగువ మధ్యతరగతి ప్రజలు మరింత పేదలుగా మారుతున్నారు. నిత్యావసర వస్తువులను కొనుగోలు చేసే శక్తి సన్నగిల్లుతోంది. ఇదంతా కూడా ఆర్థిక సంక్షోభానికి పరాకాష్టగా చూడాలి. కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర భారత్,ఆ తరువాత వికసిత్ భారత్ అని చెబుతూ, ఆర్థికంగా భారత్ బలోపేతంగా మారిందని నమ్మబలుకుతున్నారు. గ్రామాల్లో పేదల స్థితిగతులు మరింత దుర్భరంగా మారాయి, మధ్యతరగతి ప్రజలు తిండికి, వైద్యానికి కూడా నోచుకోవడం లేదు. ఆస్పత్రుల బిల్లులు ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయి. ప్రభుత్వం పూర్తిగా అందడం లేదు. కరోనా అనంతరం మళ్లీ ఆదాయాలు పుంజుకొని అభివృద్ధి పథకాలు వేస్తుందన్న గారడీ మాటలను ప్రజలు నమ్మడం లేదు. గతంలో క్షీణించిన వృద్ధి రేటు తిరిగి పెరుగుతూ పోతుందన్నారు. బిజెపి పాలనలో భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా పరిణామం చెందుతోందన్నారు. అంటే కొద్దిమంది సంపన్నుల సంపద పెరుగుతోందని అత్యధికులైన వున్న మధ్యతరగతి, పేదలు ఇంకా కునారిల్లుతున్నారని గుర్తించడం లేదు.ప్రపంచంలో పేదరికం తగ్గింపు కోసం అనేక దేశాల్లో ఆయా ప్రభుత్వాలు ఆర్థిక విధానాలను రూపొందిస్తున్నాయి. అయితే ముఖ్యంగా సోషలిస్టు దేశాలు ఆదాయ అంతరాల తగ్గింపు కోసం కృషి చేస్తున్నాయి. అందులో భాగంగా సంపద పోగు పడుతున్న వారి నుండి అధిక పన్నులు వసూలు చేయడం, మధ్య, అల్పాదాయ వర్గాల వారికి ప్రభుత్వ తోడ్పాటు పెంచడం వంటి విధానాలు అనుసరిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వరంగ పాత్రను పెంచుతున్నాయి. ఇంకొన్ని దేశాల్లో ఆదాయంలో పన్ను చెల్లింపు వాటాను కొలబద్ధగా తీసుకొని, అధికాదాయ వర్గాలవారి నుండి ఎక్కువగా వసూలు చేస్తున్నారు. అంతరాల తగ్గింపు లక్ష్యంగా వివిధ చర్యలు చేపడుతున్నారు. అందుకు భిన్నంగా నరేంద్ర మోదీ పాలనలో సంపన్నులపై విధించే కార్పొరేట్ పన్ను తగ్గించారు. వారు బ్యాంకులకు చెల్లించవలసిన లక్షల కోట్ల రూపాయల రుణాన్ని మాఫీ చేశారు. ప్రోత్సాహకాల పేరిట కేంద్ర బడ్జెట్‌లో ఏటా లక్షల కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్నారు. మరోవైపున మధ్యతరగతి వారిపై విధించిన ఆదాయ పన్ను ఖజానాకు ఏడాదికేడాది ఎక్కువగా పోగుపడుతోంది. ఇక పేదలను ఎంతలా దిగజారుస్తున్నది అందరికీ తెలిసిన విషయమే! ప్రభుత్వ విధానాలే ఆదాయ అంతరాల పెరుగుదలకు కారణం కనుక వాటిని మార్చాల్సిందే. అందుకు బలమైన ప్రజా ఉద్యమాలు కావాలి. తాజా ఆదాయ అంతరాల నివేదిక ఈ విశ్లేషణ ఎంత సత్యమో విదితపరుస్తోంది. దేశంలోని సంపన్నులు జాతీయాదాయంలో తమ వాటాను గణనీయంగా పెంచుకుంటుండగా గ్రామీణ, అల్పాదాయ వర్గాల ప్రజలు అత్యవసర సేవలు, విద్య, ఆరోగ్య రక్షణ, ఆర్థికావకాశాలు పరిమితంగానే పొందగలుగుతున్నారని ఆర్థిక సర్వేలు హెచ్చరిస్తున్నాయి. వరల్డ్ ఇనీక్వాలిటీ- డేటాబేస్ (విడ్) ప్రకారం 2023లో దేశంలో అత్యంత సంపన్నులైన ఒక శాతం ప్రజలు 22.6 శాతం జాతీయాదాయంపై ఆధిపత్యాన్ని చెలాయించారని పేర్కొంది. దేశంలో ఓ మోస్తరు సంపాదన కలిగిన 40 శాతం జనాభా వాటా జాతీయాదాయంలో 43.9 నుండి 46.6 శాతం వరకూ ఉన్నదని కుటుంబ సర్వేలు తెలిపాయి. అయితే విడ్ అంచనాల ప్రకారం జాతీయాదాయంలో మధ్య తరగతి ప్రజల వాటా గణనీయంగా పడిపోయింది. ప్రస్తుతం దేశంలో ఆదాయ అంతరాలు 1950వ దశకంలో కంటే అధికంగా ఉన్నాయని పీపుల్ రిసెర్చ్ ఆన్ ఇండియాస్ కన్స్యూమర్ ఎకానమీ (ప్రైస్) సంస్థ ఇటీవల విడుదల చేసిన పత్రంలోని సమాచారం ఆందోళన కలిగిస్తోంది. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనమిక్ రిసెర్చ్, ప్రైస్ తదితర సంస్థలు నిర్వహించిన కుటుంబ ఆదాయ సర్వేల ఆధారంగా ఈ పత్రాన్ని రూపొందించారు. అంటే ఆదాయ అంతరం అంతకంతకూ పెరిగిపోతోందన్నమాట. ప్రజలు ఆదాయం కోల్పోవడంతో ఉచిత పథకాల కోసం ఎగబడు తున్నారు. తమ కులాలకు, వర్గాలకు ఫలానా పథకం వర్తించలేదని గగ్గోలు చేస్తున్నారు. గతంలో వీరంతా ఇలాంటి పథకాల జోలికి రాలేదు. కానీ సంక్షోభం కారణంగా వీరంతా కొనుగోలు శక్తిని కోల్పోయారు. జనాభాలో చివరి 50 శాతంగా ఉన్న పేదలు, అల్పాదాయ వర్గాల ప్రజలు జాతీయాదాయం లో 25.5 నుండి 15.8 శాతం మధ్య ఆదాయ వాటాను కలిగి ఉన్నారని కుటుంబ సర్వేలు తెలిపాయి. కాబట్టి జాతీయ అంతర్జాతీయ నివేదికలు వేటిని పరిశీలించినా అదానీ, అంబానీ, టాటా, బిర్లా వంటి శత కోటీశ్వరుల సంపద పెరగడం, పేదలు మరింత నిరుపేదలవుతున్న వాస్తవాన్ని నివేదిస్తున్నాయి. ఇది ముమ్మాటికీ నిజం. కూలీనాలీ చేసుకునే వారు ఉన్నంతలో పస్తులు లేకెండా గడుపుతున్నారు. అఇతే పేదలు,మధ్యతరగతి ప్రజలు ఎటూ తేల్చుకోలేక నలిగిపోతున్నారు. ఈ పరిస్థితి మారాలంటే కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. ఉపాధి అకాశాలు పెంచడం, ప్రజల కొనుగోలు శక్తి పెంచేలా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ముఖ్యంగా జిఎస్టీ తదితర పన్నులను తక్షణం సమీక్షించాలి.

## పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

వ్యయం రూ.36,504 కోట్లుగా ఉందని పేర్కొన్నారు. బడ్జెట్ ప్రవేశ పెడుతూ..డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటిలో మహిళకు తొలి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహలక్ష్మి పథకం కింద బస్సులో ఉచిత ప్రయాణానికి రాష్ట్ర మహిళలకు రూ.5,005 కోట్లు- ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. అలాగే, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా 433 కోట్ల రూపాయలను మహిళలు ఆదా చేసుకుంటు న్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అంతేగాక ఇందిరమ్మ ఇళ్లు మహిళల పేరుపై మంజూరుకు తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని చెప్పుకొచ్చారు. ఇక, మహిళలకు ఉద్యోగ అవకాశాల్లో కూడా దేశంలోనే అత్యధిక శాతం మన రాష్ట్రమే అవకాశాలు కల్పిస్తున్నదని వెల్లడించారు. తెలంగాణ ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం కట్టబెట్టారు.

ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ పాలన సాగిస్తున్నాం. గత ప్రభుత్వ పాలనలో ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం. తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్నాం. కొందరు దుష్ప్రచారమే పనిగా పెట్టుకున్నారు. ప్రభుత్వ ప్రతి చర్యనూ నిందిస్తూ ఆరోపణలు చేస్తున్నారు.

గత ప్రభుత్వం 2 పడక గదుల ఇళ్లు ఇస్తామని ప్రజలకు నిరాశ మిగిల్చింది. చైనా ప్లస్ వన్ వ్యూహంతో రాష్ట్రాన్నిగ్లోబల్ తయారీ కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. ప్రతి మండలంలో మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు ఏర్పాటు- చేస్తాం. ఐకేపీ కేంద్రాల్లో కొన్న ధాన్యాన్ని మహిళా రైస్ మిల్లుల్లో మిల్లింగ్ చేయిస్తాం. ఆ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి సరఫరా చేసే బాధ్యతను మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగిస్తాం. మండల మహిళా సమాఖ్యల ద్వారా ఆర్టీసీకి అద్దెకు 600 బస్సులు కేటాయిస్తాం. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చట్టాన్ని అమలు చేస్తున్న మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఓఆర్ఆర్ ఫేజ్-2 నీటి సరఫరా ప్రాజెక్టు చివరి దశకు చేరుకుంది. ఫేజ్-2 ద్వారా హెచ్ఎండీఏలో విస్తరించిన ప్రాంతాలకు తాగునీరు అందిస్తాం. హైదరాబాద్‌లో సమగ్ర వరద నీటిపారుదల ప్రాజెక్టుకు రూ.5,942 కోట్లు- కేటాయిస్తాం. దేశానికి తలమానికంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని రూపొందిస్తున్నాం. శ్రీశైలం-నాగార్జునసాగర్ రహదారుల మధ్య ఇది ఉంటుంది. 56 గ్రామాలు, 765 చదరపు కి.మీ విస్తీర్ణంలో దీన్ని ఏర్పాటు చేస్తున్నాం. ఫ్యూచర్ సిటీ-లో ఏఐ సిటీ-, ఫార్మా హబ్, స్పోర్ట్స్ సిటీ-, క్లీన్ ఎనర్జీ, ఇన్నోవేషన్ జోన్లు, మల్టీ మోడల్ కనెక్టివిటీ-, ఎలక్ట్రిక్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఉంటాయి. ఈ ప్రాజెక్టును ఎఫ్‌సీడీఏ పర్యవేక్షిస్తుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బడ్జెట్‌లో వివిధ రంగాలకు కేటాయింపులిలా ఉన్నాయి. పంచాయతీరాజ్ శాఖ- రూ.31,605 కోట్లు, వ్యవసాయశాఖ- రూ.24,439 కోట్లు, విద్యాశాఖ- రూ.23,108కోట్లు,మహిళా శిశుసంక్షేమశాకు రూ.2,862 కోట్లు,పశు సంవర్ధకశాఖ- రూ.1,674 కోట్లు,పౌరసరఫరాల శాఖ- రూ.5,734కోట్లు,కార్మికశాఖకు రూ.900 కోట్లు,ఎస్సీ సంక్షేమం: రూ40,232 కోట్లు,ఎస్టీ సంక్షేమం- రూ.17,169 కోట్లు, బీసీ సంక్షేమం కోసం 11,405 కోట్లు కేటాయించారు. ఇకపోతే చేనేత రంగానికి- రూ.371 కోట్లు, మైనార్టీ సంక్షేమశాఖ- రూ.3,591 కోట్లు, పరిశ్రమలశాఖ- రూ.3,527 కోట్లు, ఐటీ-రంగం- రూ.774 కోట్లు, విద్యుత్ రంగం- రూ.21,221 కోట్లు, వైద్య రంగం- రూ.12,393 కోట్లు,పురపాలక రంగం- రూ.17,677 కోట్లు,నీటి పారుదలశాఖ- రూ.23,373 కోట్లు,రోడ్లు, భవనాల శాఖ- రూ.5,907 కోట్లు,పర్యాటక రంగం- రూ.775 కోట్లు,క్రీడలు- రూ.465 కోట్లు,అటవీ, పర్యావరణం- రూ.1,023 కోట్లు, దేవాదాయశాఖ- రూ.190 కోట్లు కేటాయించారు. ఆరు గ్యారంటీలకు- రూ.56,084 కోట్లు, రైతు భరోసా- రూ.18వేల కోట్లు,చేయూత పింఛన్లు రూ.14,861 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లు రూ.12,571 కోట్లు, మహాలక్ష్మి పథకానికి రూ.4,305 కోట్లు,గృహజ్యోతి- రూ.2,080 కోట్లు,సన్నాలకు బోనస్ రూ.1,800 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ- రూ.1,143 కోట్లు,గ్యాస్ సిలిండర్ రాయితీ- రూ.723 కోట్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా- రూ.600 కోట్లు,రాజీవ్ యువ వికాసం- రూ.6వేలకోట్లు,ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించారు.

## 3,04,965 కోట్ల బడ్జెట్

మొదటిపేజీ తరువాయి..

తన ప్రసంగంలో వెల్లడించారు. మరి ఈ బడ్జెట్‌లో ఏ రంగానికి ఎంత బడ్జెట్ కేటాయించారో చూద్దాం..

ఏ రంగానికి ఎంత బడ్జెట్?

రెవెన్యూ విభాగంలో 10,954 గ్రామస్థాయి పోస్టులు
జనవరి 26 నుంచి కొత్త రేషన్‌కార్డుల జారీప్రక్రియ మొదలు
20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్
హాస్టళ్లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మొటిక్ చార్జీలు 200 శాతం పెంపు
ఎకరానికి రైతుభరోసా రూ.12వేలు
రైతు భరోసా: రూ. 18,000 కోట్లు.
వ్యవసాయ రంగానికి : రూ.24,439 కోట్లు
రైతుకూలీ సంక్షేమానికి ఇందిరమ్మ ఆత్మీయభరోసా కింద రూ.12వేలు
సన్నవడ్లకు రూ.500 బోనస్ చెల్లిస్తున్నాం
ఆయిల్‌పామ్ సాగు పెంచేందుకు సబ్సిడీలు
త్వరలో 14,236 అంగన్‌వాడీల పోస్టుల భర్తీ
గృహజ్యోతి పథకంతో 50 లక్షల కుటుంబాలకు లబ్ధి
రూ.22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
నియోజకవర్గానికి కనీసం 3500 ఇళ్ల నిర్మాణం
ఆనుకుని హైదరాబాద్ నాలుగువైపులా శాటిలైట్ టౌన్‌షిప్‌లు
రూ.2 లక్షలలోపు రైతురుణాలు మాఫీ చేశాం
25.35 లక్షల మంది రైతులకు 20,616 కోట్లు మాఫీ
క్రీడలు రూ.465 కోట్లు
అడవులు.. పర్యావరణం రూ.1023 కోట్లు
దేవదాయ శాఖ రూ.190 కోట్లు
హోంశాఖ రూ.10,188 కోట్లు
చేనేత రూ.371 కోట్లు
మైనారిటీ సంక్షేమం రూ.3591 కోట్లు
పరిశ్రమల శాఖ రూ.3527 కోట్లు
ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రూ.774 కోట్లు
విద్యుత్ శాఖ రూ.21,221 కోట్లు
వైద్యం, ఆరోగ్యం రూ.12,393 కోట్లు
మున్సిపల్ పట్టణాభివృద్ధి 17,677 కోట్లు
నీటి పారుదల శాఖ రూ. 23,373 కోట్లు
రోడ్లు, భవనాల శాఖ రూ. 5907 కోట్లు
పర్యాటక శాఖ రూ.775 కోట్లు
ఎస్సీ సంక్షేమం రూ.40,232 కోట్లు
ఎస్టీ సంక్షేమం రూ.17,169 కోట్లు
బీసీ సంక్షేమం రూ.11,405 కోట్లు
పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి రూ. 31605 కోట్లు
మహిళా శిశుసంక్షేమం రూ.2862 కోట్లు
పశుసంవర్ధక శాఖ రూ.1674 కోట్లు
పౌరసరఫరాల శాఖ రూ.5734 కోట్లు
విద్యాశాఖ రూ.23,108 కోట్లు

## పెనంలో నుంచి పొయ్యిలో పడ్డ జనం

మొదటిపేజీ తరువాయి..


గారడీతో తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేసిందన్నారు. పదేళ్లపాటు- భారాస రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అగాధంలోకి నెట్టేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు రాష్ట్రాన్ని పెనంపై నుంచి పొయ్యిలోకి పడేసినట్టు చేసింది. గతేడాది బడ్జెట్ పెట్టినప్పుడు తొలి ఏడాదే కదా అని తప్పించుకున్నారు. 15 నెలలు పాలించిన తర్వాత కూడా ఆరు గ్యారంటీ-లు, 420 వాగ్దానాల అమలును పూర్తిగా విస్మరించారు. వివిధ ప్రాజెక్టులకు భారీగా ప్రకటనలు చేసినా.. కేటాయింపులు, ఆచరణ శూన్యమని ఈ బడ్జెట్ ద్వారా స్పష్టమైంది. అంకెల గారడీ ద్వారా మరోసారి తెలంగాణ ప్రజలను నిట్టనిలువునా మోసం చేసిన బడ్జెట్ ఇది. ఎన్నికల హామీలపై ప్రజలు ఆశలు వదులుకోవాలని బడ్జెట్ నిరూపించింది. ప్రభుత్వ ఆదాయం, రాబడిపై కనీస అవగాహన లేకుండా అంచనాలు రూపొందించారు‘ అని కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పరిశీలిస్తే...డొల్ల అని తేలిపోయింది. ముఖ్యంగా గత బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులను పరిశీలిస్తే పొంతనే లేదని తేలిపోయిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ బడ్జెట్ ద్వారా వెల్లడైందని, మొత్తంగా బడ్జెట్ తీరును విశ్లేషిస్తే... అబద్దాలు...అంకెల గారడీ...6 గ్యారంటీలకు పాతరేసేలా రాష్ట్ర బడ్జెట్ ఉందన్నారు బండి సంజయ్. ఓం భూం బుష్ అంటూ మాయ చేసేందుకే ప్రయత్నిస్తున్నట్లు- స్పష్టంగా కన్పిస్తోందన్నారు. అయినప్పటికీ బడ్జెట్ కేటాయింపులు పెంచి తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసేందుకు బడ్జెట్ ను సాధనంగా ఉపయోగించుకోవడం సిగ్గు చేటని ఆయన విమర్శించారు. పైగా 10 సార్లు చెబితే అబద్దమే నిజమైతుందనే నానుడిని బడ్జెట్ లో ప్రస్తావించిన కాంగ్రెస్ ప్రభుత్వం.... అదే ఒరవడిని కొనసాగించడం సిగ్గు చేటన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు, ఆచరణకు ఏమాత్రం పొంతన లేని బడ్జెట్ ఇదని, 6 గ్యారంటీలను పూర్తిగా తుంగలో తొక్కేశారని ఆయన విమర్శించారు. ఎన్నికలకు ముందు మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా పేర్కొన్న కాంగ్రెస్ నేతలు అదికారంలోకి వచ్చాక చిత్తుకాగితంగా మార్చినట్లు- తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం భారీగా పెరిగినట్లు- బడ్జెట్ లో గొప్పలు చెప్పిన ప్రభుత్వం... అప్పుల వివరాలను కూడా బడ్జెట్ లో పొందుపరిచి ఒక్కో తెలంగాణ పౌరుడిపైనా, చివరకు పుట్టబోయే బిడ్డపైనా ఎంత అప్పు భారం ఉందో వాస్తవాలను వివరిస్తే బాగుండేదని ఆయన వ్యాఖ్యానించారు. మేనిఫెస్టోలో కాంగ్రెస్ పేర్కొన్న హామీలను పూర్తిగా గాలికొదిలేసినట్లు- ఈ బడ్జెట్ తో తేటతెల్లమైంది. మహిళలకు నెలనెలా రూ.2,500లు, తులం బంగారం, స్కూటీ- ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ గత బడ్జెట్ లోనూ నయాపైసా కేటాయించలేదు. ఈ బడ్జెట్ లోనూ ఆ ప్రస్తావన తీసుకురాకపోవడం దుర్మార్గం. 2 లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగులకు నెలనెలా రూ.4 వేల నిరుద్యోగ భృతి ఇచ్చే అంశంపై బడ్జెట్ లో కేటాయింపులు జరపకపోవడం సిగ్గు చేటు-. ఇక విద్యా భరోసా ప్రస్తావనే లేదు. వృద్ధుల పెన్షన్ పెంపును ప్రస్తావించకుండా వారిని గాలికొదిలేసింది. నేటి బడ్జెట్ కేటాయింపులను చూస్తుంటే...కాంగ్రెస్ తిరోగమన పాలనకు నిలువుటద్దం ఈ బడ్జెట్ అని తేలిపోయింది. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న 420కిపైగా హామీల్లో 10 శాతం కూడా అమలయ్యే అవకాశం కన్పించడం లేదన్నారు.

గత ఆర్థిక సంవత్సరంలో 2 లక్షల 91 వేల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆచరణలోకి వచ్చేసరికి రూ.2 లక్షల కోట్లు- కూడా ఖర్చయిన దాఖలాల్లేవు. కోతలు కోయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ సర్కార్ ను మించిపోయింది. గతంలో దళిత బంధు పేరుతో కేసీఆర్ ప్రభుత్వం 2023లో రూ.17 వేల కోట్లకు పైగా కేటాయించినా....ఆచరణలో మాత్రం నయాపైసా ఖర్చు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే దారిన నడుస్తోంది. గత బడ్జెటట్ లో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున నిర్మిస్తామని పేర్కొంటూ ఇందిరమ్మ ఇండ్ల కోసమే రూ.7,500 కోట్లను కేటాయించిన ప్రభుత్వం ఆచరణలోకి వచ్చే సరికి నయా పైసా ఖర్చు చేయలేదు ఒక్క ఇల్లు కూడా కట్టియ్యలేదు. గత ఆర్థిక సంవత్సరంలో వైద్య రంగం అస్తవ్యస్తంగా మారింది. ఆసుపత్రుల్లో మందులిచ్చే పరిస్థితి లేదు. నేతన్నలను పూర్తిగా వంచించేలా బడ్జెట్ లో కోత విధించారు. ఆటో డ్రైవర్ల సంక్షేమ సంఘం ఏర్పాటు- ఊసు లేదు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం స్విగ్గీ, జొమాటో, అమెజాన్ వంటి సంస్థల్లో పనిచేసే గిగ్ వర్కర్స్ కు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని నిర్ణయిస్తే.... తెలంగాణలో గిగ్ వర్కర్ల సంక్షేమ బోర్డును ఏర్పాటు- చేసి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో ఆ ఊసే ప్రస్తావించకపోవడం సిగ్గు చేటు-. ఇక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను ఈ బడ్జెట్ లో పూర్తిగా విస్మరించింది. ఉద్యోగుల డీఏలు, పెండింగ్ సమ్మలు, పీఆర్సీ ప్రస్తావనే లేదన్నారు. కులగణన పేరుతో బీసీ రిజర్వేషన్లలో కోత విధించిన పార్టీ బడ్జెట్ కేటాయింపుల్లోనూ బీసీ కులాల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసింది. అంబేద్కర్ అభయ హస్తం పేరుతో దళితులకు రూ.12 లక్షల చొప్పున ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ... బడ్జెట్ లో కనీసం ఆ ప్రస్తావన కూడా తీసుకురాకపోవడం సిగ్గు చేటన్నారు. తెలంగాణలో వైద్య, విద్యా రంగాల దుస్థితి దారుణంగా ఉంది. సర్కారీ ఆసుపత్రుల్లో సూది, మందులు, కాటన్ కూడా లేక అల్లాడుతుంటే నిధులు పెంచకుండా పేద రోగులను గాలికొదిలేసింది. ఎన్నికల్లో విద్యకు పెద్ద ఎత్తున కేటాయింపులు చేస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ నేతలు బడ్జెట్ కేటాయింపులను చూస్తే పొంతనే లేదు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారు. రైతు సంక్షేమ రాజ్యంగా మారుస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ నేతలు... రైతు రాబందు రాజ్యంగా మార్చేలా బడ్జెట్ కేటాయింపులు చేయడం దుర్మార్గం. 20 లక్షల మందికి పైగా రైతులకు నేటికీ రుణమాఫీ కాలేదు. అయినప్పటికీ బడ్జెట్ లో ఆ ఊసే ప్రస్తావించకుండా రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల మంది రైతు కుటు-ంబాలను దారుణంగా వంచించింది. కోటి మంది రైతు కూలీలకు ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం ఇస్తామని హామీనిచ్చిన ప్రభుత్వం.... వాటికి కేటాయింపులు జరపకపోగా సిగ్గు లేకుండా అబద్దాలను వల్లించడం దారణం అన్నారు. ఆదాయ, వ్యయాలను చూస్తుంటే అప్పులు చేయడం, ఆస్తులు అమ్మడం తప్ప మరో మార్గం లేదన్నట్లు-గా కాంగ్రెస్ పాలన మారింది. కేసీఆర్ ప్రభుత్వం ఏటా రూ.67 వేల కోట్ల అప్పు చేస్తే... రేవంత్ రెడ్డి ప్రభుత్వం 15 నెలల్లోనే రూ.1.58లక్షల కోట్లు అప్పు తీసుకురావడాన్ని చూస్తుంటే..... అప్పులు చేయడంలో, ఆస్తుల అమ్మడంలో, దివాళా తీయడంలో, ప్రజలపై భారం మోపడంలో, అబద్దాలను ప్రచారం చేయడంలో, అవినీతి, దోపిడీలో కేసీఆర్ ప్రభుత్వాన్ని మించిపోయినట్లు- కన్పిస్తోంది. కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా 6 గ్యారంటీల అమలు కోసం ఈ బడ్జెట్ లో కేటాయింపులను చేసేలా సవరణలు చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. అట్లాగే బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులకు, వాస్తవిక ఖర్చు వివరాలతోపాటు- కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది బడ్జెట్ కేటాయింపులు, వాస్తవిక ఖర్చు వివరాలను ప్రజల ముందుంచాలని కోరుతున్నామని బండి సంజయ్ అన్నారు.

## ఢిల్లీకి మూటలు మోసేలా బడ్జెట్

మొదటిపేజీ తరువాయి..

నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయిందని సిఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి నేరుగా విమర్శలు చేశారు.మీడియా ముందు రంకెలు వేయడం కాదు.. అంకెలు ఎందుకు ఆగమాయ్యాయో చెప్పు. గత బడ్జెట్ సందర్భంగా చెప్పినట్లు మీ బడ్జెట్ అంచనాలకు ఎందుకు చేరుకోలేకపోయింది. నమ్మి ఓట్లేసిన పాపానికి 4 కోట్ల మందిని ముంచిన బడ్జెట్ ఇది అంటూ విమర్శలు చేశారు.. పదేండ్ల ప్రగతి రథచక్రానికి పంక్చర్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇది. రేవంత్ రెడ్డి అసమర్థతకు, చేతగానితనానికి నిలువుటద్దం ఈ బడ్జెట్. వీరి అసమర్థతత, చేతకాని తనం వల్ల ఆకాశం నుంచి పాతాళం వైపు ఆర్థిక వ్యవస్థ పోతున్నదంటే కచ్చితంగా బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకోవాలి. కేసీఆర్ ఏడాదికి రూ. 40 వేల కోట్ల అప్పు జేస్తే రంకెలు వేశారు. కానీ ఇవాళ ఒక్క ఏడాదికి లక్షా 60 వేల కోట్లు- అప్పు చేసి కొత్త ప్రాజెక్టు కట్టలేదు. ఒక్క ఇటు-క పేర్చలేదు. ఒక్క గ్యారెంటీ- కూడా పూర్తిగా అమలుకు నోచుకోలేదు. ఈ బడ్జెట్‌ను చూస్తుంటే లక్షల కోట్ల అప్పు టార్గెట్ కనబడుతున్నట్టు- ఉందని కేటీ-ఆర్ పేర్కొన్నారు. తొండ ముదిరితే ఊరసవెల్లి అవుతదని పెద్దలు చెబుతారు. కానీ ఊరసవెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి అయితడని ఈబడ్జెట్ చూసిన తర్వాత అర్థమవుతుంది. సంక్షేమానికి సమాధి.. అభివృద్ధికి అడ్రస్ గల్లంతు.. ప్రజలకు ఇచ్చిన హామీలకు ఘోరీ కట్టి.. పార్టీ కార్యకర్తలకు మాత్రం వీళ్ల అబ్బ సొత్తు.. పప్పుబెల్లం లాగా 6 వేల కోట్లు- పంచి పెడుతారట. కార్యకర్తలకు ఇస్తామంటే చూస్తూ ఊరుకోవడానికి ఈ రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరు. పప్పుబెల్లంలాగా పంచి పెడుతామంటే.. అది యువ వికాసం కాదు కాంగ్రెస్ వికాసం అయితది అని కేటీఆర్ మండిపడ్డారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ విమర్శలు గుప్పించారు. బడ్జెట్‌లో తెలంగాణ ఆడబిడ్డకు తీరని అన్యాయం చేశారని ఆయన అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన ఆయన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ-లు గోవిందా అని అర్థమైందని పేర్కొన్నారు. ఏడాది దాటిన ఉద్యోగాల ఊసే లేదని.. బిఆర్ఎస్ హయాంలో వచ్చిన నోటిఫికేషన్లు తామే ఇచ్చినట్లు- కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన తులం బంగారం, మహిళలకు నెలకు రూ.2వేలు, రూ.4వేలు పెన్షన్లు ఇస్తామన్న పాతరేశారని మండిపడ్డారు. కులగణన సర్వే పేరుతో వెనుకబడిన వర్గాలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ఎజెండా నెరవేర్చాల్సిన సమయం 40 శాతం గడిచిపోయిందని గుర్తు చేశారు. ప్రభుత్వం అందమే సక్కగా లేదు కానీ.. అందాల పోటీ-లు పెట్టేందుకు సిద్ధమవుతున్నారని విమర్శించారు. రంకెలు కాదు రేవంత్ రెడ్డి.. అంకెలు ఎక్కడ పోయినాయి అని ప్రశ్నించారు. ఆకాశం నుంచి బడ్జెట్ పాతాళానికి పడిపోతుందని.. పాలన చేతకాని ప్రభుత్వం.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. తెలంగాణ బడ్జెట్‌పై మాజీమంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలకు మేలు చేసేలా కాకుండా, పూర్తిగా అబద్దాలతో నిండిన బడ్జెట్‌గా ఆయన అభివర్ణించారు. అసెంబ్లీలో భట్టి విక్రమార్క ప్రసంగాన్ని విమర్శిస్తూ, అది బడ్జెట్ ప్రసంగంలా కాకుండా రాజకీయ ప్రసంగంలా మారిపోయిందని అన్నారు. హరీష్ రావు ప్రకారం, బడ్జెట్‌లో పేర్కొన్న అనేక విషయాలు నిజాలకు విరుద్ధంగా ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా, వడ్డీ లేని రుణాల విషయాన్ని ప్రస్తావిస్తూ, కోటి మంది మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామన్నది పూర్తిగా అబద్ధమని, అసలు వాస్తవం ఏమిటంటే 5 లక్షల రూపాయల వరకు మాత్రమే వడ్డీ లేని రుణం అందుబాటు-లో ఉందని తెలిపారు. అలానే, స్టిచింగ్ చార్జీల విషయంలో కూడా ప్రజలను మభ్యపెట్టే విధంగా ప్రకటించారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.75 మాత్రమే చెల్లిస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదన్న విమర్శను ఖండించిన హరీష్ రావు, తమ హయాంలో 20 లక్షల మందికి రేషన్ కార్డులు మంజూరు చేశామని, ఇది ప్రభుత్వ రికార్డుల ద్వారా స్పష్టమవుతోందన్నారు. హరీష్ రావు మహాలక్ష్మి పథకాన్ని ప్రస్తావిస్తూ, బడ్జెట్‌లో మహిళలకు రూ.2,500 ఇవ్వబోతున్నామని చెప్పినా, అసలు దీనిపై ఎలాంటి స్పష్టత లేదని అన్నారు. అంతేగాక, ఈ బడ్జెట్‌లో అందాల పోటీ-ల కోసం రూ.250 కోట్లు- కేటాయించారని ఎద్దేవా చేశారు. పింఛన్లను రూ.4,000 చేయలేదని, అలాగే లక్ష మంది లబ్ధిదారులను తొలగించారని హరీష్ రావు ఆరోపించారు. అదేవిధంగా, ప్రభుత్వం రైతులకు పూర్తిగా రుణమాఫీ చేశామని చెప్పినా, వాస్తవానికి ఎక్కడా అమలు చేయలేదని తెలిపారు.హరీష్ రావు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రస్తావిస్తూ, రాష్ట్ర స్థూల ఉత్పత్తి తగ్గిపోయిందని, ప్రభుత్వం దివాళా తీసినట్టు-గా ఉందని విమర్శించారు. మద్యం ఆదాయం ద్వారా రాష్ట్రానికి రూ.50,000 కోట్లు వస్తున్నాయని చెప్పిన హరీష్ రావు, తెలంగాణను తాగుబోతుల రాష్ట్రంగా మార్చేస్తారా అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.



## అనర్హులకే బీపీఎల్ ప్రయోజనాలు

మొదటిపేజీ తరువాయి..

కార్డుగా మారిందని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. అర్హులకు రేషన్ కార్డులు అందడం లేదని సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. తలసరి ఆదాయం పెరుగుతుందని చెప్పే రాష్ట్రాలు కూడా బీపీఎల్ కుటుంబాలు ఎక్కువ ఉన్నాయని చెబుతాయని ధర్మాసనం పేర్కొంది. పేదలకు న్యాయం చేస్తున్నామని చెప్పుకునేందుకే రాష్ట్రాలు రేషన్ కార్డుల లెక్కలు చెబుతున్నాయని.. వాస్తవానికి మాత్రం పేదలకు రేషన్ ఫలాలు అందడం లేదని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. అనర్హులే ఎక్కువగా బీపీఎల్ ప్రయోజనాలు పొందుతున్నారని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల రేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని న్యాయస్థానం అభిప్రాయపడింది.

## మరోమారు భారీగా పెరిగిన బంగారం ధర

మొదటిపేజీ తరువాయి..

10 గ్రాముల స్వచ్ఛమైన ధర బుధవారం రూ.700 పెరిగి రూ.91,950కి చేరినట్లు- ఆలిండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. వివాహాల సీజన్ కావడం దేశీయంగా బంగారానికి డిమాండ్ పెరిగినట్లు- పేర్కొంది. హైదరాబాద్‌లో 10 గ్రాముల ధర రూ.91,150 పలుకుతోందని బులియన్ వర్గాలు పేర్కొన్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులకు తోడు, అమెరికా ఆర్థిక వ్యవస్థలో వృద్ధి నెమ్మదించడం కూడా పసిడివైపు పెట్టుబడులు మళ్లేందుకు దోహదం చేస్తున్నాయి. దీంతో అంతర్జాతీయంగా బంగారానికి డిమాండ్ పెరిగింది. దిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర మంగళవారం రూ.91,250గా ఉండగా.. బుధవారం రూ.700 పెరిగి రూ.91,950కి చేరింది. 99.5 శాతం స్వచ్ఛమైన బంగారం కూడా 10 గ్రాములు రూ.91,500 పలుకుతోంది. అటు- అంతర్జాతీయ మార్కెట్‌లోనూ స్పాట్ గోల్డ్ ఔన్సు 3039 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో 3045 డాలర్లకు చేరింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, ట్రంప్ అధికారంలోకి వచ్చాక నెలకొన్న వాణిజ్య భయాలు సురక్షిత పెట్టు-బడి సాధనంగా భావించి బంగారం పెట్టు-బడులపై మొగ్గు చూపుతున్నారని అబన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమి-టె-డ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చింతన్ మెహతా తెలిపారు.

## పేదలవి కాదు.. పెద్దల ఇళ్లు కూల్చండి

మొదటిపేజీ తరువాయి..

భవనాలను కూల్చి నప్పుడే ప్రభుత్వ భూములను రక్షించినట్లు అవుతుందని పేర్కొంది. మీరాలం ట్యాంకు పరిసరాల్లో ఇళ్ల యజమానులకు రాజేంద్రనగర్ తహసీల్దార్ ఇచ్చిన నోటీ-సులపై హైకోర్టులో పిటిషన్ చేశారు. విచారణ చేపట్టిన జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి ధర్మాసనం.. దుర్గం చెరువు, మియా పూర్ చెరువుల్లోని ఆక్రమణలను ఎందుకు తొలగించడం లేదని హైడ్రాను ఉన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. చెరువుల పరిరక్షణ మంచి విషయమే అయినా చట్టం దృష్టిలో అందరూ సమానమేనని తెలిపింది. మీరాలం ట్యాంకు చెరువు పరిసరాల్లో నిర్మాణాలు ప్రభుత్వ స్థలంలో ఉంటే తగిన చర్యలు తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశించింది.




## రాచకొండ పోలీసుల భారీ ఆపరేషన్

మొదటిపేజీ తరువాయి..

పోలీసులు గుర్తించారు. పోలీసుల అనుసంధానంలో ముఠాలో ప్రధానంగా అమూల్య అనే మహిళ కీలకంగా వ్యవహరించినట్లు- నిర్ధారణ అయ్యింది. ఈ ముఠా 10 మంది చిన్నారులను అక్రమంగా విక్రయించింది. ఇంకా, అమూల్యతో పాటు- దీప్తి అనే మహిళ కలిసి మరో 8 మందిని అమ్మినట్లు- పోలీసులు గుర్తించారు. మగ శిశువులను ...4లక్షలు,- ...6లక్షల మధ్య అమ్మకాలు జరిపారు.ఇప్పటివరకు 25 మంది శిశువుల అమ్మకాలు జరిగాయి. ఇందులో 16 మందిని ఇప్పటికే రెస్క్యూ చేయగా, ఇంకా 9 మంది చిన్నారులను కాపాడాల్సి ఉంది. ముఠాలో కీలక నిందితురాలిగా అమూల్య పేరు నిలిచింది. ఆమె అసలు ఆశా వర్కర్‌గా పనిచేస్తూ, ప్రస్తుతం ఆజంపురా యూపిహెచ్సీలో విధులు నిర్వహిస్తోంది. ఈ చిన్నారుల దత్తత లీగల్ ప్రాసెస్ ద్వారా జరగలేదు. చట్ట విరుద్ధంగా అక్రమ లావాదేవీల ద్వారా పిల్లలను విక్రయించారని పోలీసులు తెలిపారు. జువెనైల్ జస్టిస్ యాక్ట్ ప్రకారం, దత్తత పక్రియ ఆన్‌లైన్లో నమోదు చేసి, ప్రభుత్వ అనుమతితో మాత్రమే జరగాలి. కానీ, ఈ ముఠా ఆ విధంగా కాకుండా అక్రమ మార్గాల్లో చిన్నారుల విక్రయాలను కొనసాగించింది. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌ల నుంచి చిన్నారులను సేకరించారు. తమిళనాడు, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో విక్రయించారు. ఈ కేసుపై పోలీసులు ఇంకా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. చిన్నారుల అక్రమ విక్రయాలకు పాల్పడుతున్న నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## వృద్ధురాలికి ఆటో డీ కొట్టింది...

**బేజ్జూర్ మార్చి19(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో బుధవారం వృద్ధురాలికి ఆటో డి కొట్టడంతో గాయాలు అయ్యాయి. వైద్యం కోసం 108లో ఆసుపత్రికి తరలించారు.

## ప్రమాదపు గుంతలను తొలగించాలి

– జాయింట్ సెక్రెటరీ



**వాంకిడి, మార్చ్ 19( ప్రజా జ్యోతి) :** కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడి మండలం సరండి గ్రామానికి చెందిన రహదారి రోడ్డుకు కొన్ని చోట్ల ఇరువైపులా ప్రమాదపు గుంతలు అలుముకుని ఉన్నాయని గుంతల వల్ల వాహనదారులకు,ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని జిల్లా సమాచార హక్కు రక్షణ చట్టం–2005 జాయింట్ సెక్రెటరీ కె.సురేష్ ప్రశ్నించారు. ప్రయాణ సమయంలో సైడ్ తీసుకునే టప్పుడు పాదచారులకు,వాహనదారులకు ప్రమాదం పొంచి ఉందని అధికారులు స్పందించి ప్రమాదపు గుంతలను తొలగించాలని అధికారులను కోరారు. లేనియెడల వాహనదారులకు,ప్రజలకు రోడ్డు ప్రమాదాలు స్తంభవించే పరిస్థితులు లేకపోలేదని తెలిపారు.

## అసైన్మెంట్ భూములు కొన్న అమ్మిన నేరం...



**బెల్లంపల్లి, మార్చి 19 (ప్రజాజ్యోతి) :** తాండూర్ మండలం తాండూర్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 669/1లో వివాదంలో ఉన్న ఒక ఎకరం 20 గుంటల అసైన్మెంట్ స్థలమును మంచాల జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం తాండూర్ తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ ఆధ్వర్యంలో తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తో కలిసి సంబంధిత భూమిలోకి వెళ్లి పరిశీలించి మాట్లాడుతూ 2007 సంవత్సరంలో కాదసి విమల పేరిట ప్రభుత్వం నుండి అసైన్మెంట్ పట్టా ఇవ్వబడిందని ఇట్టి స్థలము యంగర్ శోభ కు 2018 విక్రయించగా పాస్ బుక్కులు మంజూరు అయినావని కానీ కేదాసీ విమల కుమార్తెలు మేము అట్టి భూమిని అమ్మలేదని తమను మోసం చేసి పట్టా మార్పు చేసుకున్నారని దరఖాస్తు చేసుకున్నారని కావున జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం అసైన్మెంట్ రూల్స్ తెలంగాణ జరిగినందున శాంతి భద్రతల సమస్య ఎదురు కాకుండా ఒక ఎకరం 20 గుంటల భూమిని ప్రభుత్వం స్వాధీనంలోకి తీసుకొని జిల్లా కలెక్టర్కు నివేదిక పంపిస్తున్నట్లు తాసిల్దార్ తెలిపారు

## న్యాయం కోసం మహిళ..



**మందమర్రి, మార్చి 19 ప్రజా జ్యోతి :** మందమర్రి తన భర్త మృతికి కారణం పలువురు అని ఆరోపిస్తూ పట్టణంలోని అంగడి బజార్ ప్రాంతానికి చెందిన నస్పూరి బాగ్యలక్ష్మీ బుధవారం పట్టణ ప్రెస్ క్లబ్ వేదికగా ఆవేదన వ్యక్తం చేసింది. తన భర్త నస్పూరి వినయ్ ఇటీవల రైలు కింద పడి బలవన్మరణానికి పాల్పడ్డాడని అందుకు కారణం స్థానికంగా ఉండే వ్యక్తులు అని తెలిపింది. పంచాయతీల పేరుతో తన భర్త పై దాడి చేశారని కేసు పెడితే అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయింది. తనకు న్యాయం చేయాలని కోరుతూ ఉన్నత అధికారులు సమస్యను పరిష్కరించాలని వేడుకుంది..

## బీసీ రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం

– మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాత్ రావ్



**జైనూర్ మార్చ్ 19 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం నిజంగా చారిత్రాత్మక నిర్ణయమని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాత్ రావ్ అన్నారు. బుధవారం సిర్పూర్(యు) మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలు చేశారు. ముఖ్యమంత్రితోపాటు మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ చేస్తానని హామీ ఇచ్చారని,ఆ ప్రకారంగానే దేశంలోనే మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన అనంతరం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడు నెలల్లోనే శాసన ప్రక్రియను పూర్తి చేసిందని, 30 ఏళ్లుగా వర్గీకరణ కోసం జరుగుతున్న పోరాటానికి న్యాయం చేకూర్చిందని అన్నారు. అనేక ప్రజా సంక్షేమ పథకాలతో ప్రజాపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలబడి ఆశీర్వదించాలని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాత్ రావ్ ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి..



**మందమర్రి, మార్చి 19 ప్రజాజ్యోతి :** మందమర్రి స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాజీవ్ యువ కిరణాలు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని నాయకపోడ్ సేవా సంఘం నాయకుడు లౌడం రాజ్ కుమార్ కోరారు. లక్ష రూపాయల నుండి ఐదు లక్షల రూపాయల వరకు బ్యాంక్ లతో అనుసంధానంగా సబ్సిడీ ఋణాలు ఇస్తున్నట్లు గిరిజన నిరుద్యోగులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. మీసేవా కేంద్రం లేదా ఇంటర్నెట్ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని వచ్చేనెల ఐదోవ తేదీ వరకు సమయం ఉందని బుధవారం ప్రకటన ద్వారా ఆదివాసీ నాయకులు పాలమాకుల భీంసెన్ పల్లె పృథ్వీరాజ్ లు తెలిపారు.

## జనహిత అన్నపూర్ణ 321వ సారి అన్నదాన కార్యక్రమం

రాసమల్ల పవన్ కళ్యాణ్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా అన్నదానం





**బెల్లంపల్లి, మార్చి 19(ప్రజాజ్యోతి) :** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 321 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ రోజు 321 వ సారి దాత కీ.శే. రాసమల్ల పవన్ కళ్యాణ్ తృతీయ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గెల్లి రాజలింగు, నాయకులు పోలు శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టు షఫీ,జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జనహిత సేవా సమితి చలివేంద్రం ప్రారంభం





- జనహిత సేవలు అభినందనీయం
- ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన 1 టౌన్ సిఐ దేవయ్య

**బెల్లంపల్లి, మార్చి 19(ప్రజాజ్యోతి) :** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా వద్ద చలివేంద్రం చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ దేవయ్య హాజరై రిబ్బన్ కట్ చేసి చలివేంద్రం ప్రాంభించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ దేవయ్య మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తి ని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అని అలాగే జనహిత సేవా సమితి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారని జనహిత సేవా సమితి సభ్యులని అభినందించారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ జనహిత సేవా సమితి చలివేంద్రం ఏర్పాటు తో ప్రారంభించబడి నేటితో తొమ్మిదవ సంవత్సరం చలివేంద్రం ప్రారంభించడం జరిగిందని ప్రతి రోజు దాతల సహకారంతో మినరల్ వాటర్ మరియు కొన్ని రోజులు మజ్జిగ తో ఎండల నుండి ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందిస్తున్న దాతలు మరియు జనహిత సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గెల్లీ రాజలింగు జనహిత సభ్యులు పాల్గొన్నారు.

## నకిలీ పత్తి విత్తనాలు కొనుగోలు చేస్తే కఠిన చర్యలు

తాండూర్ ఎస్ఐ కిరణ్ కుమార్



**బెల్లంపల్లి, మార్చి 19(ప్రజాజ్యోతి) :** రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా (ఐపీఎస్) , మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్,తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి ఆదేశాలతో తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రోజున రేచిని గ్రామంలో నకిలీ పత్తి విత్తనాల గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందృంగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ పంట సీజన్ ప్రారంభం కాక ముందే కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి గ్రామాల్లో ప్రభుత్వం నిషేధిత నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్నారని వాటిని ఎవరు రైతులు నమ్మి కొనుగోలు చేయవద్దని విన్నవించడం జరుగుతుంది. నకిలీ పత్తి విత్తనాలు వాడితే రైతులు తీవ్రంగా నష్టపోతారని వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న రైతులు ప్రభుత్వం ఆమోదితం పొందిన ఫెర్టిలైజర్ దుకాణాల్లో కొనుగోలు చేసుకోవాలని వెంటనే సంబంధిత రసీదును తీసుకోవాలి నకిలీ విత్తనాలు ఎక్కడైనా అమ్ముతున్నట్లు నిల్వ ఉన్నట్లు సమాచారం తెలిస్తే తమకు వెంటనే తెలియజేయాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుంది గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి తాండూర్ పోలీస్ స్టేషన్లో 8712656575 సంప్రదించగలరు.

## జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి

ఇరిగేషన్ మంత్రి నీ కలిసిన సీపీఎం బృందం





**కొమరం భీం జిల్లా ప్రతినిధి మార్చ్ 19 ప్రజా జ్యోతి :** జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు సాగునీరు అందించలేకపోతున్న ప్రాజెక్టులకు 302 కోట్లు కేటాయిస్తే 86 వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చని వార్ధా ( ప్రాణహిత) ప్రాజెక్టుకు సంవత్సరమే శంకుస్థాపన చేసేలా నిధుల కేటాయింపు చేయాలని సీపీఎం రాష్ట మరియు జిల్లా నాయకత్వం రాష్ట భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసిన సిపిఎం మాజీ శాసన సభా పక్ష నేత జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవి కుమార్ రాష్ట్ర నాయకులు కే .సతీష్ కుమార్లు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ఉమ్మడి అదిలాబాద్ ప్రాజెక్టులపై సమావేశం ఏర్పాటు చేస్తామని నిధులు కేటాయింపు చేస్తామని ప్రాణహిత ప్రాజెక్టు కు శంకుస్థాపన చేస్తామని హామీ ఇచ్చారు. ఆర్థికంగా వ్యవసాయ పరంగా వెనకబడిన కుమురం భీం జిల్లాను అభివృద్ధి పరుస్తామని హామీ ఇవ్వడంతో మరియు ప్రతినిధి బృందం పట్ల సానుకూలంగా స్పందించినందుకు మంత్రి కి సీపీఎం కొమరం భీం జిల్లా కమిటీ కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి కుశనరాజన్న, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్,జిల్లా కమిటీ సభ్యులు ముంజం ఆనంద్ కుమార్ గోడిసెల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## 121 ప్రభుత్వ భూమిలో అక్రమంగా కడుతున్న నిర్మాణాలను ఆపాలి

- 121 భూ పోరాట కమిటీ రామ్ నగర్ కాలనీ నర్సంపేట
- వట ఎమ్మార్వో, మున్సిపాలిటీ కార్యాలలలో వినతి పత్రాలు అందజేసిన భూ పోరాట కమిటీ సభ్యులు





**నర్సంపేట/మార్చి19/ప్రజాజ్యోతి :** నర్సంపేట పట్టణంలోని మహబూబాబాద్ రోడ్డు లో గల సర్వేనెంబర్ 121 ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇటువంటి ఇంటి పర్మిషన్ లేకుండా ఇంటి నిర్మాణాలు చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగి పై చర్యలు తీసుకోవాలని రాంనగర్ భూ పోరాట కమిటీ సభ్యులు నర్సంపేట తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ ప్రభుత్వ భూమిలో గతంలో ఉండడానికి ఇంటి స్థలం లేక దళితులు గుడిసెలు వేసుకుంటే అక్రమంగా గుడిసెలు వేశారని 22 మందిపై కేసులు బనాయించిన ప్రభుత్వ అధికారులు ఇప్పుడు ఎందుకు మౌనం పాటిస్తున్నారని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు "పెద్దోడికి ఒక న్యాయం పేదోడికి మరో న్యాయమా" అంటూ దళితులు ప్రశ్నిస్తున్నారు. అక్రమ కట్టడాలపై రెవెన్యూ అధికారులకు మరియు మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చి 121 ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కాకుండా చూడాలని అధికారులను కలుస్తున్న దళిత నాయకులు ఎవరిని బెదిరించక ముందే మీరు ప్రభుత్వ భూమి లోకి వెళ్లి నిర్మాణాలను చేపడుతున్న వారిని బెదిరించడం ఏంటని మీకు ఏమి హక్కు ఉందని పోలీసులు పోలీస్ స్టేషన్కు పిలిచి బెదిరింపులకు పాల్పడడమే కాకా అక్రమ నిర్మాణాలను అరికట్టాల్సిన అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుడు బానోతు లక్ష్మణ్ నాయక్ దగ్గర ఉండి అక్రమ నిర్మాణాలను నిర్మిస్తుంటే లక్ష్మణ్ నాయక్ కు ఏం అవసరం అని దళిత నాయకులు పోలీసులను ప్రశ్నించగా సమాధానంగా సదరు ఎస్సై ఆయన మండల పార్టీ అధ్యక్షుడు ఆయన అక్కడికి పోతే తప్పేంటి ఎక్కడికైనా వెళతాడు అంటూ కపట ప్రేమ చూపిస్తున్న ఎస్సై మాటల వెనకాల ఆంతర్యం ఏంటని దళిత నాయకులు ప్రశ్నిస్తున్నారు.తక్షణమే ఆ నిర్మాణాలను ఆపి దళితులకు తగిన న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోకాపోతే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని అది తీవ్ర రూపం దాల్చకముందే అధికారులు పరిష్కారాన్ని చూపాలని భూ పోరాట కమిటీ సభ్యులు అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంద ప్రకాష్, మాదాసి సదానందం, తడుగుల విజయ్,వేల్పుగొండ రాజు, ఆగరాపు స్వామి, బాణాల శీను, గణిపాక రవితేజ,మంద ప్రభాకర్,బాణాల రమేష్, గాదె ఇసాక్, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్






**నిర్మల్ అర్బన్ మార్చ్ 19 ప్రజాజ్యోతి :** పట్టణంలోని శివాజీ చౌక్ (మంచిర్యాల చౌరస్తా)లో మున్సిపల్ అధికారులు బుధవారం ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ప్రజలకు కలెక్టర్ మంచినీటిని అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణంలో బస్టాండ్, ప్రధాన కూడళ్ళు, మార్కెట్లు, జన సంచారం అధికంగా ఉన్న ప్రదేశాల్లో విరివిగా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలంతా చలివేంద్రాలను వినియోగించుకోవాలని తెలిపారు. ఎండలు విపరీతంగా ఉన్నాయని, వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, అర్బన్ తహసిల్దార్ రాజు, మున్సిపల్ డిఈ హరిభువన్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్ల హామీని నెరవేర్చాం



**లక్ష్మణ చాంద, మార్చి 19 (ప్రజా జ్యోతి) :** తెలంగాణలో బీసీ రిజర్వేషన్లను పెంచుతామని, ఎస్సీ వర్గీకరణ చేపడుతామని అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని రాహుల్ అన్న చెప్పిన మాటగా తెలంగాణ కాంగ్రెస్ సర్కారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చారని నిర్మల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్ అన్నారు. బుధవారం రోజున పార్టీ కార్యకర్తలు, బిసి, ఎస్సీ, నాయకులు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. వెనుకబడిన తరగతుల ప్రజలు 42 శాతం రిజర్వేషన్లు పొందగలుగుతారని, విద్య ఉద్యోగాలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఓ డ్నాల రాజేశ్వర్, మాజీ జెడ్పిటిసి సభ్యులు ఓస రాజేశ్వర్, మాజీ సర్పంచ్ బిట్లింగు నారాయణ, ప్రతాప్ రెడ్డి, అట్ల చిన్న రాంరెడ్డి, గంగాధర్ గౌడ్, ఆశన్న, రమణ, సమ్మెట రవి, అస్గర్, సుభాష్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**బోథ్, మార్చి 19 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండల కేంద్రానికి చెందిన అనిల్ అనే యువకునికి బోథ్ గుల్జార్ మస్జిద్ ట్రస్ట్ బుధవారం ఆరు వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మస్జిద్ ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ఇటీవల అనిల్ ప్రమాదవశత్తు ద్విచక్ర వాహనం నుంచి పడిపోవడంతో కాలికి తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. దీంతో అతని ఆర్థిక పరిస్థితినీ దృష్టిలో ఉంచుకొని కులమతాలకతీతంగా సోదరా భావంతో మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం చేసినట్లు పేర్కొన్నారు. ఆ యువకుడు వీలైనంత త్వరగా కోలుకోవాలని ఆ దేవున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ షర్ఫుద్దీన్, అబ్దుల్ సమద్, జబ్బర్, అబ్దుల్ మజీద్, ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మేకల సంత వేలం పాట12 లక్షల పదివేలు



**బెల్లంపల్లి, మార్చి 19(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా: బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల శనివారం మేకల వారసంత వెలమును బుధవారం డి ఎల్ పి ఓ సబ్దర్ అలి ఇన్స్పెక్టర్ కుమారస్వామి పర్యవేక్షణలో నిర్వహించారు వేలంపాటలో 18 మంది పాల్గొనగా దేవాపూర్ వాస్తవ్యులు ఎల్లబోయిన సతీష్ అత్యధికంగా 12,10,000/– (పండేండు లక్షల పదివేలు) రూపాయలతో వారసంత వేలమును దక్కించుకోవడం జరిగినది వేలంపాటలో సగం డబ్బులను రేపు సాయంత్రం లోపు ఇవ్వని పక్షంలో రెండవ స్థానంలో ఉన్న వారికి ఇవ్వడం జరుగుతుందని అలాగే కూరగాయల వేలం ప్రభుత్వం నిర్ణయించిన ధర రాని కారణంగా వాయిదా వేయడమైనదని తదుపరి కూరగాయల వేలం తేదీ 24–03–2025 సోమవారం రోజున మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించుటకు నిర్ణయించడం జరిగిందని ఇట్టి కార్యక్రమం ఎంపీ ఓ అనిల్ కుమార్ గ్రామ పెద్దలు వేలం డిపాజిట్ దారులు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొనటం జరిగిందని పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ తెలిపారు.

## గాయత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలువురికి ఆర్థిక సాయం



**బెల్లంపల్లి, మార్చి 19(ప్రజాజ్యోతి) :** గాయత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంబాల జ్యోతి నర్సయ్య ల (సిల్వర్ జూబ్లీ) 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం కంబాల నర్సయ్య తాండూరు మండలంలోని గోపాల్ రావుపేట గ్రామానికి చెందిన ఎముర్ల వెంకటేష్ కావేరిలా కూతురు వివాహానికి క్వింటాలు బియ్యం, రూ 5016 ఆర్థిక సాయం చేసి గొప్ప మనస్సు చాటుకున్నారు. అలాగే మాదారం టౌన్ షిప్ కు మీస యాదగిరి భార్యకు పక్షావాతం తో మంచంపట్టగా దయనీయ స్థితిలో ఉన్న ఆ పేద కుటుంబాన్ని ఆదుకోవడానికి ఈ చిరుసాయంగా రూ 5000 ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు.

## అమరుల త్యాగ ఫలితమే ఏబీసీడీ వర్గీకరణ అంతిమ ఫలం

– ఎమ్మార్పీఎస్ కేటి దొడ్డి మండల ఇన్చార్జ్ గువ్వలదిన్నె జంబయ్య



**గద్వాల మార్చి 19 (ప్రజాజ్యోతి ప్రతినిధి):** కె టి దొడ్డి మండల కేంద్రంలో డా.బి ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఘనంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీతకు పాలాభిషేకం, విజయోత్సవ సంబరాలు జరిపారు. కుట్రలు కుతంత్రాలను ఎదుర్కొని మొక్కవోని దీక్షతో వెనుకడుగు వేయకుండా-విజయాన్ని సాధించిన మాన్యశ్రీ మందకృష్ణ మాదిగకు కృతజ్ఞతలు ఎమ్మార్పీఎస్ కె టీ దొడ్డి మండలం ఇంచార్జ్ గువ్వలదిన్నె జంబయ్య తెలిపారు.మంగళవారం అసెంబ్లీ లో జరిగిన సమావేశాలలో ఏబిసిడి వర్గీకరణ పై ప్రభుత్వం స్పష్టంగా మద్దతు తెలుపుతూ ఆమోదం చేసిన శుభ సందర్భంగా ముందుగా ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులను స్మరించుకొని మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 30 ఏళ్ల సుదీర్ఘ ఏబిసిడి వర్గీకరణ ఉద్యమంలో అమరులైన అమరవీరుల త్యాగ ఫలితమే ఏబిసి వర్గీకరణ ఫలితం అని అన్నారు.ఉద్యమంలో కుట్రలు కుతంత్రాలను తిప్పుకొడుతూ మొక్కవోని నిండు ధైర్య సాహసంతో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని ముందుకు నడిపి, దేశస్థాయిలో ఆదర్శవంతం అయ్యేవిధంగా వర్గీకరణ ఫలితాలు సాధించి పెట్టిన మందకృష్ణ మాదిగ గారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కే టి దొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నె జంబయ్య, మసీదు తాయప్ప, కే నర్సింలు, నందిన్నె అధ్యక్షులు నర్సింలు, సి నర్సింలు, గోకరప్ప,పెద్ద వీరేష్, చిన్న వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42% రిజర్వేషన్లు ప్రకటింపు పై సంబరాలు

– సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డిల చిత్రపటాలకు క్షీరాభిషేకం



**జడ్చర్ల మార్చి 19 (ప్రజా జ్యోతి)** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ లో బిసి లకు రాజకీయాల్లో,ఉద్యోగ అవకాశాల్లో 42% రిజర్వేషన్ లు కల్పిస్తూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందడం చారిత్రాత్మక నిర్ణయమని జడ్చర్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం రోజు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చిత్రపటాన్ని క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ 2023 సార్వత్రిక ఎన్నికల్లో కామారెడ్డి లో బిసి డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశ వ్యాప్తంగా బిసికు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ప్రకటించడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో శాస్త్రీయ పద్ధతి లో కులగణన సర్వే చేసి ఆ సర్వే ఆధారంగా బిసిలకు 42%రిజర్వేషన్ లు కల్పించుటకు అన్ని పార్టీలను ఒప్పించి అసెంబ్లీ లో బిల్లును పెట్టడంతో ఆమోదం పొందిందన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం కొనసాగుతుందని కొనియాడారు. అదేవిధంగా ప్రతి ఇంటికి అర్హులున్న పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. ప్రతి విషయంలో బీఆర్ఎస్ పార్టీ విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. ప్రతిపక్ష నాయకులు సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ మిన్హాజుద్దీన్, రవిశంకర్, మహమ్మద్, చైతన్య చౌహన్, శ్రీకాంత్ రెడ్డి, ఆనంద్, రవీందర్, షకీల్, సుల్తాన్,రఘు,భరత్, కురుమూర్తి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు విద్యా వాలంటీర్ల కోసం ఆర్థికసాయం అందజేసిన సంకాపురం రాముడు

– విద్యార్థుల భవిష్యత్తు కొరకై 60 వేలు ఆర్థిక సహాయం
– రాముడుని అభినందించిన గ్రామస్తులు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చ్ 19:** అలంపూర్ నియోజకవర్గం ఐజ మండలం సంకపురం గ్రామానికి చెందిన ఐజ మండల మాజీ సింగల్ విండో రాముడు,సంకపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు తక్కువ ఉండడంతో విద్యార్థుల భవిష్యత్తు ధ్యేయంగా భావించిన అతడు అదనపు విద్యా వాలంటీర్ల కోసం ఆర్థిక సాయం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె,విజయ్ చేతికి ఇతర ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో60000/- నగాదును అందజేసిన ఐజా మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సంకపురం రాముడు,విద్యార్థుల కోసం తమ సొంత డబ్బులు ఖర్చు చేయడం చాలా సంతోషంగా ఉందని గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ఛైర్మన్ సరస్వతి మల్లేష్, గోపాల్,ఆనందరెడ్డి,పెద్ద ఈరన్న,కుమ్మరి జయన్న, అన్నమయ్య,ఈశ్వర్, జగదీశ్ గౌడ్,తిమ్మారెడ్డి, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో కోర్టు పీపీగా అడ్డాకుల నివాసి ఎంఎస్ జాన్ నియామకం

– సన్మానించిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్



**అడ్డాకుల. మార్చి 19 (ప్రజా జ్యోతి)** అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, న్యాయవాది ఎం.ఎస్ జాన్ మహబూబ్ నగర్ జిల్లా పోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులయ్యారు. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి బుధవారం జాన్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. పి.పి గా నియమించినందుకు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి జాన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండా జగదీశ్వర్, డిసిసి కార్యదర్శులు లక్ష్మీనారాయణ, విజయ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అడ్డాకుల మండల అధ్యక్షులు తోట శ్రీహరి, మండల యువత అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు బాల నరసింహులు, రామన్ గౌడ్, మాజీ ఎంపీపీ నాగార్జున రెడ్డి, రాచాల మాజీ సర్పంచ్ తిరుపతయ్య యాదవ్, నాయకులు దశరథ రెడ్డి, వేఘనాథ్, జలంధర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## క్రిష్ణా రైల్వే స్టేషన్ లో రైళ్లను నిలపాలంటూ గ్రామస్తులు నిరసన





**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 19 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని క్రిష్ణ రైల్వే స్టేషన్లో కరోనా సమయంలో నిలుపుదలను రద్దు చేసిన పలు రైళ్ళను యదావిధిగా క్రిష్ణా రైల్వే స్టేషన్లో ఆపాలని డిమాండు చేస్తూ క్రిష్ణా గ్రామ ప్రజలు నల్ల బ్యాడ్జీలతో క్రిష్ణా మండల కేంద్రంలో నిరసన చేపట్టారు. ఈ ఈ సందర్భంగా బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అమర్ కుమార్ దీక్షిత్ మాట్లాడుతూ క్రిష్ణా రైల్వే స్టేషన్లో ఏవైనా ఆగుతున్నటువంటి రైళ్లలో ఈ ప్రాంత వాసులు ప్రయాణించేందుకు టికెట్లు ఇవ్వడం లేదని, ఒకవేళ రైల్లో ఎక్కి కూర్చుంటే 500 రూపాయలు జరిమానా విధిస్తున్నారని కాబట్టి గతంలో కరోనాకు ముందు క్రిష్ణా రైల్వే స్టేషన్లో నిలిచే రైళ్లను నిలుపుతే క్రిష్ణా,మఖ్తల్, మాగనూర్, మరికల్ ప్రాంతాల ప్రజలకు వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు అనుకూలంగా ఉంటుందని ఇన్స్పెక్షన్ కు వచ్చిన దక్షణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కు వివరించి తప్పకుండా కృష్ణ రైల్వే స్టేషన్ లో ప్రజలకు అనుకూలంగా రైళ్లను నిలుపుదల చేయాలని కోరుతూ క్రిష్ణా గ్రామస్తులు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. నిరసన కార్యక్రమంలో మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప,సర్పంచ్ రాధా మహదేవ్,డీకే కిష్టప్ప,మాజీ ఉపసర్పంచ్ లు బర్మాన్పోళ్ల సురేష్, బి శంక్రప్ప, బాలరాజు, బిఆర్ఎస్ నాయకులు బి శంకర్,కాంగ్రెస్ నాయకులు సోలాపూర్ నాగేంద్ర, నర్సిరెడ్డి గౌడ్, శక్తి సింగ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### పార్థివ దేహానికి నివాళులర్పించిన
## బాస్ హనుమంతు నాయుడు



**గద్వాల( ప్రజాజ్యోతి) మార్చ్ 19:** గద్వాల నియోజకవర్గం గట్టు మండలం చాగదోని గ్రామానికి చెందిన పూజారి లక్ష్మణ స్వామి అనారోగ్యంతో మృతి చెందాడు.అట్టి విషయం తెలిసిన వెంటనే గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు వారి స్వగృహానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట, నూర్ పాషా, రాజు నాయుడు, బాబు, నాగరాజు, రంగ స్వామి, మన్సూర్ అలి, వీరేష్, నల్లగట్టు రాముడు, మరియు తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షలు

**గద్వాల మార్చి 19 (ప్రజాజ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్లకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ముగిసినట్లు చీఫ్ సూపర్డెంట్ గోవర్ధన్ శెట్టి ,డిపార్ట్మెంటల్ ఆఫీసర్ శ్రీరాములు తెలిపారు.బుదవారం పరీక్షా సెంటర్ ను సిట్టింగ్ స్క్వాడ్ బృందం నల్లన్న మరియు బాలస్వామి పరిశీలించగా,పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు.బుదవారం పరీక్షలో భాగంగా మొదటి సంవత్సరం రసాయన శాస్త్రం,వాణిజ్య శాస్త్రం సబ్జెక్టులకు జరిగిందని ఇందులో భాగంగా పరీక్షా సెంటర్ కు 105 మంది విద్యార్థులను కేటాయించగా 98 మంది హాజరైనట్లు 7 మంది గైర్హాజరు అయినట్లు వారు తెలిపారు.

## దాహం తీర్చుతున్న మాజి ఎంపీటీసీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి19:** నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలంలో గత మూడు రోజులుగా కొత్తపల్లి మండల కేంద్రమునకు మిషన్ భగీరథ నీరు నిలిచిపోవడంతో త్రాగు నీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న సందర్భంగా కొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటీసి అనితా చెన్నయ్య స్పందించి తన సొంత పొలంలో వేసుకున్న వరి పంట ఎండి పోతున్నా కూడా లెక్క చేయకుండా గ్రామ ప్రజలకు ట్యాంకర్లను ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు తాగు నీరు అందించి దాహం తీర్చుతుండడంతో గ్రామ ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు.

## ఉపాధి హామీ పనులలో ఎలాంటి లోపాలు లేకుండా పనులను సమర్థవంతంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్









**గద్వాల మార్చి 19 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** మల్దకల్ మండలం పెద్దొడ్డి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను ద్విచక్ర వాహనంపై వెళ్లి జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ పరిశీలించారు.ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను పూర్తిస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి,అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు.బుధవారం మల్దకల్ మండలంలోని పెద్దొడ్డి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి,ప్రతి పనికి సంబంధించిన వర్క్ ప్రొఫైల్,ఖర్చు అంచనాలు,నిర్వహణ విధానాలను అధికారుల నుంచి వివరంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి,ఉపాధి హామీ పథకానికి సంబంధించిన రిజిస్టర్లు,వర్క్ ప్రొఫైల్ వివరాలు,పనుల నిర్వహణ తీరు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు.అన్ని రికార్డులు సక్రమంగా నిర్వహించాలనీ,ప్రతి పనికి సంబంధించిన వివరాలు పూర్తిగా నమోదు చేయాలని,అప్‌డేట్ చేయడం తప్పనిసరి అని అధికారులకు ఆదేశించారు.ప్రస్తుతానికి జరుగుతున్న పనుల నుంచి పూర్తయిన పనుల వరకు అన్ని వివరాలు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.ఉపాధి హామీ పనులలో ఎలాంటి లోపాలు లేకుండా పనులను సమర్థంగా నిర్వహించాలని ఆదేశించారు.తదనంతరం, కలెక్టర్ ద్విచక్ర వాహనంపై వెళ్లి నర్సరీని పరిశీలించారు.మొక్కల పెరుగుదల కోసం సరైన సంరక్షణ చర్యలు తీసుకోవాలని,రోజూ నీరు పోసి సంరక్షించాలని సూచించారు. కంపోస్ట్ పిట్ పనులను పరిశీలించి, వ్యర్థాల నిర్వహణను మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. గ్రామంలో డ్రైనేజ్ లీకేజీ సమస్యలపైనా ప్రత్యేక దృష్టి సారించి,వెంటనే సమస్యను పరిష్కరించేలా తగిన చర్యలు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు.పశువుల షెడ్‌ను పరిశీలించి,పశు సంవర్ధన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు ఆహారం,తాగునీరు,పరిశుభ్రత సమర్థంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.అనంతరం మల్దకల్,అమరాయి గ్రామాలను సందర్శించి, అక్కడ జరుగుతున్న సీసీ రోడ్ల పనులను పరిశీలించారు.పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు. కుర్వపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న పౌల్ట్రీ షెడ్ల పనులను పరిశీలించి, పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓలు ఆంజనేయ రెడ్డి, ఉమాదేవి, పంచాయతీ రాజ్ డి.ఈ కబీర్ దాస్, ఏపీఎం సుజాత, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన ఉపాధ్యాయురాలు బి దీప



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 19 (ప్రజా జ్యోతి):** ఆల్ ఇండియా సివిల్ సర్వీసులో జాతీయ స్థాయి ఖో ఖో పోటీలకు మాగనూరు మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయురాలు బి దీప ఎంపికైనట్లు డి ఎస్ ఓ వెంకటేష్ శెట్టి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత జనవరి 23 24 తేదీలలో సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్లో జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ మహిళా రాష్ట్ర స్థాయి కోకో పోటీలలో పాల్గొని క్రీడా ప్రతిభను క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ ఖో ఖో పోటీలకు ఎంపిక అయ్యారని తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున ఈనెల 21 నుండి 24 వరకు న్యూఢిల్లీలో జరుగు జాతీయ స్థాయి ఖో ఖో పోటీలలో పాల్గొనున్నారు. ఈమె మక్తల్ మండల కేంద్రంలోని (జిపి) ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన మాగనూరు మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయురాలు బి దీపను నారాయణపేట జిల్లా క్రీడల అధికారి డిఎస్ఓ వెంకటేష్ శెట్టి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాగనూరు,మక్తల్ మండలం ఎంఈఓలు ఉపాధ్యాయులు బృందం అభినందించారు.

## నూతనంగా నియమితులైన అధ్యాపకులకు స్వాగత సన్మానం



**గద్వాల మార్చి 19 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతనంగా నియమితులైన అధ్యాపకులను ఆహ్వానించి వారికి సన్మానం చేసి గ్రీన్ పెన్ను బహుకరించడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ మాట్లాడుతూ,ఈ కళాశాల పేద విద్యార్థుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేసినందువల్ల వెనుకబడిన మన మండలం,జిల్లాలోని విద్యార్థులను సర్వతో ముఖాభివృద్ధి చేయడానికి అందరూ కంకణ బద్ధులై పని చేయాలని సూచిస్తూ రాబోయే సంవత్సరంలో విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్య పెంచడానికి ఉత్తీర్ణత పెంచడానికి కృషి చేయాలన్నారు.కొత్తగా వచ్చిన అధ్యాపకులలో మాధురి (మ్యాథ్స్), రాఘవేంద్ర (ఎకనామిక్స్), సుధాకర్ (బోటనీ), నీలవేణి (జువాలజీ), ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు రామాంజనేయులు గౌడ్ గోవర్ధన్ శెట్టి, నరసింహులు, భాగ్యలక్ష్మి, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలియజేయడం జరిగింది.

# 21 నుంచి టెన్త్ పబ్లిక్ ఎగ్జామ్స్

**హాజరు కానున్న 670 మంది విద్యార్థులు**
**నిర్ణీత సమయానికి 5 నిమిషాల గ్రేస్ పీరియడ్**

తుంగతుర్తి, మార్చి, 19 (ప్రజాజ్యోతి): ఈనెల 21 నుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 4 వరకు జరిగే ఈ పరీక్షలకు మండల వ్యాప్తంగా 670 మంది విద్యార్థిని,విద్యార్థులు హాజరుకానున్నారు.దీనికోసం మొత్తం మండలంలో 3 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశారు. పరీక్షలు రోజు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 నిమిషాల వరకు నిర్వహిస్తామని మండల విద్యాధికారి బోయిన లింగయ్య తెలిపారు. బుధవారం ఆయన ప్రజా జ్యోతి తో మాట్లాడుతూ... ఫస్ట్ లాంగ్వేజ్ (కాంపోజిట్ కోర్సు) పరీక్ష ఉదయం 9:30 నుంచి 11:30 వరకు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అలాగే సైన్స్ సబ్జెక్టులకు ఫిజికల్, బయాలజీ పరీక్షలకు ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకు జరుగుతుందని, ఒకేషనల్ కోర్సు పరీక్ష ఉదయం 9:30 నుండి 11:30 వరకు నిర్వహిస్తామని వివరించారు. పరీక్షల నిర్వహణ కోసం సిఎస్ లు 3, డివోలు 3 నియమించగా 34 మంది ఇన్విజిలేటర్లను నియమించామని తెలిపారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను www.dse. telangana.gov.in వెబ్సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చని చెప్పారు. నిర్ణీత టైం కన్నా ఐదు నిమిషాల గ్రేస్ పీరియడ్ ఇచ్చామని పేర్కొన్నారు. అయితే విద్యార్థులు కనీసం అరగంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకునేలా ఏర్పాటు చేసుకోవాలని బోయిని లింగయ్య సూచించారు.

# నేడు బీఆర్ఎస్ జిల్లాస్థాయి సన్నాహక సమావేశం

కోదాడ టౌన్ ,మార్చ్ 19 (ప్రజా జ్యోతి): నేడు(గురువారం) సూర్యాపేటలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా స్థాయి సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నామని ఆ పార్టీ కోదాడ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ తెలిపారు. ఆయన ఇక్కడ బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఏప్రిల్ లో నిర్వహించనున్న బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకల నేపథ్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఆయన ముఖ్య అతిథిగా ఈ సమావేశం నిర్వహిస్తున్నామని, నాయకులు, కార్యకర్తలు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని నయీమ్ కోరారు.

ఈ సందర్భంగా ఆయన వెంట పార్టీ నాయకులు దొంగరి శ్రీనివాస్, షేక్ దస్తగిరి, యాకూబ్, అబ్దుల్ తదితరులు ఉన్నారు.

# గూడూరు లో సిఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం

మిర్యాలగూడ, మార్చి 19,( ప్రజాజ్యోతి ): బీసీ కులగణన చేపట్టడంతో పాటు, ఎస్సీ వర్గీకరణ బిల్లును శాసనసభలో,మండలిలోప్రవేశపెట్టి ఆమోదం తెలిపిన నేప థ్యంలో తెలంగాణ రాష్ట్ర



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి బుధవారం మిర్యాలగూడ మండలం గూడూరు లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టేబోయిన రామలింగయ్య యాదవ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కులగణన,ఎస్సీ వర్గీకరణ చేయడం ఎంతో చారిత్రక నిర్ణయం అన్నారు బిల్లులకు ఆమోదం తెలపడంలో తన వంతు పాత్ర పోషించిన మిర్యాల గూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డికి ప్రభుత్వానికి బీసీ,ఎస్సీ కులాల ప్రజలందరూఅండ గా ఉంటారని అన్నారు. ఈకార్యక్రమంలోబొంగరాల వెంకయ్య,రిటైర్డ్ టీచర్ నూక పొంగసాగర్,నూక పొంగ మధు,నూక పొంగ సైదులు,రామగిరిబ్రహ్మం, అమరారపురాంబాబు,ఆకారపు శ్రీధర్,గజ్జి గోపి, మూగల ముసలయ్య, చీమలపాటి వెంకటయ్య, రమావత్ రమేష్,నూక పొంగ లక్ష్మయ్య,ఇంద్రవెల్లి సైదులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు పార్టీ లకతీతంగా పాల్గొన్నారు.

## మల్లు స్వరాజ్యం యువతకు ఆదర్శం

కోదాడ టౌన్ ,మార్చి 19 (ప్రజా జ్యోతి): నిజాం నవాబు గద్దె దిగేంతవరకూ అలుపెరగని సాయుధ పోరాటం చేసిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం నేటి



యువతకు ఆదర్శమని సీపీఎం కోదాడ పట్టణ కమిటీ కార్యదర్శి ఎం.ముత్యాలు అన్నారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో స్వరాజ్యం మూడో వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆనాటి సాయుధ రైతాంగ పోరాట వివరాలు, అది సాధించిన విజయాలు, నేటి యువత కర్తవ్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దాసరి శ్రీనివాస్, గౌరెముచ్చు మరియన్న, గంటా నాగరాజు, ఏడుకొండలు, ఏసోబు, శరబందరెడ్డి, వెంకన్న, వీరభద్రం, సైదులు, ఉపేందర్, వెంకటేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లు స్వరాజ్యం వర్ధంతి వేడుకలు

నిడమనూరు, మార్చి19(ప్రజాజ్యోతి): తెలంగాణ సాయుధ పోరాట యోదురాలు, మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి వేడుకను సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిడమనూరు మండలంలోని వేంపాడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మలికంటి చంద్ర శేఖర్, కుంచెం శేఖర్. వెంపటి మహేష్, నడ్డి నాగరాజు, కూడలి నాగరాజు, యాదయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి పథకం ప్రజల కోసమే

**బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంపై హర్షం**
**ఎమ్మెల్యే మందుల సామేల్ చొరవతో అభివృద్ధి బాటలు**
**రాజీవ్ యువ వికాసం నిరుద్యోగ యువతకు వరం**
**కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజు రెడ్డి**

తుంగతుర్తి, మార్చి19,(ప్రజా జ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టే ప్రతి పథకం పేద ప్రజల కోసమేనని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి అన్నారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ... ప్రజా పాలనలో పేద, ధనిక తేడా లేకుండా చేయడమే ప్రజాస్వామ్యమని, అదే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని అన్నారు. బీసీలకు స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగ రంగాల్లో42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన బిల్లు అసెంబ్లీలో ఆమోదించడాన్ని యావత్ తెలంగాణ సమాజం హర్షిస్తుందని పేర్కొన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతే రేవంత్ రెడ్డి ఆశయం అన్నారు. రాజీవ్ యువ వికాసం నిరుద్యోగ యువతకు వరమని తెలిపారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఒక్కో హామీని ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధిగా నెరవేరుస్తూ వస్తుందని అన్నారు. 6 గ్యారంటీల హామీల్లో ఇప్పటికే పలు పథకాలు



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి మరో హామీ యువ వికాస పథకాన్ని ప్రారంభించారని ఈ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది నిరుద్యోగ యువత లబ్ధి పొందనున్నారని ఒక్కో లబ్ధిదారుడికి రూ.4 లక్షల వరకు రుణం మంజూరు చేసి 60 నుంచి 80% వరకు రాయితీ కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే మందుల సామేల్ చొరవతో తుంగతుర్తి మండల రూపురేఖలు మార్చుకుంటున్నదని, కోట్లాది రూపాయల నిధులతో గ్రామాలన్నీ ప్రగతి బాట పట్టాయని తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా వైద్య విద్య రవాణా సాగునీరు వ్యవసాయంతో పాటు ఇతర రంగాల్లో గణనీయమైన ప్రగతి సాధిస్తుందని పేర్కొన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలని కోరారు.

# పోరాటాల వీర వనిత మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో పజా ఉద్యమాలు చేయాలి

– వర్ధంతి సభలో నేతలు

మిర్యాలగూడ, మార్చి 19,( ప్రజాజ్యోతి ): తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, అమరజీవి కామ్రేడ్ మల్లు స్వరాజ్యం చేసిన ఉద్యమాల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు



వీరేపల్లి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి సభనిర్వహించారు ముందుగా ఆమె చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సిపిఎం సీనియర్ నాయకు లు నూకల జగదీశ్ చంద్ర అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నా డు దొరలు, భూస్వాముల కు వ్యతిరేకంగా పేద ప్రజల కోసం మల్లు స్వరాజ్యం ప్రజా ఉద్యమాలు నడిపారని గుర్తు చేశారు. ఆయుధాన్ని చేత పట్టి పీడిత ప్రజల కోసం ఉద్యమాలు నడిపి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని కొనియాడారు.రజాకాలకు, దొరలకు, భూస్వాములకు ఆనాడే దడ పుట్టించి వీరవనితగా నిలిచారన్నా రు. నేడు ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ప్రజా ఉద్యమాలకుపునాదివేయాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు కార్యకర్తలు, నాయకులు నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని కోరారు. ప్రజా పునాది బలపడినప్పుడే పార్టీ బలోపేతం అవుతుందని అన్నారు. ప్రజా ఉద్యమా లు బలంగా జరిగినప్పుడే మల్లు స్వరాజ్యం కు నిజ మైన నివాళులు అర్పించి నట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు డా.మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగా రెడ్డి, పాదురీ శశిధర్ రెడ్డి, రేమిడల పరుశురాములు, పోలేబొయిన వరలక్ష్మి, గాదె పద్మ, ఆయూబ్, స్వరాజ్యం మనవడు మల్లు వంశీ రెడ్డి, నాయకులు సత్యనారాయణ రావు, తిరుపతి రామ్మూర్తి, గోవర్ధనా, లక్ష్మీనారాయణ, కోటి రెడ్డి, అరుణ,బీబమ్మ, కరిమున్నిసా బేగం, పిల్లుట్ల సైదులు, కోడి రెక్క మల్ల య్య, కౌసల్య, కరీం, వెంకన్న, ఉన్నం వెంకటే శ్వర్లు తదితరులు పాల్గొ న్నారు.

# రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి: గోలి మధుసూదన్ రెడ్డి

**కిసాన్ మోర్చా పొలం బాట కార్యక్రమం**
**ఎండిన వరి పంట కు ఎకరాకు 30 వేల నష్టపరిహారం ఇవ్వాలి**

చిట్యాల మార్చి 19(ప్రజా జ్యోతి): పిల్లాయిపల్లి,ధర్మారెడ్డి కాలువలను సత్వరమే పూర్తి చేసి సాగునీరు అందించాలి అని బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి అన్నారు. చిట్యాల పరిధిలోని శివనేనిగూడెం గ్రామంలో బుధవారం నాడు ఎండిన వరి పొలాలను బిజెపి కిసాన్ మోర్చా పొలం బాట కార్యక్రమంలో ఆయన పాల్గొని ఎండిన వారి పంట పొలాలను పరిశీలించి అనంతరం మాట్లాడుతూ. గర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు ఎండిపోయి నీళ్లు లేక పంట పొలాలు పూర్తిగా పోయిన అన్నదాతలను గుర్తించి ఎకరానికి 30 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఫసల్ బీమా యోజన పథకం ఈ రాష్ట్రంలో ప్రవేశ పెట్టకపోవడంతో పంటలు పైథాన్ గానికి తీవ్ర నష్టం వాటిలిందని వాపోయారు. ఇప్పటికైనా పసల్ బీమా యోజనను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థాయిలో అధికారులు గ్రామాలలోకి వెళ్లి నష్టపోయిన వరి పంటలను పరిశీలించి అంచనావేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బిజెపి పట్టణాధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్,నకిరేకల్ అసెంబ్లీ ఇన్చార్జి నకిరికంటి మొదలయ్య, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కన్నబోయిన మహలింగం యాదవ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న



కిసాన్,కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చికిలంమెట్ల అశోక్,దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్, అంశాల అనిల్ కుమార్,పల్లె వెంకన్న గౌడ్,చంద్రారెడ్డి,రామరాజు నాగరాజు,కన్నెబోయిన మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలకు తీరని అన్యాయం

**బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్**
**రాష్ట్ర జనాభాలో 56 శాతానికి పైగా ఉన్న బీసీలకు 3.4 శాతం నిధులా ఇదెక్కడి న్యాయం**
**అప్పులేమో బీసీలకు సంపదేమో అగ్రవర్ణాలకా**
**బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్**

నల్గొండ మార్చి 19(ప్రజాజ్యోతి ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్లో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ తీవ్ర ఆవేదన



వ్యక్తంచేశారు.బుధవారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కట్టెకోలు దీపెందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మొత్తం 3,04,965 లక్షల కోట్ల బడ్జెట్లో 56 శాతానికి పైగా ఉన్న బీసీలకు కేవలం 11,405 కోట్లు, 3.4 శాతం నిధులు కేటాయించి బీసీల గొంతుకోసి తీరని అన్యాయం చేశారన్నారు. గత సంవత్సరం రాష్ట్ర బడ్జెట్లో బీసీల లెక్కలు లేవనే సాకుతో కేవలం 9,200 కోట్లు కేటాయించిందని కానీ ప్రస్తుతం స్పష్టమైన లెక్క ప్రభుత్వం తేల్చిన తర్వాత కూడా కొత్త సీసాలో పాత చింతకాయ పచ్చడి అన్న చందంగా ప్రస్తుత బడ్జెట్ ఉందని ఎద్దేవాచేశారు. ప్రభుత్వం మారితే బీసీల బ్రతుకులు మారుతాయని ఆశించినా ఫలితం శూన్యంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్తో బీసీలకు ఒరిగిందేమీ లేదని 56 శాతం ఉన్న బీసీలకు కేవలం 3.4 శాతం నిధులు బడ్జెట్లో కేటాయిస్తే ఏవిధంగా బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర సంపద సృష్టించేది, ఉత్పత్తి చేసేది బీసీలని, సగానికిపైగా పన్నులు కట్టేది బీసీలన్నారు. అప్పులేమో బీసీలకు సంపదేమో అగ్రవర్ణాలకా అని ప్రశ్నించారు. ఈ బడ్జెట్ నిధులు రెండున్నర కోట్ల బీసీ జనాభాకు పంచితే చాక్లెట్లు బిస్కెట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. ఇప్పటికే గ్లోబరైజేషన్ లిబరైజేషన్ మార్పుల తర్వాత పెద్ద ఎత్తున యాంత్రీకరణ జరగడంతో పెద్ద పరిశ్రమలు కంపెనీలు రావడంతో చేతివృత్తులు కులవృత్తులు దెబ్బతిన్న కారణంగా బీసీల బ్రతుకులు రోడ్ల పాలవుతున్నాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని 40 వేల కోట్లు కేటాయించి బీసీలపై తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు. అంతేకాకుండా 50 వేల కోట్ల రూపాయలతో బీసీ సబ్ ప్లాన్ ప్రవేశపెట్టి అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యలిజాల వెంకటేశ్వర్లు, నల్గొండ నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, బీసీ యువజన సంఘం నాయకులు శేరి రవీందర్, జక్కలి సాయి కంబాలపల్లి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లు స్వరాజ్యం జీవితం నేటి మహిళలకు ఆదర్శప్రాయం: సిపిఎం నాయకులు

**ఘనంగా మల్లు స్వరాజ్యం వర్ధంతి**

చిట్యాల మార్చి 19(ప్రజా జ్యోతి): పేదల పక్షాన నిలబడి,నిజాం నవాబు పాలనను సవాల్ చేసిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం జీవితం నేటి మహిళలకు ఆదర్శం ప్రాయమని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు.చిట్యాల మండల కేంద్రంలో బుధవారం నాడు స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో జరిగిన కా, మల్లు స్వరాజ్యం వర్ధంతి సభలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు



వేసి జోహార్లు అర్పించారు.తుంగతుర్తి శాసనసభ నియోజకవర్గం నుండి రెండు పర్యాయాలు యం యల్ ఏ గా, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు గా పని చేసి ఎన్నో హక్కుల పరిరక్షణ కోసం కృషి చేశారని కొనియాడారు.బొబ్బిలి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు అరూరి శ్రీను, ఐతరాజు నర్సింహా, యాదయ్య, అక్కెనపల్లి నాగయ్య,జిట్ట స్వామి, గుడిసె లక్ష్మినారాయణ, ఏళ్ల మారయ్య, పాలమాకుల అర్జున్,రుద్రారపు పార్వతమ్మ,కడగంచి అండాలు, నారాయణ రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం పొందడం పై స్వీట్స్ పంపిణి చేసిన బీసీ నేతలు

మిర్యాలగూడ, మార్చి 19,( ప్రజాజ్యోతి ): బీసీలకువిద్యా,ఉద్యోగాల్లో మరియు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రాజకీయ రిజర్వేషన్ లను 42 శాతం పెంచుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రభుత్వం



ప్రవేశపెట్టిన బీసీ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం హర్షనీయమని బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వేంకటేశ్వర్లు ముదిరాజ్ హర్షం వ్యక్తం చేస్తు పట్టణం లోని బీసీ బాలుర వసతి గృహంలో మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ చట్టం బీసీల మొదటి పోరాట విజయం అని అన్నారు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో అసెంబ్లీలో బీసీరిజర్వేషన్లు 42 శాతం పెంచుతూచట్టం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి ,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లతోపాటు , ఈ బిల్లు కు బేషరతుగా మద్దతు తెలిపిన బిఆర్ ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ పార్టీల నేతలకు సమస్త బీసీ సమాజం తరపున ప్రత్యేక ధన్యవా దాలు తెలుపుతున్నామ న్నారు .బీసీ బిల్లు ఆమో దం తదుపరి అమలు కోసం ఢిల్లీ కేంద్రంగా జరిగే పోరాటం పైన అన్ని రాజ కీయ పార్టీలు కలిసి రావా లని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ , నక్క నాగరాజ్, శంకర్, చందు, రవి, సిద్దు, గోపి, కిషోర్, శివ, మున్నా, మహేందర్, నవీన్, వెంకటేష్, దిలీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం.. 30 ఏళ్ల కల సాకారం

- **రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది**
- **ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాస పథకాల్లో ప్రాధాన్యం**
- **ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్**

తుంగతుర్తి, మార్చి 19, (ప్రజాజ్యోతి) ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలపడంతో యావత్ దళిత జాతి కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘానికి యావత్ మంత్రి వర్గానికి,వివిధ రాజకీయ పార్టీలకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పెట్ల శంకర్ తుంగతుర్తి మండల దళిత జాతి పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గత అసెంబ్లీ



ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం ఎన్నో ఏళ్ల ఎస్సీ వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. రాజకీయాలకతీతంగా అన్ని పార్టీలు వర్గీకరణ బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలియజేయడం హర్షనియమన్నారు.

స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ దళితులకు అండగా ఉంటోంది. దశాబ్ధాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణాలర్పించిన దళిత అమరవీరులకు జోహార్లు అర్పిస్తున్నామన్నారు. దళితులకు అండగా ఉంటూ వారి అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, అందుకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం పథకాలలో దళితులకు అవకాశాలు కల్పించడమేనన్నారు.

## జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్లు ఏర్పాటు చేయాలి: డిఎస్పి శివరాం రెడ్డి

**ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్ పరిశీలన**

చిట్యాల మార్చి 19(ప్రజా జ్యోతి): హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి ఆరు లైన్ ల రోడ్డు విస్తరణ పనులు జరుగుతుండగా చిట్యాల మండలం పెద్ద కాపర్తి ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్ ను నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి పరిశీలించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా బ్లాక్ స్పాట్లు దీర్ఘకాలిక సవరణలు ఏర్పాటు చేసి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్కేసి అధికారులకు సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి సిఐ కైగురి నాగరాజు చిట్యాల ఎస్ఐ నకిరేకల్ ధర్మ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదానికి గురైన సీఈవో దేవేందర్‌ను పరామర్శించిన మాజీ జెడ్పీటీసీపడిగెల రాజేశ్వరరావు



సదాశివనగర్ ప్రజా జ్యోతి మార్చి 17 కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం పద్మాజివాడి సింగల్ విండో సీఈఓ కు మరియు సిబ్బందికి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు ఆ విషయం తెలుసుకున్న ఉమ్మడి సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి %దీ=వా% సీనియర్ నాయకుడు పడిగెల రాజేశ్వరరావు బుధవారం బాధితులను పరామర్శించారు విధి నిర్వహణలో భాగంగా సింగిల్ విండో సీఈవో దేవేందర్ మరియు సిబ్బంది రుణాల వసూలు కోసం ఆయా గ్రామాల్లో పర్యటిస్తుండగా వాహనం ముందు టైరు పగిలి ప్రమాదానికి గురి అయింది ఈ ప్రమాదంలో సీఈఓ తో పాటు సిబ్బంది భరత్ బలవంతరావు గాయాలయ్యాయి వారికి మెరుగైన వైద్యం అందించాలని సింగిల్విండో చైర్మన్ గంగాధర్ ను సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో భూంపల్లి మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్ రైతు నాయకుడు గంగాధర్ నడిపి సాయిరెడ్డి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి షబ్బీర్ అలీ చిత్రపటాలకు పాలాభిషేకం



మాచారెడ్డి ప్రజాజ్యోతి మార్చ్ 19. మాచారెడ్డి మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలాగే ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఎన్నో దశాబ్దాలుగా బీసీల కోరిక నెరవేర్చిన అలాగే కుల గణన చేపట్టి భారతదేశంలో మొట్టమొదటిగా బీసీ కుల గణన చేపట్టిన ఘనత రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీకి అని గొప్పగా చెప్పవచ్చు అలాగే తెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్ ఆమోదం జరిగింది. దీనిని పార్లమెంటుకు పంపి అక్కడ ఉన్న బిజెపి దీనికి తొందరగా ఆమోదం చేపట్టాలని యూత్ కాంగ్రెస్ డిమాండ్ చేస్తుంది. దీనిలో భాగంగా మంగళవారం రాత్రి ఘనంగా 60 మంది యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మాచారెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున పాలాభిషేకం చేయడం జరిగింది. షబ్బీర్ అలీ ఆదేశాలతో మరియు యువ నాయకుడు ఇలియాస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్ మాచారెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెల్లాపురం రాజిరెడ్డి, అలాగే ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు బద్రి, యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్, సంతోష్, లక్ష్మణ్, బన్సీలాల్, రోషన్, హుస్సేన్, సాదిక్, దేవేందర్ గౌడ్, భాస్కర్ గౌడ్, జగన్, సంతోష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## బీర్కూర్ ఆంధ్రప్రభ ప్రవీణ్ ఆధ్వర్యంలో ఎస్ఎస్సీ పరీక్ష అట్టలు అందచేయడం జరిగింది



బీర్కూర్ రిపోర్టర్(ప్రజా జ్యోతి) మార్చి 19 కామారెడ్డి జిల్లా బీర్కూర్ పట్టణ కేంద్రంలోని ఈరోజు ఆంధ్రప్రభ ప్రవీణ్ ఆధ్వర్యంలో బీర్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి 148 మంది విద్యార్థులకు 86-87 ఎస్ఎస్సి బ్యాచ్ పరీక్ష అట్టలు, సంబందించిన సామాగ్రి అందచేయడం జరిగింది. ప్రవీణ్ ఆంధ్రప్రభ: మియో వెంకన్న, ఇంచార్జి హెడమాస్టర్ శివరాం, ఉపాధ్యాయులు రాధాకృష్ణ,క్యాకయ్య, ప్రవీణ్ కుమార్, పరమేష్, అశోక్, వెన్నం శ్రీనివాస్ రావు పాల్గొన్నారు

## నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి రాజకీయ శిక్షణ తరగతులు

– ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 19. జాతీయ ఆదివాసీ చైర్మన్ విక్రంత్ భురియ,రాహుల్ బాల్ (సిడబ్ల్యూసి)సభ్యులు జాతీయ ఆదివాసీ ట్రైనింగ్ క్యాంప్ కన్వీనర్,ఆదివాసీ జాతీయ వైస్ చైర్మన్ గిరిజన కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్, పాల్గొన్నారు. శిక్షణ తరగతులు 18, 19, 20 నడుస్తున్నాయి, బుధవారం క్లాసులు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్,ల్యాండ్ సునీల్ ( భూ భారతి ప్రభుత్వ అడ్వైజర్,వ్యవసాయ శాఖ కమిషన్ మెంబర్) రాజకీయ ,సామాజిక ,ఆర్థిక పై మరియు అడవి హక్కుల చట్టాల పైన, పీసా చట్టం, ఆర్ ఓ ఆర్ అలాగే అనేక అంశాల పైన క్లాసులు చెప్పడం జరగింది. వికారాబాద్ జిల్లా అనంతగిరి హరిత హెూటల్ లో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ ట్రైనింగ్ క్యాంపు ప్రోగ్రాంకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా నుండి అబ్జర్వర్ గా కామారెడ్డి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు రాణా ప్రతాప్ రాథోడ్, నునావత్ గణేష్ నాయక్ ఏఎంసి డైరెక్టర్ కామారెడ్డిజిల్లా నాయకులు ,గిరిజన గౌరవ అధ్యక్షులు దరావత్ మోతిలాల్ నాయక్తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి పరీక్షలు రాయాలి



బీర్కూర్ రిపోర్టర్( ప్రజా జోతి)మార్చి 19 కామారెడ్డి జిల్లా బీర్కూర్ బీసీ.వైస్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్స్,పెన్నులు జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ జిల్లా నాయకులు పుట్ట భాస్కర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దత్తు.బాన్సువాడ మండలం : కొత్తబాద్ గ్రామంలో ఉన్న హై స్కూల్ విద్యార్థులు కష్టపడి చదవకుండా ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాదించగలుగుతారని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు జిల్లా నాయకులు పుట్ట భాస్కర్ బీసీ విద్యార్థి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దత్తు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు భయపడకుండా ఏకగ్రత్తతో చదివితే మంచి విజయం మార్కులతో ఉతిర్నత సాదించగలరని వారు అన్నారు. అనంతరం బాన్సువాడ మండల విద్యాధికారి నాగేశ్వరరావు గారి చేతుల మీదుగా కొత్తబాధి విద్యార్థులకూ ఎగ్జామ్స్ ప్యాడ్స్,పెన్నులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాం నాయకులు గోపాల్ సింగ్,రాజా గౌడ్,దత్తు మరియు పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు...

## ఆత్మవిశ్వాసం ఉంటే అద్భుతాలు సాధిస్తారు

– జిల్లా కలెక్టర్ అశీష్ సాంగ్వాన్





కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 19. దివ్యాంగ విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో ఉంటే జీవితంలో అద్భుత ఫలితాలు సాధించవచ్చు అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పేర్కొన్నారు. సమగ్ర శిక్ష కామారెడ్డి జిల్లా మరియు భారతీయ దివ్యాంగుల పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి దివ్యాంగ విద్యార్థుల కు ఉపకరణాలు పంపిణీ శిబిరాన్ని బుధవారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ దివ్యాంగు లను వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు వెన్ను తట్టి ప్రోత్సహిస్తూ వాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని నింపాలన్నారు. ప్రభుత్వం దివ్యాంగులకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. 2014 లో ఒక దివ్యంగా విద్యార్థి సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో టాపర్ గా నిల్చిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జిల్లాలో గుర్తించబడిన 207 మంది దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేశారు. భవిత కేంద్రాలను సమర్థంగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్నటువంటి సహిత విద్య కార్యకలాపాలను వివరించారు. ఈ సందర్భంగా దివ్యాంగ పిల్లలు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి .ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష సమన్వయ కర్తలు నాగ వేందర్,కృష్ణ చైతన్య, వేణుగోపాల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ పతి , ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ సహిత విద్య రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు





బీర్కూర్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి)మార్చి 19 కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం కేద్రం లోని ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన లో భాగంగా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలలోని నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం స్కీం ను ప్రారంభించటం జరిగింది కావున తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి ఆదేశానుసారం బీర్కూర్ మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేయటం జరిగింది అలాగే నిన్న అసెంబ్లీ లో స్సీ వర్గీకరణ,బీసీ రిజర్వేషన్లు ఆమోదించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలపటం జరిగింది ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ బీర్కుర్ మండల అధ్యక్షుడు పోగు పాండు, కిష్టాపూర్ గ్రామ అధ్యక్షుడు ఐనాల సాయిలు, అన్నారం అధ్యక్షుడు సాయిలు, బరంగెడ్గి అధ్యక్షుడు హన్మగొండ, అనిల్, శ్రీనివాస్, బైరాపూర్ యూత్ ప్రెసిడెంట్ అజయ్, సంబాపూర్ బంగారు రవి, హన్మాండ్లు, రామచందర్, పీరయ్య,విఠల్, జగన్, సాజిద్, పిరుగొండ, సతీష్, రాందాస్ వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## చట్టసభలో ఎస్సీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించినందుకు గాను బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు సీఎం ఉపముఖ్యమంత్రి చిత్రపటాలు పాలాభిషేకం చేసిన అధ్యక్షుడు మద్దెల్లి భాగయ్య



సదాశివ నగర్ ప్రజా జ్యోతి మార్చ్ 19 కామారెడ్డి జిల్లాసదాశివ నగర్ మండల కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చిత్రపటానికి మరియు ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క చిత్రపటానికి ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసన సభ్యులు మదన్ మోహన్ చిత్రపటానికి ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కామారెడ్డి జిల్లా మరియు సదాశినగరం మండల నాయకులు ఈ సందర్భంగా ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య మాట్లాడుతూ చట్టసభలో ఎస్సీ రిజర్వేషన్ బిల్లు ఆమోదింప చేసినందుకు గాను మరియు బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించినందుకు మరియు రాజీవ్ యువ వికాసం పథకం అమల్లోకి తీసుకొచ్చి రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు 6000 కోట్లతో ఐదు లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలుస్తూ 75యూనిట్లు ఏర్పాటు చేసి నాలుగు లక్షల రూపాయల లోపు 60 శాతం సబ్సిడీతో అందిస్తున్నందుకు గాను కృతజ్ఞతలు తెలియజేస్తూ పాలభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ ఈర్షద్ నగర మండల అధ్యక్షులు సంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ సంగ్య నాయక్ సొసైటీ చైర్మన్ గంగన్న మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్ నాయకులు సదాశివరెడ్డి ఎస్సీవిభాగం మండల అధ్యక్షులు కవిన్ నగర మండల యూత్ అధ్యక్షులు అన్వేష్ గౌడ్ నాయకులు లింగారెడ్డి గ్రామ అధ్యక్షులు చిందం రాజయ్య ఎస్ఎస్ఎల్ గ్రామ అధ్యక్షులు రాజేందర్ చిన్నమన్ రాజయ్య కొమ్ము సాయిలు తదితరులు సీనియర్ నాయకులు గ్రామస్తులు పాల్గొని పాలాభిషేకం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి నూతన చైర్మన్ నియామకం



మాచారెడ్డి, మర్చి19(ప్రజాజ్యోతి): మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ గ్రామంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంకు నూతన చైర్మన్ గా శనిగరం కమలాకర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ నియామకాపత్రాన్ని అందజేసినట్లు నూతన చైర్మన్ తెలిపారు. నూతన చైర్మన్ నియామకంతో దేవాలయంలో బుధవారం సుదర్శన హెూమాలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. నూతన చైర్మన్ నియామకం అయినా కమలాకర్ రెడ్డికి పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర శాసనసభలకు 42 శాతం బీసీలకు రిజర్వేషన్



బీర్కుర్ రిపోర్టర్( ప్రజా జ్యోతి) 19 ఈరోజు బీర్కూర్ మండలం బరంగ్ ఎడ్గి గ్రామంలో రాజీవ్ వికాస్ మరియు బీసీలకు 42% రిజర్వేషన్లను సభలో ఆమోదించినందుకుగాను ఈరోజు సిఎం రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేంజర్ల అనిల్ కుమార్, లక్కపల్లి శ్రీనివాస్, అమృత్, హన్మగొండ, గౌతం, హనుమాన్లు, అంజయ్య, సాయిలు,అంజు, అశోక్,అంబుగొండ,వివేక్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


## పదవ తరగతి పరీక్షల నిర్వహణ కేంద్రాలను మండల అధికారి నాగేశ్వరరావు పరిశీలించారు



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి మార్చి19.కామారెడ్డి జిల్లా బాన్సువాడలో జనవరి 21న జరగనున్న 10వ తరగతి పరీక్షల నిర్వహణకు మండలంలో సిద్ధంగా ఉన్న పరీక్షా కేంద్రాలను మండల విద్యాశాఖాధికారి నాగేశ్వర్ రావు పరిశీలించారు. మొత్తం 5 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాలలో 1180 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, సౌకర్యం, ఫర్నిచర్ తదితర ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సమయానికి వచ్చి నిర్భయంగా పరీక్షలు రాయాలని తెలిపారు.

## మామిడి తోటల సంరక్షణ

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 19. వేసవిలో ఎండ తీవ్రత నుండి మామిడి పూత మరియు కాతను రక్షించుకొనుటకు చేయ



వలసిన పనులు. ప్రతి మొక్కకు 6 నుండి 8 డ్రిప్పర్లతో రోజుకు 3 గంటలు బిందు నీటి పారుదల ఇవ్వాలి. ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున. నేలలో తేమ న వం త ు ల్య త న ు కాపాడుకోవడానికి ఉదయం 1.50 గంటలు మరియు సాయంత్రం 1.5 గంటలు నీటిపారుదల ఇవ్వాలి. డ్రిప్పర్లను చెట్టు కాండం నుండి 1.5 మీటర్ల దూరంలో ఉంచాలి. డ్రిప్పర్ యొక్క స్థానాన్ని క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. పండ్ల పెరుగుదలను వేగవంతం చేయడానికి 10 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న చెట్లకు 500 గ్రాముల యూరియా మరియు 500 గ్రాముల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేయండి. త్రిప్స్ గమనించినట్లయితే లీటరు నీటికి ఫిప్రోనిల్ 2 మి.లీ. చల్లండి. మామిడి తోటకు ప్రతిరోజూ క్రమం తప్పకుండా నీటిపారుదల ఇవ్వడం వాతావరణ మార్పు ప్రభావాలను తగ్గించడానికి కీలకం. ఇది అత్యంత వాతావరణ ఉపశమన వ్యూహం. సాధారణంగా మామిడి తోట వ్యాపారులు తక్కువ నీటిపారుదల లేదా ప్రత్యామ్నాయ రోజులలో ఇస్తే ఒత్తిడి మరియు పండ్లు రాలిపోతాయి.

# పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ గారి పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ చట్టం

జగదేవపూర్:మార్చి19(ప్రజాజ్యోతి)
ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీ తీర్మానాన్ని స్వాగతిస్తున్నా ము తెలంగాణ మాదిగ అమరవీరుల ప్రాణ త్యాగం అదేవిధంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగిన 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం అనంతరం ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం మండల కేంద్రమైన జగదేవపూర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించడం జరిగింది. మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోసాన్ పల్లి రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జగదేవపూర్ మండల అధ్యక్షులు , మాసపాక యాదగిరి మాదిగ జేఏసీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటమే ఎస్సీ వర్గీకరణ విజయానికి నాంది అని తెలియజేయడం జరిగింది. ఎందరో మాదిగ అమరుల త్యాగం మరువలేదు అన్నారు. మందకృష్ణ మాదిగ గారిని జాతి ఎప్పుడు మరవదని వారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.



అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపడం ధన్యవాదములు తెలుపడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి గౌరవ మంత్రి దామోదర్ రాజా నరసింహ మంత్రివర్గ ఉప సంఘానికి ఏక సభ్య కమిషన్ షమీం అత్తర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించడానికి సహకరించిన వివిధ రాజకీయ అన్ని రాజకీయ పార్టీలకు కుల సంఘాలకు ప్రజా సంఘాలకు మేధావులకు మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అనంతరం మిఠాయి పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకోవడం జరిగింది. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎంజేఫ్ జిల్లా అధ్యక్షులు గుర్జకుంట రామస్వామి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గడ్డం వెంకటేష్, దప్పు సాయి, మండల ప్రచారకార్యదర్శి పైసా స్వామి, బైండ్ల సంఘము మండల కన్వీనర్ బండ్ల చిరంజీవి, జేఏసీ ఉపాధ్యక్షులు గడ్డం సురేందర్, కర్రే పద్మ రావు, కర్రే తిరుపతి, లింగారి కరుణాకర్, ఎమ్మార్పీఎస్ కోశాధికారి కూడారపు బాబు,ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు గొల్లపల్లి రవీందర్, తూర్కపల్లి అరుణ్,కర్రే కిరణ్, నిర్మల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు కర్రే అశోక్, ఇటిక్యాల గ్రామ అధ్యక్షులు కడప కుమార్ తిమ్మాపూర్ గ్రామ అధ్యక్షులు పోసాన్ పల్లి రమేశ్ తిగుల నర్సాపూర్ అధ్యక్షులు మాసపాక యాదగిరి జంగారెడ్డిపల్లి అధ్యక్షులు నర్సింలు మునిగడప అధ్యక్షులు సతీష్ దౌలాపూర్ గ్రామ అధ్యక్షులు నాగరాజు వటిపల్లి రాములు,ఎల్లయ్య తిమ్మాపూర్ కిష్టయ్య, స్వామి, వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాలొగొన్నారు.

## చాట్లపల్లిలో తాగునీటికి సమస్య

జగదేవపూర్: మార్చి19(ప్రజాజ్యోతి)
జగపూర్ మండలం చర్లపల్లి గ్రామంలో గత నాలుగైదు రోజులుగా తాగునీటి సమస్య ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ నుండి తాగునీరు రాకపోవడంతో గ్రామంలో తాగునీటి సమస్య ఏర్పడిందని గ్రామస్తులు తెలిపారు. తాగునీటి సమస్య తీర్చాలని సంబంధిత అధికారులను కోరగా ఎవరు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ప్రతిరోజు పంట పొలాల నుండి నీరును తీసుకురావడానికి నానా ఇబ్బందులు పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. అసలే వేసవికాలం తాగునీటి సమస్య ఏర్పడడంతో అధికారులు స్పందించి గ్రామంలో తాగునీటి సమస్య తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.



### పదవ తరగతి విద్యార్థులకు ప్యాడులు పంపిణీ చేసిన
## రాంసాగర్ గ్రామ యువకులు

రాయపోల్ మార్చి 19 ప్రజా జ్యోతి:
రాయపోల్ మండలంలోని రాం సాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 10వ తరగతి విద్యార్థులకు గ్రామానికి చెందిన యువకులు కాసాకిష్టయ్య దండు జగన్ లు మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఐదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ఫ్యాడ్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ






అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు ఎల్లవేళలా కృతజ్ఞతగా ఉంటామని వారి సహకారంతో విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత చదువులు చదువుకోవాలని విద్యార్థులకు ఆయన అన్నారు. అన్ని దానాల కన్నా విద్యా దానం గొప్పదని ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల కోసం ఎగ్జామ్ ప్యాడ్ పంపిణీ చేసిన వారికి పాఠశాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గోవర్ధన్ సి ఆర్ పి లు స్వామి యాదగిరి పాఠశాల బృందం విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ చొరవ తోనే కూడవెల్లి కి గోదావరి జలాలు

### మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

తొగుట మార్చ్ 19 (ప్రజా జ్యోతి) : తెలంగాణ ప్రధాత, తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ చొరవ తోనే కూడవెల్లి వాగుకు గోదావరి జాలాలతో జలకళ వొచ్చిందని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. కూడవెల్లి వాగు లోకి నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి కి స్పందించి నీటిని విడుదల చేసిన రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, విడుదల చేయించిన ఎమ్మెల్యే కు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.



తెలంగాణ వొస్తేనే మన కరువు గోస తీరుతుందని చెప్పిన కెసిఆర్ కేవలం మూడేళ్ల లో కాళేశ్వరం నుండి కొండపోచమ్మ ప్రాజెక్టు వరకు పూర్తి చేసి గోదావరి జలాలను పారించడం జరిగిందన్నారు. కట్టిన ఇల్లు పెట్టిన పొయ్యి అన్నట్లు ప్రాజెక్టులు నిర్మించి, నీళ్లతో ఉన్నప్పటికీ కేవలం గేట్లు విడవడానికే ప్రభుత్వం కు కష్టమవుతుందన్నారు. మల్లన్న సాగర్ నిర్మించిన తర్వాతే గోదావరి జాలలతో జీవనది గా మారిందన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం కు రైతులపై చిత్త శుద్ధి లేదని, రుణమాఫీ అసంపూర్తిగా అమలు చేశారని, రైతుబంధు సక్రమంగా వేయలేదన్నారు.. ప్రభుత్వంలు వొస్తుంటాయి పోతుంటాయి కానీ, ప్రజల కోసం చేసిన పనులే కలకాలం నిలిచిపోతాయన్నారు.. రాజకీయ విమర్శలు పక్కన పెట్టి ప్రాజెక్టుల ఉప కాలువలు పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలన్నారు.. మల్లన్న సాగర్ నుండి కూడవెల్లి వాగులోకి 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారని తెలిపారు.వాగు ప్రవహిస్తున్నందున వాగు పరివాహక రైతులంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, స్టేషనరీ అందజేత

### మిత్రుని జ్ఞాపకార్థం 1999-2000 బ్యాచ్ విద్యార్థుల చేయూత

చిన్నకోడూర్ మార్చి 19(ప్రజా జ్యోతి):
అకాల మరణం పొందిన మిత్రుని జ్ఞాపకార్థం. రామంచ ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, స్టేషనరీ, నోట్ బుక్స్ అందించి మిత్రుత్వాన్ని చాటుకున్నారు.




బుధవారం రామంచ ఉన్నత పాఠశాల 1999-2000 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఇటీవల అకాల మరణం చెందిన ఎడ్ల శ్రీకాంత్ రెడ్డి జ్ఞాపకార్థం 15 వేల విలువగల సామాగ్రిని 225 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఎస్ఎస్‌ఎస్సి బ్యాచ్ విద్యార్థులు అందించిన చేయూతను గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమాలో ప్రధాన ఉపాధ్యాయులు సత్తవ్వ, అబ్దుల్ షరీఫ్, అమ్మ కమిటీ చైర్మన్ భారతమ్మ, మిత్ర బృందం సభ్యులు బాలస్వామి, సుధాకర్, నాగరాజు, కనకయ్య ఎల్లం, రాజేశం, నాగరాజు ,యాదయ్య, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు సిసి రోడ్లు ప్రారంభించిన బిజెపి మండల అధ్యక్షులు మంకిడి స్వామి

రాయపోల్ మార్చి 19 ప్రజాజ్యోతి
రాయపోల్ మండలంలోని వివిధ గ్రామాలలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో గ్రామానికి 10 లక్షల చొప్పున సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంజూరు చేశారని రాయపోల్ మండలం బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మంకిడి స్వామి అన్నారు రాయపోల్ మండలంలోని పెద్ద ఆరేపల్లి గ్రామంలో 10 లక్షల రూపాయలతో సిసి రోడ్డు ను మండల పార్టీ అధ్యక్షుడు తో పాటు బిజెపి మండల నాయకులు కార్యకర్తలు కొబ్బరికాయ కొట్టి సీసీ రోడ్డును ప్రారంభించారు అదేవిధంగా కొత్తపల్లి వడ్డేపల్లి గ్రామాల్లో సిసి రోడ్లను శంకుస్థాపన చేసి మంకిడి స్వామి ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 60 లక్షల రూపాయల సిసి రోడ్లు పనులు మంజూరు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు చేయించారని వారు అన్నారు భాగంగా పెద్ద ఆరేపల్లి వడ్డేపల్లి కొత్తపల్లి గ్రామాలకు ప్రతి గ్రామానికి రూ.10లక్షలు మంజూరయ్యాయని దాంట్లో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణానికి మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు బుధవారం శంకుస్థాపన చేశారు మాధవనేని రఘునందన్ రావు మండలంలోని గ్రామాలలో ప్రతి గల్లీకి సిసి



రోడ్డు పనులకు నిధులు మంజూరు చేస్తారని మంకిడి స్వామి అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మాదాస్ వెంకట్ గౌడ్ రాజా గౌడ్ కృష్ణ స్వామి రాజు లు పాల్గొన్నారు .

## బిఆర్ఎస్వి మాజీ సర్పంచ్లను అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా ముందస్తు అరెస్ట్

జహీరాబాద్, మార్చ్ 19( ప్రజా జ్యోతి న్యూస్ )
నియోజకవర్గ న్యాల్కల్ మండలంలో గల బుధవారం సర్పంచ్ పెండింగ్ బిల్లులు ఇవ్వలని అసెంబ్లీ ముట్టడి కి వెళ్లకుండా ముందస్తు గా హద్నూర్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.తమ పదవి కాలంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న బిల్లులు చెల్లించాలని కోరుతూ రాష్ట్ర సర్పంచుల బుధవారం జహీరాబాద్ నుండి




హైదరాబాద్ తరలి వెళ్తున్న న్యాల్కల్ మండల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ లను బిఆర్ఎస్ వి నాయకులను అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారు బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, జట్గొండ మారుతీ, చంద్రప్ప, సర్పంచ్ ల బిల్లులు ఇవ్వకుండా అరెస్ట్ చేయడం మంచింది కాదు. కాబట్టి ప్రభుత్వం వెంటనే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్వి నాయకుల అరెస్టులు అప్రజాస్వామికం

జహీరాబాద్, మార్చ్ 19( ప్రజా జ్యోతి న్యూస్ )
ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమాలకు పురిటి గడ్డ అని ఝరాసంగం మండలం మేధపల్లి తాజా మాజీ సర్పంచ్



మండల బిఆర్ఎస్ యువనాయకులు పరమేశ్వర్ పాటిల్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న బిఆర్ఎస్ నాయకు లను ఎక్కడిక్కడ ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం హేమమైన చర్య అన్నారు. ఉస్మానియా యూనివర్శిటీలో నిరసనల కార్యక్రమాలు రద్దు చేసే సర్క్యులర్ ప్రతిపాదనను వెంటనే రద్దు చేయాలి అని లేదంటే ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేస్తాం అని ఈ సందర్భంగా పరమేశ్వర్ పాటిల్ అన్నారు. టిఆర్ఎస్వీ నాయకులు, అదే విధంగా దేవరం పల్లి తాజా మాజీ ఉప సర్పంచ్ శంకర్ యాదవ్, ప్యాలవరం తాజా మాజీ ఉపసర్పంచ్ మాణిక్ యాదవ్ లు మాట్లాడుతూ అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్నా మాకు ముందస్తుగా అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నిండమే అప్రజాస్వామికం అయిపోయింది. ఈ కాంగ్రెస్ పాలనలో అని సామాజిక ప్రజా ఉద్యమాలకు వేదికైనటువంటి ఓయులో నిరసన కార్యక్రమాలు రద్దుకు సర్క్యులర్ జారీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ మూర్ఖత్వపు చర్య అని మండిపడ్డారు. ప్రతి పక్షంలో ఉన్నపుడు ఇదే ముఖ్య మంత్రి అయినా రేవంత్ రెడ్డి దొడ్డి దారిన ఉస్మానియా యూనివర్శిటీ లో నిరసన కార్యక్రమాలు చేయొచ్చు గానీ ప్రజాస్వామ్య పద్ధతిలో విద్యార్థులు నిరుద్యోగ, విద్య, వైద్యం, నీళ్లు, నిధులు నియామకాల కోసం మరియు ప్రభుత్వ తీరును ఎండగట్టి ప్రజా సమస్యల పై ప్రశ్నిస్తే మాలాంటి యువకులను అరెస్ట్ చెయ్యడం. విడ్డురం అని.విద్యార్థి లోకం నేడు నక్సలైట్లు గా అభివర్ణిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో టిఆర్ఎస్వి అద్వర్యంలో విద్యార్థుల పక్షాన పోరాడి మరిత పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి

**-ఆందోల్ తాసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు**

అందోలు, మార్చి19 (ప్రజా జ్యోతి):
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరుగారంటీల హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మండల బిజెపి నాయకులు అందోల్ తాసిల్దార్ కి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శివచందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఏ హామీల పేరుతో అయితే ఓట్లు అడిగిందో ఆ హామీలు వెంటనే నెరవేర్చాలని ఎమ్మార్వో ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా ఆరు గ్యారంటీలు పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని విమర్శించారు. తెల్లారే ఇస్తానన్న రేషన్ కార్డులు కూడా ఇప్పటివరకు అప్లికేషన్లు స్వీకరణ ధశలోనే ఉండడం కాంగ్రెస్ పార్టీ పనితనానికి నిదర్శనం అన్నారు. అమలు సాధ్యంకాని



హామీలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వాయిదాల మీద వాయిదాలు వేస్తూ కాలం వెళ్ళదీస్తుంన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా ప్రజల పక్షాన పోరాడుతామని అందుకోసం అవసరమైతే ఉ ద్యమాలు కూడా చేస్తామని అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ జెడ్పిటిసి భూమయ్య, సీనియర్ నాయకులు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## వర్తమాన కాలపు సామాజిక పరివర్తకుడు మందకృష్ణ మాదిగ

### వర్గీకరణ విజేత మందకృష్ణ మాదిగ

### డప్పోల్ల రమేష్, ప్రముఖ కవి-రచయిత

జహీరాబాద్, మార్చ్ 19( ప్రజా జ్యోతి న్యూస్ )
ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ సమన్వయంలో జహీరాబాద్ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి ఉల్లాస్ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించిన నేపథ్యంలో జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ శ్రేణులు అతిథి గృహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాదిగల ఉద్యమ నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ శ్రేణులు పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా ప్రముఖ కవి, రచయిత వేల గొతులు లక్షల డప్పులు మహా కళా ప్రదర్శన రాష్ట్ర కో- ఆర్డినేటర్ డప్పోల్ల రమేష్ హాజరయ్యారు. పాలాభి షేకం అనంతరం ఆయన మాదిగ అమర వీరుల చిత్రపటాలకు పూలు వేసి నివాళులర్పించారు. మాదిగ అమర వీరుల స్వప్నం వర్గీకరణ. కనుక ఈ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విజయం అమర వీరులకు అంకితం అని అన్నారు. మూడు దశాబ్దాల ఉద్యమ ప్రస్థానంలో మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేసి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీ కరణను సాధించడం హర్షనీయ మన్నారు. ముప్పై ఏళ్లుగా ఉద్యమాన్ని నడిపిన అలిసిపోని నాయకుడు మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో ఆయన చెప్పిన మాటను శాసనంగా భావించి నిర్విరామంగా పోరాటం చేసిన ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల కార్యకర్తలందరికీ అభినంద నలు తెలియజేశారు. దండోరా ఉద్యమం ఒక చారిత్రాత్మక విజయాన్ని సాధించింద ని అన్నారు. ఈ ఉద్యమాన్ని నడిపి విజయతీరాలకు చేర్చిన మందకృష్ణ మాదిగ వర్తమాన కాలపు సామాజిక పరివర్తకుడిగా, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విజేతగా చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా




మండలాల అధ్యక్షులు టింకు, మైఖేల్, రవి కుమార్, నిర్మల్, ప్రభాకర్,సుదీష్, రమేష్, దయానంద్, పద్మారావు, నవీన్ కుమార్, రాయికోటి నర్సింలు, మాచి కొడుకు రత్నం, ప్రకాష్ మాదిగలు ఎంఈఎఫ్ నాయకులు రాంచందర్, వరాల్, ప్రవీణ్, సుధాకర్, శివకుమార్, జయరాజ్, మోజెస్, మోహన్ మాదిగలు మరియు నాయకులు సురేష్, రాజు, మధు, శివప్ప, జాన్, శ్రీనివాస్, సంగన్న, పెంటన్న, పక్షిరాజు, పవన్, రవి, సురేష్, జైపాల్, ప్రణయ్, ప్రిన్సీ, షాలేమ్, మనోజ్, సంపత్ మాదిగలు తదితరులు పాల్గొన్నారు




## మహిళలకు నెలకు రు.2500, తులం బంగారం ఉట్టి మాటేనా

**టిఆర్ఎస్ పార్టీ మైనారిటీ యువ నాయకుడు మహమ్మద్ సోహెల్**

జహీరాబాద్, మార్చ్ 19( ప్రజా జ్యోతి న్యూస్ )
మహిళలకు నెలకు రు.2500, తులం బంగారం ఉట్టి మాటేనా టిఆర్ఎస్ పార్టీ మైనారిటీ యువ నాయకులు మహమ్మద్ సోహెల్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళాలను మోసం చేసిందని శాసన మండలిలో ఎమ్మెల్సీ కవిత అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఇవ్వడం కుదరదు అని చెప్పడం ఏంటాని యావత్తు తెలంగాణ మహిళలకు నెలకు 2500, కళ్యాణమస్తు క్రింద తులం బంగారం ఇస్తామని గద్దెనెక్కిన క మోసం చేయడం ఏంటాని ప్రశ్నించారు. 15 నెలలైనా ఈ హామీలు ఎందుకు నిలబెట్టుకోవట్లేదని నిలదీశారు. రాష్ట్రం లో 51%ఉన్న మహిళాలు ప్రభుత్వం నికి సరైన సమయం లో బుద్ధి చెబుతారని ఆడపిల్లల ఉసురు ఊరికే పోదాన్ని రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీ మ్యూలం చెలించుకోక తప్పదని టిఆర్ఎస్ పార్టీ మైనారిటీ యువ నాయకులు మహమ్మద్ సోహెల్ అన్నారు.



## కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బి బ్లాక్ సేవాదళ్ అధ్యక్షుడిగా మహమ్మద్ అజామ్ నియమం

• టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి మర్యాదపూర్వకంగా ధన్యవాదాలు



**కుత్బుల్లాపూర్ మార్చ్ 19(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బి బ్లాక్ సేవాదళ్ అధ్యక్షుడిగా నియమించబడిన మహమ్మద్ అజామ్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలపడం జరిగింది.

## నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేసే కార్మికులకు 7వ తేదీ లోపు జీతాలు చెలించాలి

– ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాస్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 19(ప్రజా జ్యోతి) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో పని చేసే కార్మికులకు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి నెల జీతలు సమయానికి రాకపోవడం వల్ల నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ షాబీర్ అలీ కి ఏఐటీయూసీ నాయకులు పాలాభిందేల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వి. శ్రీనివాస్, ఏఐటీయూసీ మున్సిపల్ రంగం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఉజ్జయిని హరినాథ్ రావు ముఖ్య అధితిగా హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో పని చేసే కార్మికులు మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి నెల జీతం ఆలస్యంగా వస్తుంది. దాని వాళ్ళ వారు ఇల్లు కిరాయిలు ఇతర నిత్యావసరాలకు ఇబ్బంది కలుగుతుంది కనుక కనీసం ప్రతి నెల 7వ తేదీ లోపు జీతాలు చెల్లించాల్ని డిమైండు చేశారు. జీతభాత్యాల, వేతనాల చట్టం ప్రకారం ప్రతి నెల 7వ తేదీ లోపే చెలించాలని వారు గుర్తు చేశారు. కనుక వెంటనే జీతాలు చెలించాలని వారు డిమైండు చేశారు. అలాగే మున్సిపల్ కార్మికులకు చెప్పులు, చీపురులు, మిగతా కిట్ ఇవ్వవాలని వారు కోరారు.

## సీసీ రోడ్డు పనులు ఆగిపోవడంతో శివానగర్ ప్రజల ఆవేదన వ్యక్తం

• స్పందించని జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులు



**కుత్బుల్లాపూర్ మార్చ్ 19(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని శివనగర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభమై చాలా రోజులు కావస్తుం దని పనులను త్వరగా పూర్తి చేయాలని స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ నాలుగు ఐదు సార్లు సంబంధిత అధికారులు డిప్యూటీ కమిషనర్‌ని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ని, డి.ఈని, డివిజన్ ఏఈతో సూచించడం జరిగింది. కానీ శివానగర్‌లో జరిగే అభివృద్ధి పనుల్లో భాగంగా సిసి రోడ్ పనులను జరగకుండా ఆపాలని కొంతమంది అధికార పార్టీ నాయకులు ఫోన్లు చేసి పనులు నిలిపివేయాలని కోరినారని అధికారులు స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ కి తెలియజేయడం జరిగింది. కావున గాజులరామారం సర్కిల్ -26 డిప్యూటీ కమిషనర్ ఇప్పటికైనా స్పందించి జగద్గిరిగుట్ట డివిజన్ లోని శివానగర్ లో సీసీ రోడ్డు పనులు సంబంధిత అధికారులకు తెలియజేసి తక్షణమే పనులు ప్రారంభించాలని కార్పొరేటర్ జగన్ కోరినారు. సిసి రోడ్ పనులు ప్రారంభించక పోతే పెద్ద ఎత్తున జోనల్ కమిషనర్ ఆఫీస్ ఎదురుగా ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శివనగర్ అధ్యక్షులు నాగరాజు, డ్రి. విట్టల్, భాస్కర్ రెడ్డి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

• ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, మార్చి 19 (ప్రజా జ్యోతి) :** అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించ కుంటే ఎంతటి వారైనా సహించేది లేదని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరే టర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవ ర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి ప్రధాన రహదారిలోని ఎల్లమ్మ చెరువు వద్ద నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గోవింద్ హోటల్ చౌరస్తా నుండి ఎల్లమ్మ చెరువు వరకు జరుగుతున్న వరద నీటి పైప్ లైన్ పనులు, సీసీ రోడ్డు నిర్మాణ పనులలో భాగంగా పైప్ లైన్ పనులన్నీ పూర్తయ్యాయని అన్నారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులు కూడా త్వరలోనే పూర్తిచేస్తామని అన్నారు. ప్రధాన రహదారి కావడంతో ట్రాఫిక్ ను మల్లిస్తూ, సీసీ రోడ్ల నిర్మాణ పనులను దశలవారీగా పూర్తిచేస్తూన్నామని తెలియ చేసారు. ఎల్లమ్మ చెరువు వద్ద నిర్మిస్తున్న సీసీ రోడ్డును నాణ్యత ప్రమాణాలతో యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్ కు తెలియచేసారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, కుమార్, రామకృష్ణ, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాంట్రాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి కృషి

• హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి19( ప్రజా జ్యోతి :** కాలనీల పర్యటనలో భాగంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస కాలనీ లో పర్యటించారు.కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కాలనీవాసులు శ్రీనివాస కాలనీ నుండి శ్రీ పద్మావతి కాలనీ ప్రధాన రోడ్డు మార్గంలో వరద పైప్ లైన్ పైప్ లైన్ సదుపాయం లేకపోవడంతో వర్షాకాలంలో రోడ్లపై నీరు నిలిచి కాలనీవాసులు అవస్థలు పడుతున్నారని, కాలనీవాసులు స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కళ్యాణ్ మాట్లాడుతూ వర్షాకాలంలోపు శ్రీనివాస కాలనీ నుండి శ్రీ పద్మావతి కాలనీ ప్రధాన రోడ్డు మార్గంలో వరద నీటి పైప్ లైన్ నిర్మాణం చేపట్టే విధంగా తన వంతు కృషి చేస్తానని,కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది. హయత్ నగర్ డివిజన్ పరిధిలో కాలనీవాసులకు ఎలాంటి సమస్యలు తలెత్తిన తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు అమర్నాథ్, చంద్రశేఖర్,జగన్మోహన్,ఆది రెడ్డి,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మాటకు కట్టుబడి ఉంటుంది



• కామారెడ్డి డిక్లరేషన్ అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం
• రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తామని కామారెడ్డి లో ప్రకటన
• ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ సూచన ప్రకారం చర్యలు
• అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టి పాస్ చేయించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం
• భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తుంది
• కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి

**కూకట్ పల్లి, మార్చి 19 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కేటాయిస్తూ అసెంబ్లీలో బిల్లు పెట్టి పాస్ చేయించడం అభినందనీయమని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గం లోని ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరుందిన కే.పి.హెచ్.బి కాలనీలో ఎస్ ఎస్ ఆర్ కార్యాలయం వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీ దేశంలో ప్రాజెక్టులు కట్టింది, పరిశ్రమలు పెట్టి ఈ దేశ అభివృద్ధిలో కీలక భూమిక పోషించిందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కేటాయిస్తామని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టి ఆమోదింప చేయడం బీసీ వర్గాలకు భవిష్యత్తులో రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా ఎంతో న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో సైతం ఇచ్చిన హామీల కట్టుబడి పని చేస్తూ రాష్ట్ర సమాగ్రాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్లతోపాటు ఎస్సీ రిజర్వేషన్ల బిల్లు సైతం అసెంబ్లీలో పెట్టి ఆమోదింప చేయడం ఇది దేశ రాజకీయ చరిత్రలో మరుపురాని ఘట్టమన్నారు. కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి సంజీవరావు, కంటెస్టెడ్ కార్పోరేటర్ బి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుమార్ యాదవ్, రాజు ముదిరాజ్, కొమ్ము బాబురావు, గిరి నాయుడు, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యాభివృద్ధి కోసమే జీవితం అంకితం - ఎమ్మెల్యే మల్లారెడ్డి





**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ 19 ప్రజా జ్యోతి :** ఉన్నత విద్యావంతులను తాయారు చేయడమే తన జీవిత ఆశము అని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు బుధవారం బోయినపల్లి అయన నివాసం వద్ద మల్లారెడ్డి ఆయన సతీమణి కల్పన రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు టీంకు గౌడ్ అద్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులూ కార్యకర్తలు అభిమానులు, ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్బంగా అయన మాట్లాడుతూ.. గత 49 సంవత్సరాలుగా ఈ ప్రాంతం లో విద్యాభివృద్ధికోసం అనేక విద్య సంస్థలు నెలకొల్పి ఎంతోమంది ఉన్నత విద్యావంతులను ఈ సమాజానికి అందించనని ఈ ప్రయాణం లో తనకు తోడున్న తన సతీమణి కల్పన రెడ్డి తోనే సాధ్యమైంది అన్నారు. ఒక్కపురుషుని విజయం వెనుక మహిళా వుంటుందనే నానుడి ఎంతనిజమో తన వెనుక తన సతీమణి సహకారం కూడా అంతే ఉందని సంతోషం వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు ఎంపీ, ఎమ్మెల్యే మంత్రిగా సేవలను అందించాను అని ఈ తరుణంలో పలు విద్య సంస్థలు నెలకొల్పి ఎందరో ఇంజనీర్లను, డాక్టర్లను తయారు చేసేందుకు ఆదేవుడు తనకు అవకాశం కల్పించిందనుకు సంతోషంగా ఉందన్నారు, దేవుడు నాకు ఏమి బాకీలేదని తానే దేవుడికి రుణపడి వున్నాను అందుకే రాబోయే జీవితం మొత్తం ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తూ వేలాదిమంది డాక్టర్లు ఇంజనీర్లను తయారు చేస్తానని అన్నారు. ఈ సందర్బంగా అభిమానులు ఆ దంపతులను గజమాల పులా దండలతో ఘనంగా సత్కరించారు. ఈ ఆనంద సమయం లో మల్లారెడ్డి అయన సతీమణి కల్పన రెడ్డి లు %ఈఅ% పాటలతో డాన్స్ చేసి అందరిని అలరించారు. కార్యక్రమం లో కంటోంమ్నెట్ బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్, అడ్వొకేట్ సులేమాన్, బీఆర్ఎస్ నాయకులూ, జగన్ రెడ్డి, అజయ్ యాదవ్, రణధీర్ రెడ్డి, శ్రీవాణి, రశ్మిత రాజ్, మేడ్చల్, కంటోన్మెంట్ నియాజకవర్గాల నాయకులూ, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గున్నారు.

కార్యకర్తలు అభిమానుల తోకలిసి డాన్స్ చేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఆయన సతీమణి కల్పనా రెడ్డి

## శ్రీ శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి కైంకర్య పునఃప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 19(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ఇందిరాగాంధీనగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి కైంకర్య పునఃప్రారంభోత్సవంలో పాల్గోని అమ్మవారిని దర్శించుకున్నారు..అనంతరం గుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి.. వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు..అమ్మవారి సన్నిధిలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..శ్రీ శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి కైంకర్య పునఃప్రారంభోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.. నల్లపోచమ్మ తల్లి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు..ఈ కార్యక్రమంలో శంకర్ గౌడ్, గోపాల్ యాదవ్, మోహన్ గౌడ్, నవాజ్, మడికే విజయ్ , నర్సింగ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్,ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులకు పరీక్షకి ప్యాడ్లు మరియు జామెంట్రి బాక్స్ పంపిణీ

మొయినాబాద్ మండల్ మాజీ ఉపాధ్యక్షులు గన్నేపాగ నర్సింగ్ రావు






**మొయినాబాద్ మార్చ్ 19 ( ప్రజా జ్యోతి) :** మొయినాబాద్ మండలం చిన్నామంగళారం గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. వెంకటయ్య గారి ఆధ్వర్యంలో పదవతరగతి విద్యార్థిని,విద్యార్థులకు పరీక్షకి ప్యాడ్స్,జామెంట్రి బ్యాక్స్,పెన్నులు ఉచితంగా పంపిణీ చేసిన మొయినాబాద్ మండల్ కాంగ్రెసు పార్టీ మాజీ ఉపాధ్యక్షులు గన్నేపాగ నర్సింగ్ రావు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువుతోనే అన్ని రంగాలలో అవకాశాలు ఉన్నాయని ఎంతటి కష్టమైన ఇష్టంగా చదివి మన భవిష్యత్ ను బంగారు బాటల వైపు నడిపించాలని అన్నారు. అంతే కాకుండా కన్న తల్లి దండ్రులకు మరియు మన గ్రామానికి,మంచి పేరుతో పాటు భవిష్యత్ లో సమసమాజ స్థాపనకు మీ వంతు కృషిని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం,మాజీ ప్రజా ప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,గ్రామ పెద్దలు చైర్మన్ శంకరయ్య, భ్యాగరి రాములు,నాగుల పల్లి రాములు,బట్టు మల్లేష్, కొంగండ్ల యాదయ్యా,బొర్ర శంకర్,మొండి ఆనందం,గ్రామ యువ నాయకులు గడ్డమీది విష్ణు గౌడ్,ఆవిషిపేట ఆంజనేయులు, ప్రొద్దటూరి భిక్షపతి, పులగూర్ల శ్రీకాంత్ రెడ్డి,తలారి రాజు, నడిమింటి రాములు,ఆలూరి రాములు, బట్టు రాంచెందర్,గన్నేపాగ దన్ రాజ్, నడిమింటి రత్నం, గన్నేపాగ ప్రసాద్,నడిమింటి పాండు, వడ్డే గొట్టయ్య,తలారి శ్రీను,నాగులపల్లి శివ శంకర్,త్యామ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు



**శేరిలింగంపల్లి, మార్చ్ 18 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు రవి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ శాలువా కప్పి, కేక్ కట్ చేసి గణేష్ ముదిరాజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముందు ముందు మరెన్నో వేడుకలు జరుపుకొని జీవితంలో, రాజకీయాల్లో పైకి రావాలని రవికుమార్ యాదవ్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, కొంచె శివరాజ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం అభినందనీయం

• ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే బుయ్యాన్ని మనోహర్ రెడ్డి
• మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన
• మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు



**బషీరాబాద్ మార్చ్ 19 ప్రజా జ్యోతి :** ఏబిసిడి వర్గీకరణ అసెంబ్లీలో బిల్లు అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, బుధవారం రోజు బషీరాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభి షేకం చేసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బాలకృష్ణ ,నర్సింలు, ఎమ్మార్పీ ఎస్ సీనియర్ నాయకులు కృష్ణ, నర్సింలు, అంజిలప్ప, మల్లికార్జున్, వెంకటప్ప రాము నాయక్ పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ 30 సంవత్సరాల కష్టపడ్డ మందకృష్ణ మాదిగ గారి కల నెరవేరిందని అన్నారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదరం రాజనర్సింహ, ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం తెలిపినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారంగా వర్గీకరణ చేస్తామని చెప్పారు చేసి చూపించారు ఆ ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది



**కూకట్ పల్లి, మార్చి 19 (ప్రజా జ్యోతి) :** నిరుపేదలకు ముఖ్య మంత్రి సహాయనిధి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్‌కు చెందిన జి రామకృష్ణ అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందారు. అనంతరం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ను ఆశ్రయించగా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద దరఖాస్తు చేయించారు.రూ. 60000 మంజూరి అయ్యాయి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండుగుల యాదగిరి, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్, కృష్ణా రాజ్ పుత్, మోయిజుద్దీన్, సతీష్ గౌడ్, కుక్కల రమేష్, మల్లికార్జున యాదవ్, మధు గౌడ్, మేకల రమేష్, రమేష్, సునీల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం అభినందనీయం

• కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుంది
• రాజీవ్ యువశక్తి పథకంలో అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలి
• కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, మార్చి 19 (ప్రజా జ్యోతి) :** కిందిస్థాయి కార్యకర్తల పోరాటపటిమతోనే కాంగ్రెస్ పార్టీ నేడు అధికారంలోకి రాగలిగిందని వారందరిని కాపాడుకోవాల్సిన బాధ్యత పార్టీపై ఉందని కచ్చితంగా వారిని కాపాడుకుంటుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. పార్టీ అగ్ర నాయకుడు రాజీవ్ రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి రేవంత్ రెడ్డి మాట తప్పని నాయకుడు అయ్యాడు అన్నారు. యువత మహిళల అభివృద్ధి లక్ష్యంగా చేసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తుందని, వాటిని వినియోగించుకొని పురోగతి సాధించాలని సూచించారు. కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులతో బుధవారం బాలానగర్లోని పార్టీ కార్యాలయంలో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాజీవ్ యువశక్తి పథకంలో అర్హులైన కార్యకర్తలందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పార్టీ వారికి అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు.

## ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు చరిత్రతాత్మకం

◆ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొక్క బాల కృష్ణారెడ్డి



**మొయినాబాద్ మార్చ్ 19 (ప్రజా జ్యోతి) :** ఎస్సీ వర్గీకరణ సామాజిక న్యాయానికి పునాదని, ఎస్సీ వర్గీకరణ చరత్రాత్మకమని మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొక్క బాల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్లు 42 పెంచడం, ఎన్నో ఏళ్ల ఎస్సీవర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాడం చరిత్రాత్మమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తోంది అనడానికి ఈ రెండు బిల్లులే నిద్మనమన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీవర్గీకరణ అంశాల్లో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి చెరగని ముద్రవేశారని బొక్క బాల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో దశాబ్దాలుగా ఉద్యమలు జరిగాయని గుర్తుచేశారు. ఈ కేసు రాజ్యంగ ధర్మాసనం ఎదుటకు వచ్చినప్పుడు మంత్రి దామోదర్ రాజనర్సింహ్మాతో పాటు ఎస్సీ ఎమ్మెల్యేలను ఢిల్లీకి పంపించి న్యాయపరమైన చిక్కుల్ని తొలగించడంలో సీఎం కీలకంగా వ్యవహరించారని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఈ అంశంపై ఏకసభ్య కమిషన్ ను నియమిస్తూ ఆయన కీలక నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. బీసీలకు విద్యాసంస్థల్లో ప్రవేశాలు, నియామకాలు, స్థానిక సంస్థల్లో రిజర్వేన్లను 42 శాతానికి పెంచుతూఉభయ సభలు తాజాగా ఆమోదం తెలపడం చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందని... ప్రజాపాలన ద్వారా పేద ప్రజల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందని కూడా చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలిపించుకునేందుకు అందరూ సమయత్తం కావాలని సూచించారు. మరో ఐదేళ్లు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# రుణమాఫీ అయ్యేదాకా పోరాడుతాం..

- చలో అసెంబ్లీ ముట్టడికి పిలుపు..
- రుణమాఫీ దోకాపై రైతన్న ఆగ్రహం..
- అన్నదాత కు అండగా నిలవాలని వినతి..

మల్లాపూర్ మార్చి 19, ప్రజాజ్యోతి:
ఈ నెల 24న నిర్వహించనున్న రైతన్నల చలో అసెంబ్లీ' ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతు ఐక్య వేదిక రాష్ట్ర నాయకుడు పన్నాల తిరుపతిరెడ్డి, బుధవారం మల్లాపూర్ లో రైతులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అంటూ మాటలు చెబుతూ అధికారంలోకి వచ్చాక వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసిన ప్రభుత్వ వైఖరికి నిరసనగా, రైతాంగం ఎదుర్కొంటున్న పసుపు కు మద్దతు ధర, వందశాతం రుణమాఫీ అమలు, రైతు భరోసా అమలు లాంటి రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికై పార్టీలకతీతంగా రైతులు చలో అసెంబ్లీ ముట్టడి పాల్గొన్నాలని పిలుపునిచ్చారు..

నేను సైతం అంటూ ఎవరికివారు నడుంబిగించి పంట పండించడమే కాదు తాము తలుచుకుంటే ప్రభుత్వ మెడలు వంచగలమని నిరూపించడానికి రాజధాని వేదికగా మరో పోరాటానికి సిద్ధమై రైతులకు ఇచ్చిన హామీలను హామీలులో జాప్యానికి నిరసనగా ఏకమవుతున్నారు. ఇప్పటికే బ్యాంకుల ముందు, ప్రభుత్వ ఆఫీసుల ముందు ధర్నాలు చేస్తున్న






**- అసెంబ్లీ ముట్టడికి సిద్ధమైన అన్నదాత...**

రుణమాఫీ అమలుకాని రైతులు పోరుబాట పట్టారు. ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలన్న డిమాండ్‌తో ఈనెల 24న చలో అసెంబ్లీ నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే బ్యాంకుల ముందు, ప్రభుత్వ ఆఫీసుల ముందు ధర్నాలు చేస్తున్న ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేకపోవడంతో ఆగ్రహించిన రుణమాఫీ కాని రైతులు రుణమాఫీ కాని రైతులు ఏకమవుతున్నారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ముట్టడికి తరలిరావాలంటూ పిలుపు వైరల్‌గా మారింది. గ్రామాలు, మండలాలు, జిల్లాల వారీగా రైతులంతా ఏకమై పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీపై రైతులకు ఇచ్చిన మాట తప్పిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. అసెంబ్లీ సమావేశం జరుగుతున్న నేపథ్యంలో రుణమాఫీపై నిర్ణయం తీసుకొనేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు రైతులంతా తరలిరావాలని కోరారు. తమ పోరాటానికి అన్ని కుల, రైతు సంఘాలు మద్దతు తెలపాలని కోరారు. రుణమాఫీ కాలేదనే బాధ తో రైతులు చనిపోతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు..

ఎక్కడికక్కడ గ్రామాల వారీగా రుణమాఫీ కాని రైతులు నిత్యం ఏదో ఒకచోట నిరసన వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఏకంగా అసెంబ్లీ ముట్టడికి సిద్ధం అవడంతో అన్నదాత ఆగ్రహానికి ప్రభుత్వం ఎదుర్కోక తప్పని అన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. అయితే కఠిన నిబంధనలు, షరతులతో అర్హులైన రైతుల సంఖ్యలో కోత పెట్టారు. ప్రభుత్వం పేర్కొన్న అన్ని అర్హతలు ఉన్న రైతుల్లో చాలామందికి ఇంకా మాఫీ కాలేదు. దీంతో ఆయా రైతులు ఆందోళనకు సిద్ధమవుతున్నారు. ఈ కార్యక్రమంలో చేరకు ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డి, మురళీధర్ రెడ్డి, రైతు ఐక్యవేదిక మండల అధ్యక్షుడు డబ్బ రమేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాటిపల్లి ఆదిరెడ్డి కొమ్ముల జీవన్, కళ్లెం మైపాల్ రెడ్డి, లింభారెడ్డి, ఏనుగు రామ్ రెడ్డి, గోవింద నాయక్, బండి లింగస్వామి, పెద్దిరెడ్డి లక్ష్మణ్, భూమారెడ్డి, మల్లేష్ యాదవ్, మొగిలిపేట్ గ్రామ మాజీ సర్పంచ్ నాగరాజు, ఎలాల జీవన్ రెడ్డి, రైతు సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూకపెల్లి సరస్వతి మాత ఆలయాన్ని దర్శించుకున్న తాటిపెల్లి విద్యార్థులు

జగిత్యాల అర్బన్, మార్చి 19, (ప్రజాజ్యోతి)
జగిత్యాల మండలంలోని తాటిపెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి





విద్యార్థులు ఈ నెలలో జరగనున్న పదవ తరగతి పరీక్షల నిమిత్తం సరస్వతి అమ్మవారిని దర్శించుకుని పరీక్షలు బాగా జరిగి మంచి మార్కులు స%శీ%పాదించుకోవలని అమ్మ వారి పాదాల వద్ద వారి వారి యొక్క హాల్ టికెట్స్, పెన్నులు, పరీక్ష ప్యాడ్స్ ను ఉంచి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు వీరి వెంట ప్రధానోపాధ్యాయులు ఏం.గంగాధర్, ఉపాధ్యాయులు లతీఫ్, చంద్ర శేఖర్, గంగారాం, సవిత, సునీత, శ్రీకాంత్, దేవి మరియు పిల్లలు ,ఆలయ అర్చకులు, ఆలయ మెంబెర్స్ పాల్గొన్నారు.

## టౌన్ ఎస్ఐ కిరణ్ కుమార్ ను సన్మానించిన గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం

జగిత్యాల టౌన్, మార్చి 19, (ప్రజాజ్యోతి)
జగిత్యాల టౌన్ ఎస్ఐ కిరణ్ కుమార్ ను సన్మానించిన గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయనిధి ఫౌండేషన్ అధ్యక్షులు సముద్రాల తిరుపతి. ఈ కార్యక్రమంలో




తెలంగాణ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లికొండ ప్రవీణ్, చైర్మన్ ఆరుముళ్ళ పవన్, కార్యదర్శి తోకల రమేష్, పల్లికొండ రవి వర్మ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

జగిత్యాల టౌన్, మార్చి 19, (ప్రజాజ్యోతి)
శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టి, ఆమోదం పొందిన సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ సూచన మేరకు జగిత్యాల జిల్లా మాజీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ధుమాల





రాజ్ కుమార్ ఆద్వర్యం లో జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన జగిత్యాల నియోజకవర్గ నాయకులు, అంబేద్కర్ సంఘం సభ్యులు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్, గిరి నాగభూషణం, మాజీ సర్పంచ్ బోనగిరి నారాయణ, దుమాల తిరుపతి, కొంగర పవన్, దుమాలా గంగాధర్, మ్యాకల పవన్, మేక పవన్, తడనాయకులు, యూత్ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

జగిత్యాల, మార్చి 19, (ప్రజాజ్యోతి)
బుధవారం రోజు జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవము మరియు జగిత్యాల పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్






రావు -సరోజన మరియు జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంతా సురేష్. విద్యాసాగర్ రావు మాట్లాడుతూ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆ దేవదేవుని వేడుకున్నాను అని అన్నారు, వారి వెంట టీవీ సతన్న, టీవీ సూర్యం పిఎసిఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్ మాజీ ఏఎంసీ చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్, మాజీ సర్పంచ్ ఎల్ల గంగనర్సు రాజన్న, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రావు, నాయకులు అలాగే కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అరకోరగానే విద్యరంగం బడ్జెట్

ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మీసాల మల్లిక్

కరీంనగర్ బ్యూరో, మార్చి 19, (ప్రజాజ్యోతి)
అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వారి ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి బడ్జెట్లో 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి అరకోరగానే విద్యకు బడ్జెట్ కేటాయించారన్నారు. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మీసాల మల్లిక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజానికి విద్య కు మంచిరోజులు వస్తాయని ఆరోజుల్లో ప్రతి విద్యభిమాని, మేధావులు, ఉపాధ్యాయులు అందరు సంతోషపడ్డారని ఎందుకంటే అప్పటి ప్రభుత్వం పాఠశాలలను అస్సలు పట్టించుకోలేదని, స్కావేంజర్స్ లేరని, పాఠశాలలో బెల్ కొట్టేవారెలేరని మదనపడి అప్పటి గవర్నమెంట్ కు గుణపాఠం చెప్పి, 15 శాతం నిధులు కేటాయిస్తామని చెప్పిన ప్రస్తుత ప్రభుత్వం అరకోరగానే విద్య రంగానికి 7.6 శాతం (23,110



కోట్లు ) ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. అంటే వారి మేనిఫెస్టో లో 15 శాతం అని ప్రకటించి, ఇప్పుడు దానిలో సగం మాత్రమే కేటాయిస్తే చదువులు ఎలా సాగాలనీ అనుకున్న లక్ష్యాలు ఎలా సాధించుతారన్నారు. అంతే కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు భర్తీ చేయకపోవడం వంటి సమస్యలు ఎదురవుతుయని, నూతన విద్యావిధానం అమలులో ఉపాధ్యాయ సంఘాలతో చర్చించకుండా నిర్ణయాలు తీసుకోవడం, వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకపోవడం వంటి అంశాలు ఉపాధ్యాయుల్లో అసంతృప్తిని కలిగిస్తున్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో, విద్యా బడ్జెట్ కేటాయింపులను పెంచి, ఉపాధ్యాయుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవడం ద్వారా మాత్రమే విద్యా రంగంలో నాణ్యతను మెరుగుపరచడం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

## ఆహార నాణ్యతపై విరివిగా తనిఖీలు నిర్వహించాలి

ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, మార్చి 19, (ప్రజాజ్యోతి)
జిల్లాలోని ప్రైవేటు, ప్రభుత్వ హాస్టళ్లు, హోటళ్లు, ఆహారం తయారు చేసే కేంద్రాల్లో విరివిగా తనిఖీలు చేసి ఆహార నాణ్యత పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఆహార నాణ్యత పై ఫుడ్ సేఫ్టీ జిల్లాస్థాయి సలహా



కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఆహార కల్తీ, నాసిరకమైన ఆహారం తయారు చేయడం పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. ఫుడ్ సేఫ్టీ విషయంలో అనుబంధ శాఖల సమన్వయంతో కొన్ని బృందాలను నియమించుకోవాలని, వాటి ఆధ్వర్యంలో తనిఖీలు ముమ్మరం చేయాలని సూచించారు. ముఖ్యంగా హోటళ్లు, ఐస్ పాయింట్లు, పండ్ల మార్కెట్లలో తనిఖీలు చేయాలని అన్నారు. ప్రభుత్వ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలకి సరఫరా అవుతున్న ఆహార వస్తువులు, వంటకు వినియోగిస్తున్న సరుకులను పరిశీలించాలని సూచించారు. జిల్లాలో చిరు తిండి అమ్మకాలు సాగిస్తున్న చిన్న వ్యాపారుల వివరాలు సేకరించాలని, ఆహారం తయారు చేయడంలో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి వారికి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆహార సంబంధిత వ్యాపారం చేస్తున్న వ్యాపారం చేస్తున్నవారు నిబంధనలు పాటించక పోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆహారం అమ్మకాలు సాగించే చోట పరిశుభ్రమైన తాగునీరు, నాణ్యమైన ఆహారం వినియోగదారులకు అందజేయాలని అన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు ఆధ్వర్యంలో నడుస్తున్న ఆహార తయారీ కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. హోటల్లు, హాస్టల్లో వంటగది, వాష్ ఏరియా శుభ్రంగా ఉంచాలని సూచించారు. వీధి అమ్మకం దారులకు ఫుడ్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ సునీత, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సుజాత, డిడబ్ల్యూఓ సబిత, డిఎస్ఓ శ్రీనివాస్, డీఏవో భాగ్యలక్ష్మి, డిఇఓ జనార్ధన్ పాల్గొన్నారు.

## వివిధ అంశాలపై బాల బాలికలకు అవగాహన సదస్సు

కరీంనగర్ బ్యూరో, మార్చి 19, (ప్రజాజ్యోతి)
బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఐసిడిఎస్ కరీంనగర్




అర్బన్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ కుమార్ వాడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాలపై బాల బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్ పాల్గొని మాట్లాడారు. బాల బాలికలు యుక్త వయస్సులో తెలిసి తెలియక ఎక్కువ ప్రేమకు ఆకర్షితులై మోసపోతున్నారని అన్నారు. చరవాణి ద్వారా కూడా కొందరు పిల్లలు ఎక్కువగా చెడు మార్గంలో పోతున్నారని, చరవాణి వాడే సమయంలో వచ్చే వివిధ ప్రకటనలకి ఆకర్షితులయి ఎక్కువగా చూస్తున్నారని అన్నారు. చరవాణికి, సోషల్ మీడియా వివిధ సామాజికలకు పెట్టుకునే పాస్ వర్డ్ ల గురించి కూడా వివరించారు, వాట్సాప్, ఫేస్ బుక్ లో అమ్మాయిలు ఫోటోస్ ఎక్కువ పెట్టవద్దని అన్నారు, వివిధ అప్ ల ద్వారా మోసపోయే అవకాశం ఉంది అని అన్నారు. తరువాత ఆడపిల్లల పై జరుగుతున్న లైంగిక నేరాల గురించి, లైంగిక నేరాల నిరోధక చట్టం 2012 గురించి, బాల్య వివాహాలు, బాల్య వివాహ చట్టం 2006 గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వై సర్ రాజేశ్వరి, చైల్డ్ హెల్ప్ లైన్ కేసు వర్కర్ సాయికిరణ్, ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, అంగన్వాడీ టీచర్స్, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

జగిత్యాల టౌన్, మార్చి 19, (ప్రజాజ్యోతి)
ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు జగిత్యాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిఎం రేవంత్ చిత్ర పటానికి పాలాభిషేకం. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ లో బీసీ



రిజర్వేషన్ బిల్లు మరియు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ మంత్రి శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఆది శ్రీనివాస్ ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

## మాతృశ్రీ పాఠశాలలో రెడ్ కలర్ డే సెలబ్రేషన్స్

మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 19, ప్రజా జ్యోతి :
పట్టణంలోని మాతృశ్రీ హైస్కూల్లో బుధవారం రెడ్ కలర్ డే సెలబ్రేషన్ జరుపుకున్నట్లు కరస్పాండెంట్ ఇందూరి రాజకుమార్ తెలిపినారు, ఇలాంటి మంచి మంచి ఆక్టివిటీస్ తో పిల్లల యొక్క మేధాసంపత్తి మెరుగుపడుతుందని



అన్నారు. ప్రిన్సిపల్ రమాదేవి ఉపాధ్యాయ బృందం, పిల్లలు అందరూ కలిసి ఈ రెడ్ కలర్ డే వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు నర్సరీ నుంచి 9వ తరగతి వరకు రెడ్ కలర్ డ్రెస్ లో వచ్చి పాఠశాలకు ఆకర్షణీయంగా నిలిచినారు. రెడ్ కలర్ డే యొక్క ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు వివిధ రకాల జవాబుల్ని వివరించారు, రెడ్ కలర్ ఫ్రూట్స్ అయినా క్యారెట్ బీట్రూట్, కరబూజ, రెడ్ చిల్లి రెడ్ ఉల్లిపాయలు, ఆపిల్, దానిమ్మ లాంటి వివిధ రకాల రెడ్ కలర్ కి సంబంధించిన వస్తువులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఉపాధ్యాయ బృందానికి పిల్లలకి తల్లిదండ్రులకు కరస్పాండెంట్ ఇందూరి రాజ్ కుమార్ ధన్యవాదాలు తెలిపినారు.

## ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**ప్రజలకు అందుబాటులోకి ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలి**

జగిత్యాల బ్యూరో, మార్చి 19, ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లాలోని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు, పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాల ను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీఅశోక్ కుమార్




మాట్లాడుతూ ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఫిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలియజేశారు. ఎస్పీ వెంట ఎస్.ఐ అనిల్, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## బీసీ కులగణన బిల్లుకు ఏకగ్రీవ ఆమోదం తెలపడం సంతోషకరం

### కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు

ఇల్లందు, మార్చి 19, ప్రజాజ్యోతి:
బీసీ కులగణన బిల్లుకు అసెంబ్లీలో ఏకగ్రీవ ఆమోదం తెలపడం సంతోషకరమని పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో ఇచ్చిన మాట ప్రకారం



దేశంలోనే మొదటిసారిగా కుల గణన నిర్వహించి అసెంబ్లీలో 42 శాతానికి రిజర్వేషన్ పెంచుతూ ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉ ండేది కేవలం కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, హరిహర క్షేత్ర ఆలయ కమిటీ చైర్మన్ గందే సదానందం, మాజీ మున్సిపల్ చైర్మన్ అనసూయ, సీనియర్ నాయకుడు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, నాయకులు సుదర్శన్ కోరి, యండి. జాఫర్, కొక్కు నాగేశ్వరరావు, వారా రవి, వచ్చా వెంకన్న, జెట్టి కిషోర్, సైదా మియా, పర్రె శ్రీనివాస్, ఎల్. కృష్ణ, గాలిపల్లి స్వరూప, కమలమ్మ, చెంచమ్మ, అనిత, ఇమామ్, శంకర్, సంగీత, చెట్టి సునీత, సరోజ, సరస్వతి, మడుగు వెంకటలక్ష్మి, జహీదా తదితరులు పాల్గొన్నారు.

## శ్రద్ధతో చదివితే విజయం సాధించడం సులభతరం

### ప్రధానోపాధ్యాయుడు టివిఆర్ఎస్ స్వామి

ఇల్లందు, మార్చి 19, ప్రజాజ్యోతి :
విద్యార్థులు చదువును శ్రద్ధతో చదివితే జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించడం సులభతరమని మండల విద్యాశాఖ అధికారి, మెయిన్ రోడ్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు టివిఆర్ఎస్ స్వామి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని




మెయిన్ రోడ్డు హైస్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు ముఖ్యంగా సెల్ఫోన్ కు దూరంగా ఉండాలని, విద్యార్థుల నడవడికలపై ఎప్పటికప్పుడు తల్లిదండ్రుల పర్యవేక్షిస్తూ ఉండాలని కోరారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకొని కన్న తల్లిదండ్రులు, పుట్టిన ఊరు, విద్య నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖమ్మం ప్రభుత్వ పాండు రంగాపురం పాఠశాల ఉచితంగాలిస్టడీ చైర్స్ ఆందజేసిన డా. గోంగూర వెంకటేశ్వర్ల

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
శనివారం పాండురంగపురంలోని 2, 4, డివిజన్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి చదువుతున్న పిల్లలకు డాక్టర్ గొంగుర వెంకటేశ్వర్లు, లయిన్స్ క్లబ్







డా.బొల్లి శ్రీనివాస్ రావు సహాయంతో స్టడీ చేర్స్ ను సుమారు 70 మంది పిల్లలకు అందజేసిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు రాకేష్ దత్త. ఈ కార్యక్రమంలో స్టేట్ రాజేష్ శమైర్పేట్ , డా.సాయి గౌతమ్, రంజిత్ పగిండ్ల,డివిజన్ యూత్ నాయకులు జక్కుల రాజేష్, వేముల శ్రావణ్, జిలకర సురేష్, బీసీ టౌన్ ప్రెసిడెంట్ గోనే శ్రీశ్రీ, ఎం.వీరేష్ సంతోష్ , రమేష్, హానిఫ్ పాషా, కొండల్ రావు , శేఖర్ యువత పాల్గొన్నారు.

# దొరల గుండెల్లో తూటాలను పేల్చిన వీర వనిత మల్లు స్వరాజ్యం

### - ఐద్వా ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి సభ - ఐద్వా జిల్లా అధ్యక్షురాలు డి. సీతాలక్ష్మి

భద్రాచలం టౌన్, మర్చి 19 ప్రజాజ్యోతి :
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోదురాలు మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి సభ బుధవారం స్థానిక చంద్ర రావు భవనంలో ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు నాదెళ్ల లీలావతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వరాజ్యం చిత్ర పఠానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు డి. సీతాలక్ష్మి మాట్లాడుతూ ఉపన్యాసాలతో బడుగు బలహీన వర్గాలను ఐక్యం చేసి దొరల గుండెల్లో తూటాలను పేల్చిన వీర వనిత మల్లు స్వరాజ్యం అని, మల్లు స్వరాజ్యం సంపన్న కుటుంబంలో పుట్టి అతి చిన్న వయసులోనే 13 సంవత్సరాలుకే తుపాకి పట్టి నిజం ప్రభుత్వంకి వ్యతిరేకంగా ప్రజలను చైతన్య చైతన్యవంతులను చేశారని తెలిపారు. తుపాకి పట్టి గెరిల్లా పోరాటం నిర్మించిన మల్లు స్వరాజ్యం నీ నిజాం సైన్యాలు ఎదుర్కోలేక ఇంటిని సైతం తగలబెట్టారని అన్నారు. ఆ నాడు ఆమె ను పట్టిస్తే 10 వేల రూపాయిలు ఇస్తాము అని ప్రభుత్వం ప్రచురించిందని గుర్తు చేశారు. స్వరాజ్యం రజాకర్ల పాలిట సింహ స్వప్నం అయ్యి నిలిచారని, ఆమె జానపద బాణీల్లో కవి కట్టి స్వయంగా ఆమె పాడి గ్రామంలోని ప్రజలను ఐక్యం చేసేదని తెలిపారు . ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ కు నల్గొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం పోటీచేసి 2 పర్యాయాలు సీపీఎం పార్టీ తరపున ఎన్నికై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. మల్లు స్వరాజ్యం స్ఫూర్తి తో మహిళలందరూ ఐద్వా ఇచ్చే పిలుపులో, పోరాటలలో భాగస్వాములు అయినప్పుడే నిజమైన ఘన నివాళి అర్పించినట్టు అని సీత లక్ష్మి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు జీవన జ్యోతి , వై పూర్ణిమా దేవి, గౌతమి యే జే, ఆఫీస్ భేరర్స్ సక్కుభాయి, జీ నాగలక్ష్మి, ఎమ్ సుబ్బలక్ష్మి , పట్టణ కమిటీ సభ్యులు కే సుసిల , గణపతమ్మ,సి యెచ్ ధనమ్మ, డి.నాగలక్ష్మి , సౌదామిని , సౌభాగ్యం తడితరులు పాల్గొన్నారు.



## కార్మికుల పక్షాన ప్రశ్నించే గొంతుక ఎఐటియుసి ఎర్రజెండా

### ఏఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె. సారయ్య బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్

ఇల్లందు, మార్చి 19, ప్రజాజ్యోతి:
కార్మికుల పక్షాన ప్రశ్నించే గొంతుక ఎఐటియుసి ఎర్రజెండా అని, ఎర్ర జెండా బలపడితేనే శ్రామికవర్గానికి మనుగడ ఉంటుందని



సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె. సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్ లు పేర్కొన్నారు. బుధవారం సింగరేణి ప్రధాన వైద్యశాలలో జరిగిన ఫిట్ సమావేశంలో వారు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం శ్రమించే సంఘం కేవలం ఎఐటియుసి అని, సింగరేణి వ్యాప్తంగా ఉన్న కార్మికులకు పార మెడికల్ సిబ్బంది ప్రమోషన్లు, అలవేన్స్ ల కోసం చర్చిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న స్టాఫ్ నర్స్ బదులుగా సీనియర్ నర్సింగ్ ఆఫీసర్, జూనియర్ నర్సింగ్ ఆఫీసర్ అని మార్చుటకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. చైర్మన్ స్థాయి స్ట్రక్చర్ సమావేశంలో అనేక సమస్యలపై చర్చించామని, సింగరేణిలో గతంలో ప్రభుత్వం అనుబంధ సంఘాలు వచ్చాయని, కనుమరుగు అయ్యాయని, ఎవరు వచ్చిన ఎవరు లేకున్నా ఎఐటియుసి ఎర్రజెండా నిరంతరం కొనసాగుతు 105 సంవత్సరాలుగా కార్మికుల కోసం శ్రమిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ అనుబంధ సంఘం 10 సంవత్సరాలుగా అడ్రస్ లేని నాయకులు పలు పార్టీలలో పదవులు అనుభవించి ప్రభుత్వం పోగానే మల్లి అధికార పార్టీలో చేరి కార్మికుల కోసం పోరాడుతున్నామని అనడం హస్యాస్పదంగా అని ఎద్దేవా చేశారు. ఇప్పుడు హక్కులు సాధిస్తామని నక్క వినయాలు వల్లిస్తున్నారని, గతంలో అధికార బిఆర్ఎస్ లో ఉండి ఏమి ఒరగబెట్టినారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఎఐటియుసి ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్, క్లర్క్ స్టాఫ్ ఇంచార్జి షేక్ ముస్తఫా, సంజీవ చారి, జయరాజ్, హూసేన్, నర్సింగ్, అనిత తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు: పోలీస్ కమిషనర్

ఖమ్మం కమిషనరేట్ పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రియల్ 4 వరకు సెక్షన్ 163 %దీచీూూ% యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 97 పరీక్షా కేంద్రాలలో నిర్వహించే పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



## రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రజలకు వివరిస్తున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
బుధవారం ఎదులాపురం మున్సిపాలిటీ,జలగం నగర్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ



వికాసం పథకాన్ని అన్ని కులాల వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు నాలుగు లక్షల రూపాయల వరకు(400000/-) ఆర్థిక సహాయం అందిస్తుందని భూక్యా సురేష్ నాయక్ ప్రజలకు వివరించారు.ఈ పథకం ద్వారా కనీసం 60 నుండి 80 శాతం వరకు సబ్సిడీ అందిస్తుందని తెలిపారు.ఈ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ పథకం ద్వారా 75 రకాల ఉపాధి అంశాలకు సదుపాయం కల్పిస్తుందన్నారు.రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తున్నటువంటి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఈ ప్రభుత్వం పేదల పక్షాన పనిచేస్తుందని తెలియ పరిచారు.ఈ పథకానికి కావాల్సిన పత్రాలు 1)ఆధార్ కార్డు 2)కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి(అన్ని కులాల వారికి) 3)ఆదాయ పత్రం 2024 నుంచి 2025 వరకు తప్పనిసరి 4)పాన్ కార్డు 5)పాస్ ఫోటో 6) లబ్ధి ధారుడి ఫోన్ నెంబర్ ముఖ్య సూచిక:-) ఒక రేషన్ కార్డు కుటుంబ సభ్యుల లో ఒకరికి మాత్రమే అవకాశం ఉ ంటుందని పేర్కొన్నారు. ది:-17/3/2025 నుండి ధరకాస్తు చేసుకొనుటకు వెసులుబాటు కల్పించిందని అన్నారు.ఈ పథకం ధరకాస్తు చేసుకొనుటకు చివరి తేది 5/4/2025 వరకు ఉ ందన్నారు.జలగం నగర్ లోని పలు సమస్యలు ప్రజలు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి తేగా సానుకూలంగా స్పందించి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్తానని ప్రజలకు మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు సంగయ్య, ఖాజా మియా,నాగయ్య, కళ్లెం.శేష్ రెడ్డి,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## బీటెక్ మొదటి సెమిస్టర్ ఫలితాలలో సాయిస్ఫూర్తి విద్యార్థుల ప్రతిభ

సత్తుపల్లి మార్చి19 ప్రజా జ్యోతి.
మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం సెమిస్టర్ ఫలితాలలో జేఎన్టీయూ ప్రకటించిన ఫలితాలలో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలుసాధించి ఉ మ్మడి ఖమ్మం జిల్లాలోని అగ్రస్థానంలో నిలిచిందని ప్రిన్సిపల్ డాక్టర్ ఊటుకూరు శేషారత్న కుమారి బుధవారం తెలియజేశారు. ఈ ఈ ఈ విభాగం నుండి బొగ్గం శ్రీ వాహిని8.2,కాకా నాగేశ్వరి7.35, ఈ సి ఈ విభాగం నుండి షేక్ రెహామాన్ 8.98, తాళ్లూరి నాగశ్రీ 8.98, కామినేని దీపా నివేద 8.90, పయ్యల కృష్ణప్రియ 8.70, తిప్పర్తి మోహన శ్రీ 8.70, సి ఎస్ సి విభాగం నుండి ఓరుగంటి సద్వర్షిణి 8.75, మాగంటి కూజిత8.5, దుగ్గరాజు ఎస్ ఎస్ ఆర్ కే దీపక్ 8.3, సి ఎస్ ఎం విభాగం నుండి పోలోజు విజయ శ్రీ 9.85, శీలం సౌమ్య 9.30, నల్లమోలు ప్రవీణ్ కుమార్ 9.00, షేక్ ఫైజల్ 9.00, ఏఐడిఎస్ ఇమ్మనబోయిన సాత్వికా9.5, తోకల ఝాన్సీ 9.00, మల్ల ఐశ్వర్య 8.90 విద్యార్థులు జిపిఏలను సాధించారు. కళాశాల తరఫున ఇటువంటి ఫలితాలు సాధించినందుకు ప్రముఖ పారిశ్రామికవేత్త విద్యాధికులు, హెటెరో కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు,సాయిస్ఫూర్తి కళాశాల చైర్మన్ డాక్టర్ బండి పార్థసార రెడ్డి,విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థుల కృషి అభినందనీయమని తెలియజేశారు. అదేవిధంగా కళాశాల కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పరీక్షలు విజయానికి విద్యార్థులకు కృషి అద్భుతమైనదని, విద్యపై దృష్టి కేంద్రీకరించి సానుకూలంగా ప్రశాంతంగా పరీక్షలలో ఉత్తీర్ణత సాధించడానికి ఆత్మవిశ్వాసంతో ఉండాలని తెలియజేశారు. విద్యార్థులు పట్టుదలతో చదువుకొని అత్యధిక మార్పులు సాధించే కళాశాల కీర్తిప్రతిష్టంగా తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల సైన్స్ అండ్ బాగాధిపతి డాక్టర్ షేక్ మీరా సాహెబ్, పరీక్షల విభాగాలు అధిపతి డాక్టర్ పాముల శేఖర్ బాబు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ షేక్ యాకూబ్, అన్ని బ్రాంచీల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# నెలల తరబడి కాలయాపన !

- -200లకు పైగా దరఖాస్తుల పెండింగ్
- -గత కొన్ని నెలల క్రితం వైరింగ్ సరిగా లేక కరెంట్ షాక్ కొట్టిన వైనం?
- -వైరింగ్ బాగ లేదని సంబంధిత అధికారులపై కార్మికుల ఆగ్రహం !
- -పర్చేస్ విభాగం నుంచి ఆర్డర్ రాక పోవడమే కారణమా?
- -మరమ్మత్తులు చేస్తున్న సంబంధిత అధికారులు
- -పూర్తిస్థాయిలో వైరింగ్ చేయాలని కార్మికుల డిమాండ్



ఇల్లందు, మార్చి 19, ప్రజాజ్యోతి:
సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న కార్మికుల పట్ల అధికారులు వివక్షత చూపుతున్నారని, కార్మికులు నివాసం ఉండే క్వార్టర్లలలో సుమారుగా సంవత్సరం నుండి ఎలాంటి వైరింగ్ పనులు చేయకపోవడంతో ఎప్పుడు మోక్షం కలుగుతుందోనని ఎదురుచూస్తున్నారు. ఇప్పటివరకు సుమారుగా 200లకు పైగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని పక్కా సమాచారం. తమ క్వార్టర్లలలో వైరింగ్ (ఎలక్ట్రికల్) సమస్య ఉందని కార్మికులు దరఖాస్తు చేసినా కానీ నేటి వరకు ఆ ప్రక్రియ ముందుకు సాగడం లేదనే విమర్శలు ఉన్నాయి. సంస్థ అభివృద్ధి కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి నిరంతరం కృషి చేస్తున్న కార్మికుల పట్ల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. ఇలా క్వార్టర్లలలో వైరింగ్ సమస్య ఉండడం ఎప్పుడు ఎలాంటి ఘటన జరుగుతుందో అర్థం కాని వ రిస్థితుల లో కార్మికులు ఉన్నారన్నది వాస్తవం. గత కొన్ని నెలల క్రితం ఓ క్వార్టర్స్ లో వైరింగ్ సమస్య వల్ల ఒకరికి విద్యుత్ షాక్ కొట్టినట్లు తెలుస్తుంది. దీంతో కార్మికులు సంబంధిత విభాగ అధికారులపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. క్వార్టర్లలలో నూతన వైరింగ్ కోసం పర్చేస్ విభాగం నుంచి ఎలాంటి అనుమతులు రాకపోవడం వల్లనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కార్మికుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని సంబంధిత వర్క్ షాప్ అధికారులు క్వార్టర్లలలో ఉన్న వైరింగ్ నే మరమత్తులు చేస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో సమస్య పరిష్కారం మాత్రం కావడం లేదని కార్మికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఏరియా ఉన్నతాధికారులు స్పందించి ఎలాంటి హాని జరగక ముందే పెండింగ్ లో ఉన్న 200 దరఖాస్తులలోని క్వార్టర్లలలో వైరింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

### అధిక ధరకు టెండర్ వేయడం వల్లనే రద్దు..?

పర్చేస్ విభాగంలో క్వార్టర్లలలో వైరింగ్ కు ఎల్ 1 టెండర్ లో గతంలో కంటే ప్రస్తుతం ఎక్కువ ధరకు టెండర్ వేస్తే ఆ టెండర్ ను రద్దు చేస్తున్నట్లు సమాచారం. ఇలా టెండర్ల రద్దు వల్లనే క్వార్టర్లలలో వైరింగ్ పనులు ఆలస్యం అవుతున్నట్లు స్పష్టమవుతుంది. సంబంధిత వర్క్ షాపు అధికారులు ఉన్నతాదికారుల దృష్టికి తీసుకువెళ్లిన కానీ క్వార్టర్లలలో వైరింగ్ పనులు ముందుకు సాగడం లేదని తెలుస్తుంది. ఇలా క్వార్టర్లలలో వైరింగ్ పెండింగ్ పడడం వల్ల ఒకేసారి టెండర్ అనుమతి ఇస్తే వర్క్ షాపు సిబ్బంది కొంత ఇబ్బందులు పడే అవకాశం లేకపోలేదు. గతంలో క్వార్టర్లలలో వైరింగ్ కోసం 2 సార్లు టెండర్ వేసి రద్దు చేయడం వల్ల వైరింగ్ పనులు ప్రారంభం కాకపోవడం వల్ల కార్మికులు వర్క్ షాపు అధికారులు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తుంది. ఇలానే మరింత కాలయాపన చేస్తే మరిన్ని దరఖాస్తులు పెరిగే అవకాశం లేకపోలేదనేది వాస్తవం.

ఎస్సీ వర్గీకరణకు

# అసెంబ్లీ ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

నమ్ముతున్నాడు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా ఇప్పటి వరకు అమలు చేయలేదు.. మీ జాతికి న్యాయం చేయాలని అనుకున్న.. బిల్లుకు ప్రాసెస్ ఉంటది.. అందుకే పకడ్బందీగా చేశాం.బిల్లు అమల్లోకి వచ్చేంత వరకు నోటిఫికేషన్ ఇవ్వను అని చెప్పినా.. ఇప్పటి వరకు నోటిఫికేషన్ ఇవ్వలేదు.. పదేళ్లు నాతో జాతి నడుస్తుంది.. పొలం కాడా మీకు.. మాకే కదా సంబంధం.. మార్చిపోతమా.. ఓయూ కి వీసీ ఇచ్చినా.. బాసర ఐఐఐటీకి వీసీగా మాదిగకు అవకాశం ఇచ్చాం.. ఉస్మానియా ప్రిన్సిపాల్ మాదిగ నీ వేశాం.. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మన అమ్మాయే.. మా



వాళ్ళను పక్కన పెట్టీ కూడా మీకు అవకాశం ఇచ్చిన.. మీకు అన్యాయం అయ్యింది అని.. అవకాశం ఇచ్చాం..ఇవాల్టి తో ఐపోలేదు. నేను ఉన్నంత వరకు మీ వాడే కుర్చీలో ఉన్నాడు అనుకోండి.. నాకు పేరు తప్పా.. ఇంకేం ఆలోచన లేదు.. చిలక్కి చెప్పినట్టు- చెప్పినా.. చింత స్వామి నాకు కాలేజి నుండి తెలుసు.. ఆవేశం తగ్గించి..ఆలోచన పెంచుకోండి. బుడగ జంగాలు ఇండ్లు ఇచ్చే బాధ్యత నాది.. కొంత ఆలస్యం అవ్వచ్చు..ఓపిక గా ఉండండి.. మీరు ఎవ్వరితో కొట్లాడకండి.. మీకేం కావాలో చేయాలో చేయడానికి మేము ఉన్నాం. ఇకపై వరుసగా నోటిఫికేషన్ లు.. పిల్లల్ని చదివించండి.. రాహుల్ గాంధీ కోసం ఓ సభ పెట్టండి.. మీరు ధర్మ యుద్ధం సభ పెట్టినప్పుడు నేను అండగా ఉన్న.. మీరు కూడా అండగా ఉండండి.. అభినందన కంటే గాంధీ కుటు-ంబానికి ఏం కావాలి అని ఉండదు‘ అని సీఎం రేవంత్ అన్నారు.

## హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్ గ్లోబల్ ఆఫీస్

మొదటిపేజీ తరువాయి..

భాగస్వామ్యంతో పెట్టు-బడుల ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఆఫీస్ హైదరాబాద్లో ఏర్పాటు చేసేందుకు ముందుకు రావటంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ గ్లోబల్ సెంటర్ తమ రాష్ట్రంలోనే స్థాపించాలని పలు రాష్ట్రాలు పోటీ పడుతున్న సందర్భంలో మెక్ డోనాల్డ్ సంస్థ తెలంగాణను తమ పెట్టు-బడులకు గమ్యస్థానంగా ఎంచుకోవడం గర్వంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గత 15 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వివరించారు. సంస్థకు అవసరమైన శిక్షణ నైపుణ్యమైన ఉద్యోగులను నియమించుకునేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ- సేవలు వినియోగించుకోవాలని సూచించారు. యూనివర్సిటీ-ని స్కిల్ జోన్ గా ఉపయోగించుకుని, ఇక్కడ శిక్షణ పొందిన వారికి గ్లోబల్ ఆఫీస్ లోనే కాకుండా, దేశ విదేశాల్లో తమ ఆఫీసులు, అవుట్ లెట్లలో ఉద్యోగాలు కల్పించాలన్నారు. మెక్ డోనాల్డ్‌కు అవసరమైన మొత్తం వ్యవసాయ ఉత్పత్తులను స్థానిక రైతులు సమకూర్చేలా అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి కోరారు. దీంతో రైతుల ఆదాయం పెరుగుతుందని, రాష్ట్ర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు. బెంగళూరు లాంటి ఇతర సిటీలతో పోలిస్తే హైదరాబాద్‌లో ప్రతిభావంతులైన నిపుణులతో పాటు- మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన జీవన ప్రమాణాలున్నాయని మెక్ డోనాల్డ్ సీఈవో క్రిస్ కెంప్కెజెన్స్కి అన్నారు. అందుకే హైదరాబాద్ ను తమ గ్లోబల్ ఇండియా ఆఫీస్ సెంటర్ గా ఎంచుకున్నట్లు- చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా మెక్ డోనాల్డ్ నిర్వహిస్తున్న కమ్యూనిటీ- అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు. తదుపరి సంప్రదింపులు, ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలోనూ ఇటు-వంటి కార్యక్రమాలను చేపడుతామన్నారు. ప్రస్తుతం తెలంగాణలో 38 మెక్ డోనాల్డ్ ఔట్‌లెట్లు- ఉన్నాయి. ప్రతి ఏడాది మరో 3 లేదా 4 కొత్త ఔట్‌లెట్లను విస్తరించే ప్రణాళికలు ఉన్నాయి. కొత్తగా గ్లోబల్ ఇండియా ఆఫీసు ఏర్పాటు-తో రాష్ట్రంలోని యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, మెక్ డోనాల్డ్ సీఈవోతో పాటు- గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ అధ్యక్షుడు స్కై ఆండర్సన్, చీఫ్ గ్లోబల్ ఇంపాక్ట్ ఆఫీసర్ జాన్ బ్యానర్, గ్లోబల్ ఇండయా హెడ్ దేశాంత కైలా పాల్గొన్నారు.

## పాక్‌కు రక్షణ సమాచారం చేరవేత

లక్నో,మార్చి19(ప్రజాజ్యోతి): పాకిస్థాన్ గూఢచర్య సంస్థ ఐఎస్ఐకు దేశ రక్షణ రంగానికి సంబంధించిన రహస్య సమాచారాన్ని చేరవేస్తున్నాడన్న ఆరోపణలపై కాన్పూర్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఉద్యోగిని ఉత్తర్‌ప్రదేశ్ ఉగ్రవాద నిరోధక దళం అధికారులు అరెస్ట్ చేశారు. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో జూనియర్ వర్క్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న కుమార్ వికాస్ పాకిస్థాన్‌కు చెందిన ఏజెంట్‌తో కలిసి కుట్ర పన్నుతున్నట్లు- సమాచారం అందడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు- పేర్కొన్నారు. 2025 జనవరిలో ఓ మహిళా పాకిస్థాన్ ఏజెంట్‌తో అతడికి ఫేస్‌బుక్‌లో పరిచయం అయ్యిందని.. ఆమె తనను భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (ఇఐఊర)లో ఉద్యోగం చేసే నేహాశర్మగా పరిచయం చేసుకుందని అన్నారు. అనంతరం ఫ్యాక్టరీకి సంబంధించిన సున్నితమైన విషయాలను అందించాలని..దానిని డబ్బులిస్తాని ముందు ఆశ చూపింది. అనంతరం అతడికి వలపు వల విసిరింది. దీంతో అతడు లూడో గేమ్ యాప్‌ను ఉపయోగించి సంస్థకు చెందిన సున్నితమైన పత్రాలు, పరికరాల వివరాలు, మందుగుండు సామగ్రి ఉత్పత్తికి సంబంధించిన డేటా, ఉద్యోగుల సమాచారం వంటివి ఆమెకు చేరవేశాడు. లీక్ అయిన సమాచారం వల్ల భారతదేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వం తీవ్రంగా దెబ్బతీసే ప్రమాదం ఉందని అధికారులు పేర్కొన్నారు. జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉన్నట్లు- ఆందోళన వ్యక్తం చేశారు. దేశ రక్షణ రంగానికి సంబంధించిన రహస్య సమాచారాన్ని ఇదే పాక్ ఏజెంట్ నేహా శర్మకు లీక్ చేస్తున్న ఫిరోజాబాద్‌లో హజ్రత్‌పూర్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ మెకానిక్ రవీంద్ర కుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మొదట స్నేహం పేరుతో అతడికి ఫేస్‌బుక్‌లో పరిచయమైన ఆమె అనంతరం అతడికి వలపు వల విసిరి..రక్షణ రంగానికి సంబంధించిన రహస్య సమాచారాన్ని, లేఖలను తీసుకున్నట్లు- తెలిపారు.

# 10వ తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు 10వ తరగతి పరీక్షల నిర్వహణ

10వ తరగతి పరీక్షల కోసం 41 పరీక్షా కేంద్రాల ఏర్పాటు.. జిల్లాలో ఎక్కడా మాస్ కాపీంగ్ జరగకుండా చూడాలి

10వ తరగతి పరీక్షల నిర్వహణ పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి) , మార్చి- 19: జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ



హర్ష సమీకృత కలెక్టరేట్ లో 10వ తరగతి పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకు జరిగే 10వ తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే సుమారు 7 వేల మంది విద్యార్థుల కోసం 41 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో అంతరాయం ఉండవద్దని అన్నారు . విద్యార్థులకు బస్సులు నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని, ఉదయం పూట ప్రత్యేక బస్సులను నడపాలని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రం ఎక్కడ మాస్ కాపీంగ్ జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ప్రశ్న పత్రాల తరలింపుకు అవసరమైన పోలీసు భద్రత ఉండే విధంగా చూడాలని



పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, పరీక్ష కేంద్రాలకు త్రాగునీటి సరఫరా ఉండే విధంగా మున్సిపల్, పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది , ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. జిల్లాలోని పరీక్ష కేంద్రాలలో అన్నారు. పరీక్షలు ముగిసిన తర్వాత పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా సమాధాన పత్రాల పంపుటకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.హెచ్ నిర్మాణంలో బుష్ క్లియరెన్స్ పనులు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మంథని డివిజన్ కార్యాలయాల సముదాయ నిర్మాణానికి స్థలం గుర్తించాలి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి యాప్ లో నమోదు చేయాలి

మంథని లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి) , మార్చి- 19: వరంగల్- మంచిర్యాల గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా బుష్ క్లియరెన్స్ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్



కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మాతా శిశు ఆరోగ్య కేంద్రం, అడవి సోమన పల్లి గ్రామంలో నిర్మాణం అవుతున్న ఇందిరమ్మ ఇండ్లు, ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ తనిఖీ చేశారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జాతీయ రహదారి ప్యాకేజీ 1 లో భాగంగా మంత్రి మండలం పుట్టపాక వరకు ట్రెంచ్ కటింగ్ పనులు పూర్తి చేశామని, రోడ్డు అలైన్మెంట్ లోపల రోడ్డు వేసేందుకు వీలుగా పిచ్చి మొక్కలు తొలగించాలని, బుషెస్ క్లియరెన్స్ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. మంథని డివిజన్ పరిధిలో కార్యాలయాల సముదాయం నిర్మించుకునేందుకు వీలుగా అనువైన స్థలాన్ని ఎంపిక చేసి ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో చేపట్టిన రేనోవేషన్ పనులను పరిశీలించిన కలెక్టర్ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు.

పెద్దపల్లి నుంచి మంథని ప్రాంతానికి గైనకాలజిస్ట్ ను కేటాయించడం జరిగిందని, మంథని మాతా శిశు ఆసుపత్రిలో ఈ నెల 22 నుంచి ఈ సేవలు మరింత విస్తృతంగా అందుబాటులో ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. అడవి సోమన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి



పత్రాలు పంపిణీ చేసిన లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు జి. మంజులతో ఇంటి నిర్మాణం పై కలెక్టర్ చర్చించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ యాప్ లో నమోదు చేస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.

అడవి సోమన్ పల్లి లోని ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన మౌలిక వసతుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యార్థికి తెలుగు ,ఆంగ్లం చదవడం రాయడం, కనీస గణిత సామర్థ్యం ఉండేలా ఉపాధ్యాయులు పని చేయాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, ఇంచార్జి తహసిల్దార్ గిరి, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పాడిపరిశ్రమ ప్రోత్సాహానికి

# పెద్దపీట

మొదటిపేజీ తరువాయి..

కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. అలాగే.. అస్సాంలోని నమ్రూప్‌లో రూ. 10,601 కోట్ల పెట్టుబడితో కొత్త బ్రౌన్‌ఫీల్డ్ అమ్మోనియా-యూరియా కాంప్లెక్స్ ఏర్పాటుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పేర్కొన్నారు. బ్రహ్మపుత్ర వ్యాలీ ఫెర్టిలైజర్ కార్పొరేషన్ లిమిటెడ్ నేతృత్వంలోని ఈ ప్రాజెక్ట్ ఏటా 12.7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేయడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఎరువుల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి ఈశాన్య ప్రాంతంలోని రైతులకు సకాలంలో ఎరువులు అందేందుకు ఇది ఉపయోగపడుతోందన్నారు. పగోట్‌ను మహారాష్ట్రలోని చౌక్‌తో అనుసంధానించడానికి రూ.4,500 కోట్ల పెట్టుబడితో 6 లేన్ల యాక్సెస్-కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ హైస్పీడ్ నేషనల్ హైవే నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసిందని పేర్కొన్నారు. యూపీఐ లావాదేవీలు రూ. 210 లక్షల కోట్లకు చేరుకున్నాయని కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. రూ. 2 వేలు కంటే తక్కువ విలువ కలిగిన లావాదేవీలకు ఎలాంటి ఛార్జీ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే ప్రస్తుత యూపీఐ విధానంలో కస్టమర్ బ్యాంక్, ఫిన్‌టెక్ సంస్థ, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్, యాప్ సంస్థ ద్వారా 4 అంచెల్లో లావాదేవీలు జరుగుతున్నాయని వివరించారు. తద్వారా లావాదేవీల్లో



చార్జీలను భరించాల్సి వస్తోందని పేర్కొన్నారు. రూ.1,500 కోట్లు ఇన్సెంటివ్ రూపంలో చిన్న లావాదేవీలకు చార్జి లేకుండా చేస్తున్నామన్నారు. మరోవైపు మహారాష్ట్రలో రూ.4,500. 62 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మించాలని ఈ కేబినెట్ భేటీలో నిర్ణయించినట్లు వెల్లడించారు.ఈ రహదారి సరకు రవాణాలో ఎంతో ప్రయోజనకార ప్రాజెక్టుగా మారనుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

## ప్రజాస్వామ్య స్ఫూర్తి సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ప్రజాస్వామ్య స్ఫూర్తి సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



అన్నారు.బుధవారం స్థానిక కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ప్రతిరూపమే పార్లమెంట్ వ్యవస్థ అన్నారు. ప్రస్తుతం మన దగ్గర ఉన్న ప్రజాస్వామ్య వ్యవస్థ దాదాపు 150 సంవత్సరాలకు పైగా చేసిన పోరాట ఫలితంగా వచ్చిందని, దాదాపు 5 నుంచి 6 కోట్ల మంది ప్రాణాలను అర్పించి స్వాతంత్ర్యం సాధించారని తెలిపారు.దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు నిస్వార్థంగా కృషి చేసిన భగత్ సింగ్, గాంధీ, నెహ్రూ వంటి స్వాతంత్ర్య సమరయోధులను ఎల్లప్పుడూ గుర్తుంచుకొని మనస్సులో పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రపంచంలో మహిళలకు ముందుగా ఓటు హక్కు కల్పించింది భారతదేశమేనని అన్నారు. జీవన విధానంలో యవ్వనం చాలా ముఖ్యమైనదని, గత జనరేషన్ కంటే ప్రస్తుత యువతకు జ్ఞానాన్ని



పెంచుకునేందుకు మంచి అవకాశం లభించిందని అన్నారు. మనకు ఉన్న పరిజ్ఞానాన్ని మంచి మార్గాల్లో వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. మన దగ్గర ఉన్న చదువు, సంపదను ఉపయోగించి సమాజంలో మరో నలుగురికి సహాయం చేయాలని అన్నారు.మనం మాట్లాడే అంశాలను తప్పనిసరిగా పాటించాలని, వాస్తవాలను మాట్లాడటం నేర్చుకుంటేనే సమాజంలో మనకు విలువ ఉంటుందని అన్నారు. అమెరికా, ఇంగ్లాండ్ వంటి దేశాల్లో కూడా నేడు అధికంగా వివక్ష ఉంటుందని అన్నారు. అమెరికాలో నేటికి నల్ల జాతీయులకు హక్కులు లభించడం లేదని, కలెక్టర్ తెలిపారు.



మన భారతదేశంలో మాత్రమే అందరికీ సమాన హక్కులు ఉన్నాయని తెలిపారు.విభిన్నమైన సంస్కృతులు, భాషలు, ప్రాంతాలు, పరిస్థితులు ఉన్నప్పటికీ భారతదేశ భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ నేడు దృఢంగా ప్రపంచం ముందు నిలబడిందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని సంరక్షించడంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ఆలోచనలు, దేశం పట్ల వారి నిబద్ధత, వివిధ రంగాలలో వారు రూపొందించే పాలసీలను అర్థం చేసుకొని ఓటు వేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళలకు భద్రత, మౌళిక వసతులు కల్పన, అభివృద్ధి చర్యలు వంటి అంశాలపై చర్చలు జరగాలని అన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల అఫిడవిట్, క్రిమినల్ కేసులు, ఆస్తుల వివరాలను ఆన్ లైన్ లో పెట్టడం జరుగుతుందని, యువత వీటిని తప్పని సరిగా పరిశీలించి తమ నాయకున్ని ఎంపిక చేయాలని అన్నారు.దేశంలో మనం కోరుకున్న మార్పు సాధ్యం కావాలంటే మనం ముందడుగు వేయాలని ప్రాణాలు పణంగా పెట్టి ప్రజాస్వామ్యం తెచ్చుకున్నామని, ఇటువంటి దేశాన్ని కాపాడుతూ భవిష్యత్తు తరాలకు అందించాలని అన్నారు. మనం నమ్మిన సిద్ధాంతం ఇతరులతో చర్చించాలని అన్నారు. వాస్తవాలకు అనుగుణంగా అభిప్రాయాలలో మార్పు తెచ్చుకోవాలని అన్నారు. జీవితంలో మనం ఇతరుల కోసం ఏం చేస్తామనే దానిపై మనకు విలువ ఉంటుందని అన్నారు. ప్రపంచానికే మార్గదర్శకంగా ప్రజాస్వామ్య విలువలు కాపాడడంలో భారతదేశం ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి. రమణారావు, శ్రీ కవితా ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ కోట అప్పి రెడ్డి, జిల్లా ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఎన్. శ్రీనివాస్ రావు, ఎస్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కొత్తగూడెం ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వనజ, ఎన్.వై.కె. కో ఆర్డినేటర్ భాను చందర్, జ్యూరీ మెంబర్ లు ఆర్. సీతారామారావు, కొండపల్లి శ్రీరామ్, పి దినేష్, డాక్టర్ కె. రవి కుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967